Vol. IV
No. 3

20th June, 1967.
(Tuesday)
30th Jeshtha, 1889 S. E.

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

		Pages
Oral Answers to Questions.	..	183
Short-notice question and answer.	..	234
Written Answers to Questions	..	235
Announcement:		
re : Decision of the meeting of the Leaders of the parties regarding	..	238
Business of the House	..	238
Ruling by the Chair :		
re : Adjournment Motion about strike by the R. T. C. employees.	..	238
Calling attention to matters of urgent public importance :		
re : Lathi charge in Visakhapatnam Jail.	..	240
Government Bills :		
The Andhra Pradesh (Andra Area) Tenants and Ryots Protection (Amendment) Bill, 1967, (Introduced)	..	240
The Andhra Pradesh (Andhra Area Estates (Abolition and Conversion into Ryotwari) Bill, 1967. (Introduced.)	..	241
The Andhra Pradesh Stamp (Increase of Duties) Bill, 1967. (Passed)	..	241
The Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1967. (Referred to Select Committee).	..	264
Motion under Rule 96 of the Andhra Pradesh Legislative Assembly Rules:		
re : Inhuman treatment meted out the Indian Diplomates in Peking, (passed)	..	281

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT

Sixteenth day of the First Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 20th June,. 1967

The House met at Eight of the Clock.

[*Mr. Speaker in the Chair*]

ORAL ANSWRES TO QUESTIONS

REPLY TO THE GAJENDRAGADKAR COMMISSION

41—

* 453 Q.—Sri Ch. Rajeswara Rao (Sircilla):—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether the Gajendragadkar Commission on Dearness Allowance appointed by the Central Government has asked the views of the State Government on the Dearness Allowance issue; and

(b) if so, the lines on which reply was sent by the Government?

The Cheif Minister (Sri K. Brahmananda Reddy):—

(a) Yes, Sir.

(b) It would not be in the public interest to disclose the nature of replies given by the State Government.

(శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండపాలెం) :— అధ్యక్షా, రాష్ట్రాల అనుమతి లేకుండా కేంద్ర ఉద్యోగుల డి. ఎ. పెంచకూడదు అని మన రాష్ట్ర ప్రభుత్వం చెప్పినదాంట్లో ఉన్నదా ?

(శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— వారికి పెంచకూడదు అని మేము ఎక్కడా చెప్పినట్లు లేదు.

(శ్రీ పి. సుబ్బయ్య :— అక్కడ మాటిమాటికి కేంద్ర ఉద్యోగుల డి. ఎ. పెంచుతున్నారు; రాష్ట్ర ప్రభుత్వాలయొక్క సమ్మతి లేకుండా పెంచటం సబబు

కాదు, అట్లా పెంచితే ఆ బ్రేపెర్ మీమీద పడుతుంది అని ఎన్నోసార్లు చెప్పినట్లు ఇదివరకు పేపర్స్‌లో వచ్చింది. ఇక్కడ అసెంబ్లీలోకూడా చెప్పినట్లు గుర్తు. ఈ విధంగా ఇక్కడనుండి ఏమైనా సూచనలు పంపించారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- అది బడ్జెట్‌కి సంబంధించిన రిలేటెడ్. సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు ఇస్తే స్టేటు గవర్నమెంట్ ఉద్యోగులకు— స్టేటు గవర్నమెంటు ఉద్యోగులకు ఇస్తే, సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు — ఏమైనా అది చాలాసార్లు డిస్కషన్‌లో వచ్చింది. చాలా రాష్ట్రాలనుండి చీఫ్ మినిస్టర్స్ ఏమిచెప్పారంటే— మీరు ఎట్టనా చేసేటప్పుడు స్టేటు గవర్నమెంట్స్‌ను సంప్రదించి- దీని సందర్భం ఏమిటి, దీని ఇంపాక్ట్ ఏమిటి, మీరు యూనిలేటరల్‌గా ఉండేదానికంటె- అందరిని సంప్రదించి చేస్తే బాగుంటుందనే అభిప్రాయం- అందరూ వ్యక్తం చేశారు.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):- అధ్యక్షా, గజిటెడ్ ఆఫీసర్స్ సూచనలు సుమారు 6 లక్షల మంది సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్, స్టేటు గవర్నమెంట్ ఎంప్లాయీస్-, సంతృప్తికరంగా లేవని తీర్మానించిన కారణం ప్రభుత్వానికి తెలుసునా, లేదా? ఈ ఉద్యోగస్థులను సంతృప్తి పర్చటానికి అనుకూలమైన విధానాన్ని మనస్టేటులో అవలంబిస్తుందా? లేదా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :— నా దగ్గరకు ఇంకా ఆ రిపోర్టు రాలేదు. నేను పేపర్స్‌లో చూశాను. సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఏదో కన్‌సిడర్‌చేసి రిజక్ట్ చేశారని పేపర్స్‌లో చూసిన విషయంతప్ప, మా దగ్గర ఏమీ ఇన్‌ఫర్మేషన్ లేదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తనపల్లి) :- మనదగ్గర ఉన్న ఐ.ఏ.ఎస్. ఆఫీసర్స్ అంతా సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్. వారికి మన లెక్కల ప్రకారం డి. ఏ ఇస్తున్నాము. అటుపంపిస్తే అది ఏ విధంగా మనకు అన్వయిస్తుంది?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- వాళు సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ కింద రారండి. స్టేట్ కేడర్ కిందనే వస్తారు.

శ్రీ టి. నాగిరెడ్డి (అనంతపూర్) :- రాష్ట్ర ప్రభుత్వంయొక్క అభిప్రాయాలు వెలిబుచ్చినపుడు ధరల పెరుగుదలనుబట్టి ప్రభుత్వ ఉద్యోగస్థుల వేతనాలు పెంచడము న్యాయమనే అభిప్రాయాన్ని వెలిబుచ్చిందా?

శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :- నాదగ్గర ఆ డీటెయిల్స్ లేవండి.

10.% Cut in Government Expenditure

42—

* 56-(B) Q —Sarvasri C. V. K. Rao, K. Butchaiah, M. Ch. Nagaiah, and Vavilala Gopalakrishnaiah, P. Subbaiah, R. Satyanarayana Raju, T. V. S. Chalapathi Rao, M. B. Raja Rao, K. Govinda Rao :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Chief Minister recently addressed a high level meeting of Secretaries and Departmental heads urging them to effect a 10% cut in Government expenditure and effect 25% retrenchment among staff in view of the overdraft of Rs. 26 crores on the Reserve Bank of India and in order to tide over the present economic situation; and

(b) if so, the details thereof?

Sri K. Brahmananda Reddy :—

(a) and (b) Meetings of Secretaries to Government and Heads of Departments, presided over by the C. M., were held on 17-3-67 and 4-4-1967.

Consequent on the very difficult ways and means position of this State Government and the need to observe economy in every sphere of Government expenditure, it has been proposed that economy measures should be introduced with the object of achieving not less than 10% on non-plan expenditure. Economy measures have been suggested in the expenditure on staff, T. A., Government vehicles, public entertainments, use of stationery etc.

(శ్రీ) పి సుబ్బయ్య :- అధ్యక్షా, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో కట్ లేదని పదేపదే మన ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు చెబుకున్నారు కాని. జిల్లా పరిషత్‌లలో కనుక్కొంటే- తప్పకుండా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో 10 పర్సెంట్ కట్ ఉంది, ఆ మేరకు కట్ చేయవలెనని చెబుతున్నారు. కాని, ఇక్కడ పేపర్స్‌లో వచ్చే వార్తలకు, అక్కడ జరిగే వాస్తవానికి చాలా విరుద్ధము ఉన్నది. అసలు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో కట్ ఉన్నదా? లేదా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :- నాకు తెలిసినంతవరకు ఉన్నది. ఏదైనా స్పెసిఫిక్‌గా మీరు అడగదలచుకొంటే, ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి ప్రశ్న వేయవచ్చును.

(శ్రీ) సి. వి. కె. రావు :- ప్రభుత్వం అనవసరంగా దుబారాచేస్తున్నటువంటి ఖర్చులను సమర్థించుకోటానికే ఇపుడు యీ రిట్రెంచ్‌మెంట్ విధానం- నిరుద్యోగాన్ని ప్రవేశపెడుతున్నదని అంటాను. 23 వ తేదీన గవర్నమెంట్ ఉద్యోగుల మీటింగ్‌లో మంత్రిగారు మాట్లాడిన తర్వాత, ఎన్ జి.ఓస్. అసోసియేషన్ మంత్రిగారికి మెమొరాండం సబ్‌మిట్ చేసింది. కంటిన్‌జెన్సీలలో 50 పర్సెంట్ తగ్గించమని అడిగిందా? లేదా? ట్రావెలింగ్ అలవెన్స్ ప్రొవిజన్‌లో 50 నుండి 40 పర్సెంట్‌వరకు తగ్గించమని అడిగిందా ? లేదా ? గవర్నమెంట్ సర్వెంట్స్ ట్రాన్స్‌ఫర్స్ మానివేసి కొన్ని లక్షల రూ. లు సేవ్ చేయమని అడిగిందా? లేదా? టేప్స్‌ను పెన్సిల్స్‌ను పెట్రోల్ చేయమని అడిగిందా? లేదా? హైఆఫిషియల్స్‌కు ఫర్నిచర్ తగ్గించమని అడిగిందా? లేదా? గవర్నమెంట్ వెహికల్స్‌ను సబ్సిడైజ్ చేయటము ఆపమని అడిగిందా? లేదా? ఈ విధంగా బడ్జెట్ ప్రొవిజన్స్‌ను ఎక్సీడ్ అవటంగురించి తగిన చర్య తీసుకోమని అడిగిందా? లేదా? ఈ విధంగా చేసినటయితే రెండుకోట్ల రూ. సేవ్ చేయవచ్చునని గవర్నమెంట్‌కు ఉద్యోగస్థులు

సూచించారు. దానిని నరకు చేయకుండా అందలకొలది వర్క్-ర్స్‌ను తీసివేయటం ధర్మమా అని అడుగుతున్నాను.

Mr. Speaker :- Is the hon. Member making a speech ? He is expected to put one supplementary question. He may take five minutes, otherwise how can I cover other questions?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- నాకు అసెన్నీ ప్రాణి ఇస్తే సమాధానం చెబుతాను.

Sri C. V. K. Rao :- It is because I have a memorandum to give to the Chief Minister. Shall I pass it on to the Chief Minister ?

Mr. Speaker :- Yes, please pass it on to the Chief Minister.

(శ్రీ టి. నాగిరెడ్డి :- ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో యీ కోత ప్రకారం ఎంతెంత రిడక్షన్ ఉంటుంది డిటెయిల్స్ ఇవ్వమనమని మెయిన్ ప్రశ్నలో అడిగారు. ఆ డిటెయిల్స్ ప్రభుత్వం యీ అసెంబ్లీనుండు పెడుతుందా? ఈ కోత ప్రకారం ఏ ఏ డిపార్ట్‌మెంట్స్‌లో ఎంతమంది రిడక్షన్ అయింది ? మొత్తంమీద ఏ ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎంతమంది రిడక్షన్ చేయబడతారు-అన్న విషయాన్ని ప్రభుత్వంవారు లేబుల్ మీద ఉంచుతారా?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :- స్టాఫ్‌కు సంబంధించి-ఇంక్రిమెంట్స్ క్లియర్‌గా రాలేదు.

If he wants I will read some of the economy measures :

"All Secretaries and Heads of Departments should see that staff is reduced by at least 10 during 1967-68 ;

No posts should be upgraded until this year, 1967-68;

The expenditure on T. A. should be cut down by 20 per cent at all levels ; no unnecessary tours should be undertaken for undertaking tours outside the State even if absolutely necessary, permission of Government should be obtained; this applies to even going to Delhi;

Heads of Departments should be on tour only for 10 to 15 days every month including outside the State ;

Government vehicles will have to be looked after properly, and Ishould not be misused ;

No tenders should be accepted when the rates quoted in the tender are above the scheduted rates ;

No vehicle should be purchased during the year ;

Every Officer should take responsibility on himself and not pass on the responsibility to the superior authorities ;

Supply and use of stationery should be reduced between 15 and 2o per cent; 'Etc ; Etc;

NATIONALISATION OF ROAD TRANSPORT

43

* 20 Q:—Sarvasri P. Gunnayya, T. Satyanarayana, A. Bhagavantha Rao :—Will hon. the Chief Minister be pleased to state:

when the nationalisation of Road Transport will be completed in all the districts of the State?

Sri K. Brahmananda Reddy :—Owing to paucity of funds it has not been possible to fix a target date by which nationalisation of passenger road transport service in the State is to be completed.

(శ్రీ) టి. నాగిరెడ్డి :— Road Transport Workers Strike తరువాత nationalization బదులు denationalization ఒకటి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విని ఉన్నది ఇదేదైనా ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? ఆలోచిస్తున్నట్లు ఉంటే ఏ రూపంలో?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— Denationalisation వచ్చనే లేదు. అది misapprehension. There is no question of denationalization by Government. Road Transport Corporation వారుగాని, ఎవరైనాగాని, కొన్ని routes అక్కడక్కడ non-paying ఉంటే ఏదైనా వారి యిష్టం అది. మేము చెప్పేటటువంటిది ఏమీలేదు. వాళ్ళ working function లో కొన్ని routes denotify చేయవచ్చు. కొన్ని పెద్ద routes State-wide గా వాళ్లు take-up చేయవచ్చు.

(శ్రీ) వై. వెంకటరావు (వేమూరు) :— Short routes ఏవో auction చేయాలని, తరువాత యిదికూడ ఉన్నదని Paper లో చూశాము. దాని విషయము ఏమైన చెప్పగలరా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇది concurrent list. Central Government permission కావాలి. ఇదివరకు ఈ Act amend చేయాలని మేము కేంద్రప్రభుత్వానికి పంపాము.

(శ్రీ) వై. వెంకటరావు :— ఈ సందర్భంలో తిమ్మారెడ్డిగారు statement కూడ చెప్పారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— అట్లా చేస్తే మంచిదేమో, ప్రభుత్వానికి ఆదాయం ఎక్కువ వస్తుందనే అభిప్రాయం తిమ్మారెడ్డిగారికి ఉన్నదేమో! తప్పు ఏమి ఉన్నది. తమకు కూడ ఆ అభిప్రాయం ఉన్నట్లు ఉన్నది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ అభిప్రాయం వరకు వారిద్దరు ఒకటే.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— ఒక అభిప్రాయంవరకు మీరు తిమ్మారెడ్డిగారు ఒకటి కావచ్చు. ఇంకొక అభిప్రాయంకూడ ఉన్నది. Auction అంటారు అనుకోండి. ఇది కేంద్రప్రభుత్వమువారు చేయవలసినటువంటిది. ఇప్పుడు

అయ్యేటటువంటి పనికాదు. తాత్కాలికంగా మొట్టమొదట డబ్బు ఇస్తుందేమోనని ఒకవేళ auction చేయాలన్నా 5 సంవత్సరాలు, 6 సంవత్సరాలు అతనికి యివ్వాలి. లక్ష రెండు లక్షలు పెట్టుబడి పెట్టినప్పుడు కొన్ని years ఇవ్వాలి. Toddy auction మాదిరి ప్రతి సంవత్సరము auction చేయడానికి వీలులేదు. కాబట్టి దానికికూడ సాధక బాధకాలు ఉన్నాయి. ఏమి ఉన్నప్పటికి యిది concurrent list. కేవలం మనం వ్యక్తిగతంగా చేయగలిగిన సామర్థ్యంలేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇప్పుడు చీఫ్ మినిష్టర్ గారు చెప్పినదానిలో చాల escapism అవుపడుతున్నది. R T. C. autonomous body కనుక denationalize చేయవచ్చునా, చెయ్యకూడదా అనేది వారు తీసుకుంటారు అని చెప్పడం, మనం యిదివరకు తీసుకున్నటువంటి ప్రధానమైన సిద్ధాంతానికి R.T.C. ప్రారంభానికి గొడ్డలిపెట్టు. ఈ విధంగా escape కావడం కోసం రాష్ట్రప్రభుత్వం తయారుచేస్తున్నారా అని అడుగుతున్నాను. Denationalisation కాకుండా R. T. C. depar ment గా తీసుకోవాలని ఆలోచిస్తున్నటువంటి చీఫ్ మినిష్టర్ గారు transport వాళ్ళలో జరిగిన strike తరువాత ఈ మార్పు వారిలో ఎందుకు వచ్చినది? వారుకూడ denati na'iza ion అని చెప్పి చెప్పనట్లుగా ఒప్పుకోడానికి తయారు అవుతున్నారా? ఆ విషయం చెప్పమని నేను అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— దీనిలో ఏ మాత్రం escapism లేదు. నేను మొట్ట మొదట మనవి చేశాను. De ationalization question arise కాదు. రాష్ట్రంలో చాల long routes R. T. C. వారు తీసుకుంటారు. Nationalized districts కాకుండా యింకా యితర districts ఉన్నాయి. ఆ districts లో కూడ long routes R. T. C. nationalization క్రిందకి తీసుకురావచ్చు. On the other hand, Sir, the policy may be not to nationalise the entire District, but may be, to take up several long distance routes even in Districts where there is no nationalised transport now.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి :— ఇది డీనేషనలైజేషను కాకపోయినా డైల్యూషన్ ఆఫ్ నేషనలైజేషను లాగ కనుపిస్తోంది. ఇందులో లాసెస్ రాకుండా తగిన ఆలోచనలు చేయాలి కదా. ఇట్లా ఎందుకు చేస్తున్నారు?

Sri K. Brahmananda Reddy:—I do not want to repeat again and trouble him with my repetition. ఇందులో డైల్యూషను ఏమీ లేదు. It is a question of Road Transport Corporation. So far as the policy is concerned, there is no change; there is no qusetion of going back. It is a question of economics. Some small, out of the way routes, feeder routes they may think it is not worthwhile; they may take up bigger routes.

Sri Ch. Rajeswara Rao :—Does not the notification by R.T.C tantamount to denationalisation?

Sri K. Brahmananda Reddy :—No.

(శ్రీ) టి నాగిరెడ్డి :—మంత్రిగారు కొన్ని కొన్ని రూట్స్ అన్ఎకనామిక్‌గా వుండవచ్చును. వాటిని డినోటిఫై చేయవచ్చు, ఆ రూపంలో ఆర్. టి సి. లాభకరంగా వుండే మరికొన్ని రూట్స్ తీసుకోవచ్చునని అభిప్రాయం వెలిబుచ్చారు. అసలు మన ఆర్. టి సి లో ఎన్ని సంవత్సరాలుగా ఎందువల్ల లాభాలకు బదులు నష్టాలు వస్తున్నాయి ? ఇతర రాష్ట్రాలలోవున్న ఆర్. టి. సి. గాని పెద్ద పెద్ద కంపెనీలు నడుపుతున్న బస్ రూట్స్ గాని-ఇవన్నీ నష్టం లేకుండా లాభాలతో ఎట్లా నడుస్తున్నాయి ? ఇందులో వున్న లోపాలను విచారించడానికి బాధ్యులైనవారితో, కొంత మంది శాసన సభ్యులను కూడ కలిసి ఒక హైపవర్ కమిటీని వేస్తారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ప్రయివేటు వారితోపాటు – ప్రభుత్వ రంగంలో లాభాలు రావాలంటే రావు కాన్ని, కొన్ని నేషనలైజ్డ్ రూట్స్‌తో-బాంబే వుందనుకోండి. They may be losing crores. I do not know. I am expressing an opinion which I have got off-hand. మనం పాసెంజరు కంఫర్ట్—పబ్లిక్ కంఫర్ట్ చూచుకోవాలి.

(శ్రీ) టి నాగిరెడ్డి :—పాసెంజర్ కంఫర్ట్ ఆర్. టి సి లో వుంది అంటే నాకు బాధ కలుగుతోంది. నేను ప్రతి దినమూ ఆర్. టి. సి బస్సులో తిరుగుతూవుంటాను. ఆ బస్సు శబ్దానికే, కుదుపుకు నడుములు విరిగి బయట పడుతూ వుంటాము. మా రాయలసీమ ట్రాన్స్‌పోర్ట్. ఆర్. టి. సి. బస్సుల కంటె నిస్సందేహంగా వంద రెట్లు మంచివి.

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి :—అయితే. నేషనలైజేషను వద్దు అంటారా?

(శ్రీ) టి. నాగిరెడ్డి :— విచారణ జరిపించవుంటున్నాను. అందులో నష్టం ఎందుకు వస్తోందో, మాకు యీ బాధ ఎందుకు కలుగుతోందో పరిశీలన చేస్తారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—పరిశీలిస్తున్నాము. ఇదివరకు ఓల్డ్ వెహికిల్స్ చాలా వున్నాయి ఈ మధ్యన వందకుపైగా క్రొత్త బస్సులతో రిప్లేస్ చేశారు. ఆర్. టి. సి. వారు వారికి వచ్చే ఎర్నింగ్‌తో నాలుగుకోట్లు పైచిల్లరతో – They have ploughed into the working of the organisation. కాబట్టి నేనేదో అన్నానని వారు దురభిప్రాయపడడం సుంచిది కాదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—ముఖ్యమంత్రిగారిని ఆర్. టి. సి. బస్సులో ఒకసారి హైదరాబాదు నుంచి విజయవాడ వరకు ట్రావెల్ చేయమని విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—దురదృష్టవశాత్తు నేను ముఖ్యమంత్రిగా వుండడంవల్ల ట్రావెల్ చేయకపోయినా నా బంధువులు చాలమంది ట్రావెల్ చేస్తున్నారు. దీనికి హైపవర్ కమిటీ అవసరం లేదు. ఇదివరకు కూడ మనవి చేశాను. ఎప్పుడు కూడ లీడర్స్‌కు, అందరికీ మనవి చేస్తున్నాను. వారు లక్షణంగా సిజనస్ యివ్వవచ్చు. తప్పకుండా ఎగ్జామిన్ చేయిద్దాము. ఇంకా ఫకడ్ బండీగాచేయడానికి అవకాశంవుంటే, నష్టాలు తగ్గించుకోడానికి అవకాశాలు

వుంటే తప్పకుండా ప్రయత్నం చేద్దాము. We will certainly go into very objectively and very dispassionately. తప్పులువు ంటే సర్దుకుందాము. After all, as I hav said, on many issues, there is no difference here between the Congress and the Opposition members. All are interested in seeing to it that the Road Transport Corporation runs its buses efficiently and I would request members to give their suggestions and contribute to its successful working.

శ్రీ పి. సుబ్బయ్య :—వర్కింగ్ ఆఫ్ ది ఆర్. టి. సి. గురించి కమిటీ ఫారం అయింది. సలహాలు కూడ యిచ్చారు. కాని, ఆ సలహాలు పాటించరు, నష్టం వస్తోందని చెబుతారు. ఆర్. టి సి, జనరల్ మేనేజరుగా వున్నవారు రిటైర్డ్ డి. ఐ. జి. ఆయన కమర్షియల్ మైండెడ్ మనిషి కాదుకదా, ఆయనను పెట్టి ఆర్ టి. సి ని నడపమంటే లాభం ఎట్లా వస్తుంది? పాలసీనుంచి డీవియేట్ కాలేదన్నారు. ఆర్. టి సి. కి చిన్న రూట్సు మీ యిష్టం వచ్చినట్లు చేసుకో వచ్చు అన్నారు. పెద్ద రూట్స్ మాత్రం తీసుకుంటారు అన్నారు. పెద్ద రూట్సు ఆ తరువాత అంకంపెట్ట పెద్ద రూట్స్ ముత్తం పోయే అవకాశం వుంది కదా, అది ఎట్లా కాంట్రడిక్టరీ కాదు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి— చిన్న చిన్న రూట్సు తీసేస్తున్నారని ఎవరన్నారు? నేనెప్పుడు అనలేదు. ఎవుట్ ఆఫ్ ది వే అనె నామిక్, ఫీడర్ రోడ్సు వగైరా వున్నప్పుడు ఆర్.టి.సి. వారు ఆలోచించుకోవాల్సిన విషయం అది. వారి ప్రిఇంప్లన్ కరెక్ట్ కాదు వారు డి. ఐ. జి రిటైర్డు అంటున్నారు. ఆయన రిటైర్డ్ కాదు. It is a matter for the RTC to go into. That officer is still in service and he has 3 1/2 years more of service, and I may tell the hon Member he is doing very well. A disciplined policeman is always good.

శ్రీ జి. లచ్చన్న (బోంపెట) : -ఆర్. టి సి. వారు కొంటున్న బస్సులు ప్రతి కొత్త బస్సు రిపేరుకు రాకుండా ఎన్నాళ్లు వర్క్ చేస్తుంది ఏవరీజన చెప్పగలరా? ఇప్పుడు చెప్పే అవకాశం లేకపోతే దానిని గురించి పరిశీలిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : —ఇప్పుడు చాల మంచి కొత్త వెహికిల్స్‌లో ఎంబాసిడర్స్‌లోను, ఫియట్స్‌లోను వస్తున్నారు. వారి అనుభవంలో కూడ చూచుకోవాలని కోరుతున్నాను మేజరు రిపేర్సు రాకుండా ఎనిమిది నాలుగు సంవత్సరాల వరకు పని చేస్తుండను అంటున్నాను. ఓవరాలింగ్, డెయిలీ మెయింటెనెన్స్,—మనిషి సిస్టం ఎట్లాగో వెహికిల్‌కు కూడ అంతే.

శ్రీ జి. లచ్చన్న :—వారు అనుకుంటున్నాను అనడం కంటె పరిశీలిస్తే మంచిదని ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఎవ్వాల్యుయేషను చేసేటప్పుడు వీటి పెర్ఫార్మెన్స్ ఎట్లా వుంటుందో చూస్తారు. ఇప్పుడు మన ఫ్లీట్ 2 వేలకు పైగా వుందని నేను సభ్యులకు చెప్పదలచుకున్నాను. కొన్ని డెట్టా రూట్స్, కొన్ని ఇతర రూట్స్ — యివన్నీ వున్నాయి. ఇవన్నీ మనసులో పెట్టుకోవాలి. ఊరికే జనరలైజ్ చేస్తే బాధగా వుంటుంది. ఇంప్రూవ్‌మెంట్ కోసం సజిషన్స్ ఏ ండా చూస్తాము,

(శ్రీ సి. వి. కె. రావు :—నేషనలైజేషన్ ప్రోగ్రెసివ్ పాలసీ ఆఫ్ ది గవర్నమెంటు అయివుండగా కొన్ని బస్ రూట్స్ కొన్ని జిల్లాలలో నేషనలైజ్ చేసి మిగతా జిల్లాలలో నేషనలైజ్ చేయకుండా వుండడం అధికార పార్టీకి ప్రయివేటు ఓనర్స్ దగ్గర నుంచి—అది ఒక సోర్స్ ఆఫ్ ఇన్‌కంగా వుండడమే కారణమని నేను అంటున్నాను, దానికి, మంత్రిగారు ఏమంటారు ?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—సి. వి. కె. రావుగారు పొరాపాటు చెప్పారని నేను ప్రొటెస్టు చేయడం లేదు కాని—ఏదో అంటూవుంటారు. డబ్బు తెచ్చే పరు పాయం వుంటే వెంటనే ఏ జిల్లా తీసుకోవాలంటే ఆ జిల్లా తీసుకుంటాము. కాని, అధికార పార్టీకంటే ఇటువంటి ప్రశ్నలు వేసేవారికే వారిదగ్గర ప్రాపకం వుంది అంటూవుంటారు.

(శ్రీ కె. గోవిందరావు :—జనరల్ మేనేజరు విషయంలో సిసిప్లిన్డ్ పోలిస్ మాన్ అన్నారు. నేషనలైజేషన్ మైండెడ్ జంటిల్‌మన్‌ను తెచ్చి అక్కడపెట్టి, బిజినెస్‌లో అనుభవం వున్నవారిని పెట్టడంవల్ల ఉపయోగమూ లేక—పోలీసు వారికీ బస్సులకూ వున్న బాదరాయణ సంబంధాలు మనకు తెలిసినదేకదా.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేషనలైజేషను అవునా కాదా అనేది శాసన సభ యొక్క అధికారం. బోర్డువారు, జనరలు మేనేజరు మన పాలసీలకు లోబడి ఎఫెక్టివ్‌గా రన్ చేయడమే వారి పని. Their job is implementation of the policy laid down by the Government.

ELECTRICITY WORKERS STRIKE

44—

*54(G) Q.—Sri P. Subbaiah :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the electricity workers of Kothagudem served a notice of strike on 14th March 1967 ;

(b) whether the strike was called off ; and

(c) whether the Government has decided to use D. I. R. to suppress it ?

Sri K. Brahmananda Reddy :—(a) No, Sir;

(b) and (c) Do not arise.

(శ్రీ పి. సుబ్బయ్య :—కొత్తగూడెంలోని electricity workers D. A. పెంపుదల, ఇతర allowances వగైరాలు గురించి strike చేస్తామని 14 వ తారీఖున నోటీసు ఇచ్చారా ? ఇస్తే అవి essential services కాబట్టి strike కు resort చేస్తే D.I.R. ఉపయోగిస్తామని బెదిరించి దానికి suppress చేస్తారా, లేదా ?

Sri K. Brahmananda Reddy :-The Chief Engineer, Electricity and the Andhra Pradesh Electricity Board have reported to Government that no strike notice dated 14-3-1967 was received from the Electricity workers of Kothagudem.

AMOUNTS SANCTIONED FOR ELECTRICITY FROM 1961-1967

45—

*55(X) Q.—Sarvasri S. Jagannadham, Ch. Satyanarayana :—Will hon. the Chief Minister be pleased to state :

(a) what is the total amount sanctioned for the years 1961-1962, 1962-1963, 1963-1964, 1964-1965, 1965-1966 and 1966-1967 for the whole State for providing electricity in villages;

(b) what is the amount spent district-wise for all the years; and

(c) what is the basis for sanction of electricity to the villages ?

Sri K. Brahmananda Reddy :—The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) The total amount sanctioned for the years referred to, are :

Year.	Rs. in lakhs.
1961-1962	332.26
1962-1963	414.54
1963-1964	290.00
1964-1965	210.00
1965-1966	199.88
1966-1967	452.00

(b) The information with regard to district-wise expenditure for all the years referred to is not available readily with the Electricity Board. It will be collected from the Superintending Engineers concerned and placed on the Table of the House in due course.

(c) The Andhra Pradesh State Electricity Boad sanctions extension schemes provided the revenue is realised at 12 1/2 per cent of the capital invested.

My information about the expenditure is like this :

1961-62	Rs. 678.11 lakhs
1962-63	Rs. 424.99 lakhs
1963-64	Rs. 208.15 lakhs
1964-65	Rs. 482.29 lakhs
1965-66	Rs. 382.29 lakhs
1966 upto end of February	Rs. 389.32 lakhs

శ్రీ టి. నాగిరెడ్డి :—What is the basis for sanction of electricity to the Villages" అనే దానిపై 12½% లాభం వస్తే తీసుకుంటున్నాము' అదే basis అని చెప్పారు. దానికి బదులు ఏ ఏ గ్రామాలలో ఎక్కువ కావలుంటాయో, ఆయా గ్రామాలకు సప్లైచేయడంవల్ల అధిక ఉత్పత్తికి సాధ్యం అవుతుంది కాబట్టి 12½% లాభంతో నిమిత్తం లేకుండా తప్పనిసరి అక్కడ electricity సప్లై చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇదికూడా consider చేస్తున్నారని అనుకుంటాను. ఎక్కువ బావులు ఎక్కడ ఉన్నాయో అక్కడ electricity ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నారు.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—ఒక గ్రామంలో దాదాపు 100, 200 బావులుంటే విద్యుచ్ఛక్తి ఇంతవరకు సప్లైచేయక పోవడం గురించి ప్రభుత్వానికి రకరకాలుగా complaints రోజు రోజు వస్తున్నాయి కాబట్టి వాటిపై 12½ %తో నిమిత్తం లేకుండా వాటికి తక్షణమే సప్లై చేయాలని డైరక్షన్ పంపుతారా ?

(శ్రీ) కె. బ్రహ్మానంద రెడ్డి :—పంపుసెట్లు, wells ఉండేచోట సాధ్యమైనంత వరకు శీఘ్రంగా అందజేసి విషయంలో ఆలస్యం లేదుకాని 12½ %తో నిమిత్తం లేకుండా అనడం కొంత కష్టమైన విషయం. Electricity Board functioning విషయం. అందులో పెట్టుబడి, ఆదాయం వగైరాలన్నీ తమకు తెలుసు, అందుకే దానిని complete గా తీసివేసే అవకాశం లేదు, నాగిరెడ్డిగారు చెప్పిన విషయం దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నారు.

(శ్రీ) ఎస్. జగన్నాధం (నరసన్నపేట) :—గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సప్లై చేయడంలో కొన్ని గ్రామాలు ముందుగా అప్లైచేసినా వెనుక బడుతున్నాయి, కొన్ని వెనుక వెళ్లిన అప్లికేషన్లకు కూడా ముందుగా కానక్షన్ అవుతున్నాయి. Influences బట్టి ఈ పనులు జరుగుతున్నాయని complaint ఉన్నాయి, అటు వంటివి లేకుండా చేసి ప్రయారిటీచేసెస్ మీద కానక్షన్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి:— అది నిజం కాదు. కొంతమంది పలుకుబడి ఉపయోగించి ముందే ఎస్టిమేటు చేయించుకుంటే, నోరులేనివారు ముందుగా ఎస్టిమేటు చేయించుకోలేకపోతే—దానికి దీనికి సంబంధంలేదు. Backward areas అవునా కాదా, లాభమా నష్టమా అనేది consider చేసి చేయాలి కాని ఇదమిద్ధమని రూలు పెట్టడం అసంభవం.

Mr. Speaker:- I am prepared to allow half-an-hour discussion.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— బడ్జెటు చర్చ వస్తోంది, అప్పుడు చెప్పవచ్చును. లేవదలచుకుంటే ఇటువైపునుంచి కూడా చాలామంది లేస్తారు. ఇది అందరకు కావలిసిన విషయమే ఎవరు కాదన్నారు.

Mr. Speaker:- I shall consider allowing half an hour discussion.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— బడ్జెటులో there is a general discussion ఎలక్ట్రిసిటీ డిమాండుపై మాట్లాడవచ్చును. జనరల్ డిస్కషన్‌పై మాట్లాడవచ్చును.

Mr. Speaker :- Members can express their views during the general discussion. If he still thinks that justice is not done, then I will consider allowing half an hour discussion.

(శ్రీ) జి. లచ్చన్న:— తమరు half an hour debate allow చేస్తాం అన్నారు. సభానాయకులు బడ్జెటు వస్తున్నది కదా అంటున్నారు. మా ఊరికి

రాలేదు, మా ఊరికి రాలేదని సభ్యులు చెబుతారని సభా నాయకులు అలజడిపడ నవసరం లేదు. పాలసీపైననే డిస్కషన్ అవసరం ఉంది.

Mr. Speaker:– I agree with the hon. Member. It is a very important problem. I am prepared to allow some time over this. I do not think we can do justice to this problem during question hour.

Sri K. Brahamanandareddy:– I am also coming from a backward area. I myself have got complaints that some villages have not got. What can I do?

(శ్రీ సి హెచ్. సత్యనారాయణ (పొందూరు):— చీపురుపల్లి తాలూకా మెట్టప్రాంతం. ఆ ప్రాంతంలో ఎలక్ట్రిసిటీ చాలా తక్కువగా ఉన్నది. పెద్ద గ్రామాలున్నాయి. అక్కడ ఇస్తే ఆహార పంటలు పండించడానికి అవకాశం ఉంటుంది. మా లెటర్ నెంబరు 65 ఎలక్ట్రిసిటీ బోర్డు రిఫరెన్సు ఇచ్చింది 11012 dated 11-12-65 — నేను కంజనీరుగారిని భోగట్టా చేస్తే availabilities of funds బట్టి అన్నారు. మీరు అసెంబ్లీకి పోయి ఫండ్సు తెస్తే పని చేస్తాం అన్నారు. చీపురుపల్లి తాలూకాకు preference ఇస్తారా అని మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— చీపురుపల్లి తాలూకా backward area అన్ని backward areas తో బాటు consider చేయవలసి ఉంటుంది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మేమందరము వారికి కంప్లయింటు చేస్తే ముఖ్యమంత్రిగారు వారి యిబ్బందులు చెబుతున్నారు.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మా యిబ్బంది. డబ్బు లేదని బాధ పడుతున్నాము.

ELECTRICITY TO DODDIPATLA AND OTHER VILLAGES

46—

*56 (D) Q.—Sri R. Satyanarayana Raju :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether electricity has been sanctioned for Doddipatla, Ilapakurru, Matlapalem, Sivagalapalli, Medapadu and Lakshmaneswaram villages of Narasapuram Taluk of West Godavari District; and

(b) if so, when the work will be taken up ?

Sri K. Brahmananda Reddy :—The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) Yes, Sir.

(b) The work will be considered for execution in 1968-69

(శ్రీ ఆర్. సత్యనారాయణరాజు: — యెప్పటిలోపున్ను యే సంవత్సరంలో తయారైనవి?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఒకటి 60 లో చేసినట్టుంది. ఒకటి 59 లో చేసినట్టుంది.

(శ్రీ) ఆర్. సత్యనారాయణరాజు :— పోలవరం తాలూకాలో కోయల గూడెం దగ్గర స్థంభాలు పాతినవి మళ్ళీ తరలించిపోతున్నారు. దానికి రీజను చెబుతారా?

మిస్టర్ స్పీకర్ :— స్థంభాలు యెప్పుడు వేశారు?

(శ్రీ) కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు):— ఎలక్షన్లు ముందర వేశారు.

(శ్రీ) టి. నాగిరెడ్డి:— మాకు కూడా యెలక్షన్లు ముందరవేసి తంతులు వేయనివి ఉన్నాయి.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— యెక్కడా కూడా వేయలేదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి :— నానపల్లె గ్రామం, అనంతపురం తాలూకా, సింగనమలఫిర్కాలో స్థంభాలున్నాయి. తంతులు లేవు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— అట్లా చాలా ఉన్నాయి. నేను అన్నది ఎలక్షన్ల కోసము స్థంభాలు వేశారన్నారు.

(శ్రీ) టి. నాగిరెడ్డి:— యెలక్షన్లు ముందర వేశారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి:— జరిగే కార్యక్రమంలో యెక్కువ వర్కు యెండాకాలంలో జరుగుతుంది. జనవరి, ఫిబ్రవరి, మార్చి అప్పుడు జరుగుతుంది. దురదృష్టవశాత్తు యెలక్షన్లు కూడా అప్పుడే వస్తాయి. అంతేకాని మాకు ఆ అలవాటే లేదు.

FINANCIAL HELP TO GIRIJAN STUDENTS

47—

*430(A) Q.—Sri E. Vadapally:—Will hon. the Chief Minister be pleased to state :

The number of persons and amount of financial help given to the students studying for Examinations like I. A. S., etc., in the year 1966–67 to the Girijans

Sri K. Brahmananda Reddy :–Nil, Sir.

PROCUREMENT OF PADDY IN EAST GODAVARI DISTRICT.

48—

*56(R) Q.—Sri Y. Suryanarayana Murthy :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether any orders have been issued for the procurement of paddy from the dry taluks of East Gadavari District;

(b) if so the mode of procurement instructed; and

(c) the policy of the Government in the matter in view of the fact that the civil authorities are seizing the rice and paddy being carried by the people of the neighbouring villages from the village like Pithapuram in East Godavari area for their own consumption on carts, cycles and on head-loads ?

The Minister for Revenue and Civil Supplies (Sri V.B. Raju) :-
(a) No, Sir.

(b) Does not arise

(c) It is not the policy of the Government to seize head-loads of rice that is being taken from village to village for personal consumption.

ఎ. లేదు.

బి. ఉద్భవించదు.

సి. గవర్నమెంటుయొక్క విధానం యీ విధముగా యెవరైనా బియ్యం తీసుకుపోతున్నా, వడ్లు తీసుకుపోతున్నా ఆ బ్లాకులోగాని ఆ జిల్లాలోగాని తీసుకు పోతున్నా ఆపడం ప్రభుత్వ విధానంకాదు.

శ్రీ యస్. జగన్నాధం :—అధ్యక్షా, క్రిందటిసారి సెషనులో ఏఫ్రిలు ఫస్టు ఆ ప్రాంతములో రాష్ట్రములో ప్రొక్యూరుమెంటు లేదని కలెక్టర్సుకి సెలిగ్రామ్సు యిచ్చారు. సెషను పూర్తిఅయి జిల్లాలకు పోయేసరికి ఏఫ్రిలు ఆరవ తేదీన ప్రొక్యూరుమెంటు చేయాలని ఆదేశములు వచ్చాయి. ఆ సెలిగ్రాము లేదని యివ్వడానికి కారణం యేమిటి? 5 రోజుల తరువాత ప్రొక్యూరుమెంటు చేయాలని చెప్పడానికి కారణం యేమిటి?

శ్రీ వి. బి. రాజు :— ఈ విషయాన్ని యిదివరకు స్పష్టంచేశాను, యీ సభలో. జిల్లాలోగాని, బ్లాకులోగాని, తూర్పు గోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం యీ మూడు జిల్లాలు కలిపి ఒక బ్లాకు. ఒక ఊరినుంచి మరొక ఊరుకు గాని, లేక శ్రీకాకుళం జిల్లానుంచి విశాఖపట్టణం జిల్లాకుగాని, విశాఖ పట్టణం నుంచి తూర్పు గోదావరి జిల్లాకుగాని, ఒక తాలూకానుంచి ఒక గ్రామానికి గాని, ఒక గ్రామంనుంచి మరొక గ్రామానికిగాని తీసుపోయినా యెవరూ ఆపకూడదు అని ప్రభుత్వం యొక్క ఆర్డర్సున్నాయి ఎక్కడయినా బారపాటు చిన్న ఆఫీసర్సుచేసి ఉంటే ప్రభుత్వ దృష్టికి తెస్తే సరిదిద్దడం జరుగుతుంది.

శ్రీ వై. సూర్యనారాయణ మూర్తి :—అధ్యక్షా, పిఠాపురం తాలూకాలో ఒక కొత్త విశేషంకూడా యీ సందర్భంలో చెప్పవలసివచ్చింది. పాతమల్లవరం గ్రామంలో పిఠాపురం తాలూకా యేసి.టి వోల స్టాపు వెళ్లి తమిరిసెట్టి మంగరెడ్డి కూనిసెట్టిసుబ్బారావువగైరాల ఇండ్లకువెళ్లి గదులు సీలుచేసి రెండు మూసాలైనది. ఆ గదులలో విత్తనాలుగాని, ధాన్యంగాని, నిత్యావసర వస్తువులుగాని సీలుచేయడం ఏమిటి, సీలు విప్పడం లేకుండా యింతకాలంనుండి చాలా కష్టాన్ని పొందుతున్నారు. ఈ విషయం కూడా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. దాని విషయం తెలియిస్తారా?

శ్రీ వి. బి. రాజు :—ప్రభుత్వ ప్రొక్యూరుమెంటు ఆర్డరు ప్రకారం ఎవరి దగ్గరైతే 40 క్వింటాల్సు ధాన్యం, 20 క్వింటాల్సు బియ్యం అనుకుంటాను, జ్ఞాపకం లేదు, దానిపైన స్టాకు డిక్లేరు చేయాలి, యెవరైతే డిక్లేరు చేయలేదో వారిచేత

స్టాకు డిక్లేరు చేయించే ఆలవాటు తీసుకువచ్చేటట్లుగా కలెక్టర్లు వెళ్లి వెన్నుదీడు చేయాలని చెప్పడం జరిగింది. ధాన్యం లేకపోవడంవల్ల మిల్లు పనిచేయక పోవడంవల్ల, పెద్ద స్టాకు ఉన్న పెద్ద ప్రొడ్యూసర్సు, పెద్ద హోర్డర్సు ఎవరైనా కలెక్టరు దృష్టిలో ఉంచే వారి దగ్గర స్టాకు పరిశీలించి స్టాకు రిక్విజిషను చేసి మిల్లుకు పంపించడం కోసం ఉత్తర్వులు యివ్వబడ్డాయి గాని, విత్తనాలు అవసరాలకోసం చిన్న స్టాకు పెట్టుకున్నవారిని నుట్టుకోకూడదని ప్రభుత్వం యిన్‌స్ట్రక్షన్సు యిచ్చి ఉంది.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు (నర్సిపట్నం) :—అమలాపురం నుంచి విశాఖపట్టణంకు ధాన్యం రానీయడంలేదు. అది వారు క్లియరుగా ఆర్డర్సు పంపించారా, లేకపోతే వారిని అర్డరీయమని తలవిచ్చారా?

శ్రీ వి. వి. రాజు :—మళ్లీ, మళ్లీ రిపీటు చేయవలసివస్తున్నది. అపకూడ దని ప్రభుత్వం చెప్పింది. రెండవది మనవిచేస్తున్నాను. ధాన్యం మిల్లుకి వచ్చిన తరువాత బియ్యంగా మారిన తరువాత మిల్లరు ఆ బియ్యం యొక్కడికి తీసుకొని పోవడానికి వీలులేదు. కలెక్టరు జిల్లా ప్రకారం ఫుడ్ కార్పొరేషనుకు యెంత డెలివరు చేయాలి, దుకాణాలకు రాజమండ్రిగాని, కాకినాడలో గాని, యితరలోటు ఉన్న ప్రదేశాలలో ప్రభుత్వ పక్షానలేక ప్రభుత్వం ఆధీనం క్రింద నడుపుతున్న లింకు షాపులకు యెవరెవరికి యెంతని పర్మిట్సు కలెక్టరు ఇస్తుంటారు. మిల్లర్సు దగ్గరనుంచి బియ్యం బయకుపోతే ఆపడం జరుగుతుందిగాని వద్దుతీసుకొని పోతే ఆ మూడు జిల్లాలలో ఒక చోటునుంచి మరొక చోటికి పోవడం ఆపడం జరిగితే అటువంటిది దృష్టికితెస్తే ప్రత్యేకంగా ఆ ప్రదేశాన్ని కనుక్కుంటాను కూడా.

శ్రీ పి. గున్నయ్య :—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో డిక్లేరు చేసిన రైతులదగ్గరనుంచి కాకుండా లేనివారిదగ్గరనుంచి నిర్భంధంగా వసూలు చేస్తున్నారు. లెనీవారిదగ్గరనుంచి కాకుండా ఉన్నవారి దగ్గరనుంచి వసూలు చేయడానికి గట్టి చర్యలు తీసుకుంటారా?

శ్రీ వి. వి. రాజు :— తప్పకుండా.

శ్రీ కె. గోవిందరావు :— తూర్పు గోదావరి నుండి బియ్యం తీసు పోవడానికి రెస్ట్రిక్షను పెట్టారు. బాగానే ఉంది ధాన్యం సంబంధించి కొని లేదన్నారు, కాని ధాన్యం గురించి గ్రెయిను పర్చేసింగు ఆఫీసరు అనేక రకాలైన యిరిచెంట్సు కలుగజేసి తూర్పు గోదావరి నుంచి విశాఖపట్టణం తీసుకొని పోవడానికి యెన్నో రకాలయిన ఆటంకాలు కలుగజేస్తు వ్వారు. అనేక సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. మీరు విచారణ చేసి ధాన్యం సరియైన మార్గంలో పెడతారా?

శ్రీ వి. వి. రాజు :— అధ్యక్షా. ఆ విషయం చెప్పాను. విశాఖపట్టణం ప్రత్యేకంగావెళ్లి విశాఖపట్టణం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల ముగ్గురు కలెక్టర్సును పిలిచి సివిలు సప్లయిస్ కమీషనరు సమక్షంలో కూడా యెటువంటి ఆటంకాలు పెట్టకూడదని,

లంచగొండితనం యెక్కువ అవుతుందని ధరలు పెరుగుతాయని ప్రీగా వదలిపెట్ట వలసినదని స్పాటు మీద గట్టిగా చెప్పాము. విశాఖపట్టణంలో ధర తగ్గింది. ఈస్టు గోదావరిలో పెరిగింది. సహజమే మెరక ప్రవ్వి చేగాని పల్లం పూడది. అక్కడ తగ్గింది, యిక్కడ పెరిగింది, మార్కెట్టు అడ్జెస్టు అవుతున్నది. ఆటంకాలు పెట్టకూడదని కలెక్టర్లకు చెప్పడం జరిగింది.

(శ్రీ) యస్. జగన్నాధం :— మొదట వేసిన ప్రశ్నకు సమాధానం రాలేదు. ఫస్టు యేప్రిలున చెలిగ్రాము యిచ్చారు కలెక్టర్లకు ప్రొక్యూరుమెంటు చేయ కూడదని. 5 రోజులలో ఆ పాలసీ మార్చుకుంటూ ప్రొక్యూడుమెంటు చేయాలని చెలిగ్రాము యిచ్చారు. కారణం యేమిటి. మంత్రిగారు చెబుతూ చిన్న చిన్న వైతులను నిర్బంధం చేయలేదని అంటున్నారు. శాలూకాలనుంచి వైల్సు తెప్పించి చూస్తే బ్లాకు మార్కెటుచేస్తున్న వారిని విడిచిపెట్టి తినడానికి లేక కాస్త తెచ్చుకున్నవారిని పట్టుకున్న కేసులు వందలున్నాయి. అది పరిశీలిస్తారా?

(శ్రీ) వి. బి. రాజు :— ఇప్పుడిది జనరలు క్వశ్చనో పబ్లిక్యులరు క్వశ్చనో తెలియడం లేదు. మళ్లా మళ్లా మనవిచేస్తున్నాను. చిన్న వారిదగ్గరనుంచి తీసుకోకూడదు. ఎవరిదగ్గరనైతే స్టాకులున్నాయో వారిచేత డిక్లేరు చేయించి రిక్విజిషను చేసి మిల్లుకు పంపించాలని చెప్పాము. ప్రభుత్వం తీసుకువచ్చి దాచ డానికి కాము. ఇక్కడ నుంచి కలెక్టర్ల మీద అభాండం వేయడం మంచిదికాదు. ముగ్గురు కలెక్టర్లు చాలా జాగ్రత్తగా పని చేస్తున్నారు.

ఒక గౌరవ సభ్యుడు :— అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా నుంచి పట్టు కొని వెళ్ళే ధాన్యము మీద అనేక రకాలైన ఆటంకాలు వస్తున్నవి. ఇలా ఆటంకపరిచేవారిపైన ఏమి చర్య తీసుకొంటారు?

(శ్రీ) వి. బి. రాజు :— ఇప్పుడు సభలో తెలియచేసిన విషయాలను గురించి కలెక్టర్సుకు ప్రభుత్వము వ్రాస్తుంది. అటువంటి పొరపాట్లు ఏమి జరగవు.

(శ్రీ) ఎ. భాస్కరరావు :— అధ్యక్షా, procurement విధానముకు, declaration కు సంబంధము పెట్టకుండా, declaration ఇచ్చినా, ఇవ్వకపోయినా procure చేసే అవకాశము వుంది కాబట్టి declaration ఇవ్వడము అనేది ప్రతి వైతుకు అసాధ్యమైన విషయముకాబట్టి దానిని cancel చేసే పద్ధతి ఆలోచిస్తారా?

(శ్రీ) వి. బి రాజు :— Declare చేసే కార్యక్రమం ఎందుకు పెట్టబడిందంటే ధాన్యము ఎక్కడ వున్నదో తెలియాలికదా. ప్రతి గ్రామానికి పోయి ప్రతి ప్రొడ్యూసర్ దగ్గర మంచి లెవీ చేసేపద్ధతి కాదుకదా. అది అసంభవము. అందువల్ల ప్రతి producer declare చేయాలి.

(శ్రీ) పి. వెంక. ప్రభాకర చౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో అక్కుళ్లు ధాన్యము procure చేయకూడదు. బంగారు తీగలే procure చేయాలనే విధానము ప్రభుత్వము అవలంబిస్తున్నదా? ఎందుకంటె తూర్పు గోదావరి జిల్లాలో అక్కుళ్లు తినేఅలవాటు. బంగారు తీగలు తినేఅలవాటు లేదు. బంగారు తీగలు తప్ప అక్కుళ్లు పట్టేశావడములేదు. ప్రభుత్వ విధా నము అక్కుళ్లు తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు లేకుండా చేయడమేనా?

(శ్రీ) వి. బి. రాజు :— అటువంటిది ఏమీలేదు. అక్కుళ్లు తీసుకోవాలనే చెబుతున్నాము. అక్కుళ్లు చాల చోట్ల అవసరము వుంది. బంగారు తీగలు రెండవ పంట కనుక అది export కి పనికివస్తుంది అని తీసుకోవచ్చు కాని అక్కుళ్లు తప్పకుండా తీసుకోవాలి. అక్కుళ్లు స్వల్పయి తక్కువగా వుంది. కనుక అక్కుళ్లు తీసుకోవాలని ఇంకా వత్తిడి చేయబోతున్నాము.

(శ్రీ) వై. వెంకటరావు :— అధ్యక్షా, భాస్కరరావుగారు వేసిన ప్రశ్నకు declaration లేకపోతే stocks point తెలియదని మంత్రిగారు చెప్పారు కాని ప్రతి 15 రోజులకు stocks declare చేయాలని ఆర్డరు వుంది రైతు అమ్ముకొన్నా అమ్ముకోక పోయినా తన stocks తాలూకా ఆఫీసుకు పోయి declare చేయడము కష్టమైన పద్ధతి. దానిని గురించి మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

(శ్రీ) వి. బి. రాజు :— 15 రోజులకు తెలుస్తూ వుండాలి. ఆహార సమస్య విషయము లో risk తీసుకొనడానికి వీలులేదు. Declare చేయకపోవడము వల్ల రైతులను తీసుకుని వెళ్లి ఏదో harass చేశారని ఇంత వరకు ప్రభుత్వానికి complaint రాలేదు. Declare చేయడము అనే అలవాటు మంచిది. కాగితము వ్రాసి ఇవ్వడములో ఇబ్బందిలేదు. పెద్ద stocks వున్నవారికి ఎలాంటి ఇబ్బంది వుండదు.

ఒక గౌరవసభ్యుడు :— అధ్యక్షా, procurement సందర్భము లో గుంటూరు తాలూకాలో 20 రోజులనుంచి రైతులు declaration ఇవ్వ లేదని. దాని మూలముగా రైతులపైన కేసులు బనాయిస్తామని బెదిరించిన సందర్భాలు జరిగినవి. మంత్రిగారి దృష్టికి రాలేదని చెబుతున్నారు. గుంటూరు తాలూకా లోని మంచ్లూరు, వట్టి చెరుకూరు, సోపాడు గ్రామాలు ఉదాహరణకు చెబుతున్నాను. ఈ సమాచారము తెలుసుకొని నిర్బంధము చేయకుండా వుండే పద్ధతిగా ఆదేశాలు ఇప్పిస్తారా ?

(శ్రీ) వి. ఓ. రాజు :— ప్రశ్న తూర్పు గోదావరి మెట్ట తాలూకాలకు సంబంధించినది అధ్యక్షా గుంటూరుతాలూకాలో మున్ట్లూరు నేను పుట్టిన ప్రదేశానికి 5, 6 మైళ్ల దూరములో వుంది దానిని గురించి నేను ఇప్పుడు ఏమిచెప్పేది.

(శ్రీ) కె. బుచ్చిరాయుడు :— ఇంతకుముందు ధాన్యము తూర్పుగోదావరి జిల్లానుంచి విశాఖకు వెళ్లడము వల్ల తూర్పుగోదావరి జిల్లాలో ధాన్యము ధర ఎక్కువగా వుండేది. ఆలమూరు బ్రిడ్జి కట్టిన తరువాత వెస్టు గోదావరి నుంచి వైజాగ్‌కు ధాన్యము ఎగుమతి అవుతోంది వెస్టు గోదావరి జిల్లాలో తక్కువగా వుండే ధాన్యము ధర ఈ రోజున తూర్పుగోదావరి జిల్లా రేటుతో సమానముగా పెరుగుతోంది. వెస్టు గోదావరి నుంచి export అనకుండా గట్టి చర్యలు తీసుకొంటారా ?

(శ్రీ) వి. బి. రాజు :— వెస్టు గోదావరి జిల్లా నుంచి free గా పోవడానికి వీలులేదు. ఏదైన smuggle అవుతున్నప్పుడు కట్టుదిట్టాలు చేయడానికి ప్రయత్నము చేస్తాము.

(శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, 15 రోజులకొకసారి declaration ఇవ్వడములో తప్పు ఏమీలేదని మంత్రిగారు అన్నారు. ఈ ఆలవాటు మంచిది అంటున్నారు. 40 క్వింటాల్స్ పైన ధాన్యమువున్నవారంతా తాలూకా ఆఫీసులో declaration ఇవ్వాలనేది ప్రభుత్వ ఆర్డరు ప్రతివారు వచ్చిరోజూ రాత్రి పోలీసు స్టేషనులో హాజరు అవాలి అని C. T. Act లో వున్నమాదిరి ఇప్పుడు ఇక్కడ పెట్టారు. పెద్ద పట్టేదారులు అని ఆర్డరు ఇచ్చినట్లు ప్రభుత్వము చెప్పినా చిన్న చిన్న వారిని "మీరు declaration ఇవ్వలేదు మీమీద ఎందుకు చర్య తీసుకోకూడదు" అని అనేక రకాలుగా అధికారాన్ని దుర్వినియోగము చేసే పద్ధతి జరుగుతున్నది. కావాలంటే నోటీసులు తెస్తాము. ఇది serious matter ఏ అధికారాన్ని పురస్కరించుకొని ఈ ఆర్డరు ఇచ్చారు దీనిపైన కొట్లాల తాలూకాలో cases వున్నవి. High Court stay వచ్చి వున్నవి. దీనిని గురించి పునరాలోచించడము తప్పని సరి పరిస్థితి అని ప్రభుత్వము గుర్తిస్తుందా ?

(శ్రీ వి. బి. రాజు:—ఈ విషయము ప్రభుత్వము తప్పకుండా పరిశీలిస్తుంది.

ఒక గౌరవసభ్యుడు:—అధ్యక్షా, గౌరవనీయులైన రెవెన్యూ శాఖా మినిష్టరుగారు శ్రీకాకుళం, విశాఖపట్టణము, తూర్పుగోదావరి జిల్లాలు మూడు ఒకజోన్ అని అందులో స్వేచ్ఛా రవాణాను ప్రభుత్వము అనుమతించినది అని వారు తలవిచ్చారు. ఎలాంటి నిర్బంధాలు జరుగుతున్నవి. 18—4—67 న రెవెన్యూ మంత్రిగారికి, స్పీకరుగారికి, ముఖ్యమంత్రిగారికి ఒక పిటిషనును, టెలిగ్రామ్‌ను ఇవ్వడం జరిగింది. స్వేచ్ఛా రవాణాను ఆ జోన్‌లోనే ఆటంకపెడుతున్నారు. "మీ గ్రామానికి 200 బస్తాలు ధాన్యము ఇవ్వండి" అని నిర్బంధిస్తున్నారు. మంత్రిగారు లేదని ఇప్పుడు చెబుతున్నారు. కాని అలాంటి ఆటంకము పెడుతున్నపుడు రెవెన్యూ అధికారులపై ఏమిచర్యతీసుకొంటున్నారు.

మిస్టర్ స్పీకర్:—ప్రశ్న వేసే దానికే 4, 5 నిమిషాలు తీసుకొంటే, మంత్రిగారు ఆన్సరు చెప్పడానికి, సప్లిమెంటరీస్‌కి టైము ఎక్కడ వుంటుంది ఇది ప్రశ్నోత్తరాల సమయము. ప్రశ్నలు వేయాలి.

(శ్రీ వి. బి. రాజు:—ప్రభుత్వము ఏమి ఆదేశము యిచ్చినది చెప్పాను. ఎప్పుడు చెప్పినా ఒకటేమాట. పెద్ద పట్టేదారులనుంచి, నిర్ణయించిన దానికి మించివుంటే వారి దగ్గర నుంచి తీసుకోవాలని కాని చిన్న వారి నుంచి తీసుకోవాలనిలేదు. కలెక్టర్సుకు ఆదేశాలు మరల ఇవ్వడము జరుగుతుంది.

Evictions of Cultivators of Banjar Lands

49—

* 54-(J) Q.—Sarvasri S. Jagannadham and N. Ramulu :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) whether there is any specific G. O. directing the landless poor of Sivoijama cultivations who have been in occupation and enjoyment of banjar lands be evicted from such lands and the same be given to Military Personnel; and

(b) if so, whether the hon. Minister be pleased to place a copy of the G. O. on the Table of the House?

Sri V. B. Raju :—(a)No such orders have been issued by the Government.

(b) Does not arise.

(శ్రీ ఎస్. జగన్నాధం:—అధ్యక్షా, అటువంటి direction ఏమీ లేదంటున్నారు. నరసన్న పేట తాలూకాలో 25, 30 evictions జరిగినవి. దానిమీద అప్పీల్సు వేసి వచ్చాను. ఇటువంటి evictions చేయకూడదు అని కలెక్టర్సుకు ఆదేశాలు ఏమైన ఇస్తారా?

(శ్రీ వి.బి. రాజు :— Assign చేయబడని భూములు ఏమైనపుంటే యుద్ధంలో పనిచేసి వచ్చిన ex-army personnel కు reserve చేయాలని 1962 లో ఆదేశము ఇవ్వబడినది. మరల ఆ ban 1964 లో తీసివేశారు. ఎక్కడ కూడ possession కలిగివున్నవారిని తీసివేయాలని ఆర్డరు ఇవ్వలేదు. ఏదైన individual case వుంటే కలెక్టరు దృష్టికి గాని ప్రభుత్వ దృష్టి గాని తీసుకుని వస్తే తప్పకుండా పరిశీలన చేయబడుతుంది.

Collection of Tax on the Lands Irrigated by the Nagavali Canals

50—

* 56-(E) Q.—Sri Mudili Babu Paramkusam :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state:

(a) whether it is a fact that lakhs of rupees have been illegally collected from 1372 F. from the ryots of Srikakulam District charging at the rate of Rs. 41.25 per acre instead of Rs. 27.50 (including cess) by treating lands supplied with water for a single crop under right and left canals of the Nagavali as double crop lands taking advantage of the fact that the rate of assessment has not been specified for compound double crop lands in the Additional Land Revenue Assessment Act;

(b) whether it is a fact that no enquiry has been made and justice has been rendered inspite of the petition dated 27-2-1964 sent by Sri Majji Endunnaidu and others of Chintada Village, Palakonda Taluk and the Memorandum dated 25-6-65 given by Sri M.B. Paramkusam, M. L. A. to the Revenue Minister at Srikakulam camp for the rectification of that mistake and refund of the excess amount collected.

(c) whether it is not illegal to collect the assessment at the rate of double crop lands for those which are actually supplied with water for a single crop; and

(d) whether justice will be rendered at least now?

Sri V. B. Raju :—(a) :—In the Table to the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision Act of 1962, compounded double crop wet lands have not been mentioned and hence such lands were charged at the rates prescribed for Double Crop Wet lands. It was open to the ryots to apply for a change in the classification of their lands to Single Crop Wet if they were aggrieved by the charge at Double Crop Wet rates. The position has now changed since the Additional Assessment Act stands invalid and the excess collections nade under the Act are ordered to be adjusted towards the revenue payable in subsequent year or years.

(b) The petition and the memorandum referred to in this clause are not traceable.

(c) and (d) This does not arise now as the Additional Assessment Act of 1962 has become invalid.

1962వ సంవత్సరంలో పాస్ చేసిన ఎడిషనల్ ఎసెస్ మెంట్ యాక్టులో కాంపాండెడ్ డబుల్ క్రాప్ సెట్ లాండ్స్ విషయంలో ఎంత చార్జి చేయాలనే విషయం ప్రత్యేకంగా లేదు. అది లేనప్పుడు రైతులు వేరే క్లాసిఫికేషన్ కొరకు ధరఖాస్తు పెట్టుకోవలసివస్తుంది. ఎక్కువ వసూలు చేయబడివుంటే ఇప్పుడు ఆ శాసనం రద్దు కావడం వల్ల ఎక్కువ వసూలు చేసింది తిరిగి ఇవ్వాలని ఆదేశం ఇవ్వడం వల్ల ఇప్పుడు ఆ సమస్య ఉత్పన్నంకాదు. అప్పుడే రైతులు చానిక్రింద గాక వేరే క్లాసిఫికేషన్ అంటే అది మార్చేవారేమో. కనుక ఇప్పుడు ఆ ప్రశ్న ఉత్పన్నంకాదు.

I. T. I. IN SATYAVEDU

51—

* 349 Q.—Sri K. Muniswamy:—Will the hon. Minister for Information, Public Relations and Labour be pleased to state:

(a) whether there is any proposal with the Government to start an Industrial Training Institute in Satyavedu of Chittoor district; and

(b) if so, when it will be started?

The Minister for Public Relations and Labour (Sri Konda Lakshman Bapuji):—(a) No, Sir.

(b) Does not arise.

(శ్రీ) కె. మునుస్వామి (సత్యవీడు):—సత్యవీడు ఆంధ్రప్రదేశ్‌లో చాలా దూరంగా వున్న ప్రాంతం. చిత్తూరు జిల్లాలో, నెల్లూరు జిల్లాలో ఇటువంటి టెక్నికల్ కాలేజీలు కాని, టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్స్ కాని లేని కారణంగా విద్యార్థులు విద్యావంతులు కావడానికి, పరిశ్రమలు అభివృద్ధి చేసుకోడానికి అవకాశాలు లేవు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఆ జిల్లాను, ఆ తాలూకాను పరిశీలనలో వుంచుకొని ఆలాంటి సంస్థను ఏర్పాటు చేయడానికి ఆలోచిస్తుందా?

(శ్రీ) కె. లక్ష్మణ్ బాపూజీ:—ప్రస్తుతానికి అటువంటి అవకాశం లేదు. అవకాశం వచ్చినప్పుడు ఆలోచిస్తాము.

REORGANISATION OF INFORMATION DEPARTMENT

52—.

* 1110 Q.—Sarvasri Vavilala Gopalakrishnayya and M. B. Raja Rao:—Will the hon. Minister for Information, Public Relations and Labour be pleased to state;

(a) whether the Government is considering to reorganise th In formation and Public Relations Department; and

(b) if so, on what lines. and the amount of new expenditure involved (both recurring and non-recurring) to the State exchequer on account of this reorganisation?

Sri K. Lakshman Bapuji:— (a) The Government has taken decision on 2–5–1967 to reorganise the Information and Public Relations Department.

(b) A copy of the Note issued by the Department on 1–6–1967 at the inaguration of the reorganisation of the Department is placed on the Table of the House, which gives a clear picture of the lines on which the reorganisation is being done.

The main attempt is to integrate all the Publicity and Public Relations cells and as well as the provisions concerned to the activities similar or very much related to those now envisaged under this reorganisation, with this Department or at least to attach to this Department.

What will be the exact additional amount of new expenditure that is required, can be found only after the achievements in the said attempts; and if any such additional amount is required, the Government will axemine if possible, whether the whole or any part of such additional amount could be sanctioned.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE

'In sub-clauses (4) (iii) (a), (b), (iv) (a) and (b) for the words 'twenty-two rupees, fifty paise' substitute the words 'eleven rupees, twenty-five paise.'

Mr. Deputy Speaker :—Amendment moved.
(Pause)

Mr. Deputy Speaker :—The question is :

'In sub-clause (4) (iii) (a), (b), (iv) (a) and (b) for the words 'twenty-two rupees, fifty paise' substitute the words 'eleven rupees, twenty five paise.'

The amendment was negatived.

Sri R. Satyanarayana Raju :—Sir, I beg to move :

'In sub-clause (4) (iv) (a) for the words 'twenty-two rupees, fifty paise' substitute the words 'fifteen rupees, fifty paise.'

Mr. Deputy Speaker :—Amendment moved.
(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (4) (iv) (a) for the words 'twenty-two rupees, fifty paise' substitute the words 'fifteen rupees; fifty paise.''

The amendment was negatived.

Sri K. Govinda Rao :—Sir, I beg to move :

"Delete clause 3"

Mr. Deputy Speaker :—Amendment moved.
(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"Delete clause 3"

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

That clause 3 do stand as part of the Bill.

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSE 4

Sri K. Govinda Rao :—Sir, I beg to move :

"Delete clause 4"

Mr. Deputy Speaker :—Amendment moved.
(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"Delete clause 4"

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 4 was added to the Bill.

CLAUSE 5

Mr. Deputy Speaker :—The question is :

'That Clause 5 do stand part of the Bill."

The motion was adopted.

Clause 5 was added to the Bill.

Clause 1, Enacting Formula and Long Title.

Mr. Deputy Speaker :—The question is :

'That Clause 1, enacting formula and long title do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, enacting formula and long title were added to the Bill.

Mr. Deputy Speaker :— Now, I request the Minister for Revenue to move the Andhra Pradesh Stamp (Increase of Duties) Bill, 1967 for the third reading.

Sri V. B. Raju :– Sir, I beg to move :

'That the Andhra Pradesh Stamp (Increase of Duties) Bill, 1967 be read a third time.'

Mr. Deputy Speaker :—Motion moved.

(శ్రీ టి నాగిరెడ్డి:—నేను నిన్న ఒక విషయం గురించి క్లారిఫికేషన్ అడిగాను. దానికి సమాధానం ఈ రోజు వస్తుందని ఆశిస్తున్నాను. నేను ఎక్స్‌ప్లేనేటరీ మెమొరాండం చదివినప్పుడు ఈ చట్టంలో మనం ఇవన్నీ ఎన్‌హాన్స్ చేసిన కారణాన లోకల్ బాడీస్ మనకు ఇవ్వదలుచుకొన్న భాగాలు కూడా వాటిలోంతట అవే ఎన్‌హాన్స్ అవుతున్నాయనే విషయం నిన్న ప్రభుత్వ దృష్టికి

తీసుకువచ్చాను. అదికామఅలో వారు నిన్నచెప్పారు. దానిగురించి ప్రభుత్వం ఏపాటికి ఆలోచించి దానిలోవున్నది తప్పా లేక వారు చెబుతున్నది తప్పా అనేదిమనం ఇప్పుడు నిర్ణయించవలసిఉంది సాధారణంగా చట్టం చేసేటప్పుడు దాని పర్యవసానంగా వచ్చే ఇంక్రీజ్ ఇతరత్రావుంటాయి. మనకు తెలియకుండ ఇంక్రీజ్ అయ్యేవి వుంటాయి. పర్సంటేజ్ ఇంక్రీజ్ అనేటప్పుడు 50 పర్సంటు అని మనము అనుకొంటే ఆటోమాటిక్‌గా మొత్తం ఇంక్రీజ్ అవుతుంది కాబట్టి ఆ పర్సంటేజ్ కూడా ఇంక్రీజ్ అవుతుంది. 3 కోట్ల 40 లక్షల రూపాయలు సక్రమమైనది కాదు రెండు కోట్ల ఎనభై అయిదు లక్షలరూపాయలు తీసివేస్తేనే స్టాంప్‌డ్యూటీ అవుతుంది, కనుక 2 కోట్ల 85 లక్షలు ఈ చట్టంద్వారా ఇంక్రీజ్ అయ్యే అవకాశం లేదుకాబట్టి ఇప్పుడు ప్రభుత్వానికి అదనంగా రాబోయే ఆదాయం 3 కోట్ల 25 లక్షలు వుంది. దానిమీద అదనమైన ఆదాయం వస్తుంది. Payments to local boards on the net proceeds levied by them on the transfer of property అనేదిరాము అని వారు చెప్పారు. బడ్జెటు మెమొరాండం చూస్తే A surcharge of Stamp duty in respect of certain transactions relating to immovable properties is collected by the Governmeut and then repaid to the local bodies. సర్‌చార్జ్ ఆన్ స్టాంప్ డ్యూటీ అన్నారు. అంటే దట్ సర్‌చార్జ్ మీబి ఇన్‌ది ఫారమ్ ఆఫ్ సమ్ పర్సంటేజ్. స్టాంప్ డ్యూటీ ఇంత కడితే లోకల్ బాడీస్‌కు పోయే పర్సంటేజ్ ఏమిఅని నిర్ణయం అయియుంటే ఆ పర్సంటేజ్ మారకపోయినా టోటాలిటి ఆఫ్ ది ఎమౌంట్ మారుతుంది కదా. అటువంటప్పుడు 3 కోట్ల చిల్లర మాత్రమే ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం అనుకోడానికి వీలులేదు. రెండు కోట్ల ఎనభయిదు లక్షలు దానిమీద ఏదో మోతాదులో అదనంగా ఆదాయం రాబోతున్నది. ప్రభుత్వం చెప్పిన మొత్తం ఎస్టిమేటెడ్ ఇన్‌కమ్ కి తప్పుగావుంది. పొరపాటుగా వుంటుందని నిన్ననే వారికినేను సూచించాను. వారు కాదన్నారు. ఈ రోజైనా తగువివరణ, సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నాగిరెడ్డి గారు వివరంగా చెప్పారు ఫైనాన్సు డిపార్టుమెంటు పొరపాటు చేసిందని మా నెత్తిన వేసుకుంటే అది ఫైనాన్సు డిపార్టుమెంటు తప్పన్నమాట. లేదా రిజస్ట్రేషన్ డిపార్టుమెంటుతప్పా? ఏమైనా ఎవరు తప్పుచేసినా అవన్నీ మా నెత్తిన వేస్తున్నారు. ఈ బిల్లును అమలు చేయడంలో వచ్చే ఇబ్బందులు చాలా చెప్పాము. నిన్న ఈశ్వరీబాయ్ గారు మాట్లాడుతూ గుంటూరు జిల్లాకు 10 లక్షల రూపాయల stamps తీసుకు వెళ్ళారని చెప్పారు ఈ రాకెటింగ్ ఆపాలి. నాదీ గుంటూరు జిల్లాయే అయినా నాకు సంబంధం లేదు. ఈ రాకెటింగ్ ఒక్క జిల్లాలోనే కాదు. అన్నిజిల్లాలలో నూ జరుగుతుంది, అది రహస్యంగా జరుగుతుంది. జిల్లాల్లో గవర్నమెంటు అండగా పెద్దవారే ఈ పని చేస్తున్నారని ధైర్యంగా చెప్పవచ్చు. ఇక్కడ వున్న stamp, జిల్లాఅధికారులకు మీట్ మెంట్‌లో తికమకలు వుండటం black market జరుగుతున్నది. Stamp duty పెంచినంగ మాత్రన ప్రయోజనంలేదు. లూప్ హోల్స్‌నుప్లగ్ చేయాలని చెప్పాము. రైతాంగం ఇచ్చే stamp duty

రూపాయి కాకుండా దానికి proportionate గా ఆఫీసర్లకు ఇచ్చేది, అధిక ధరలకు stamps కొనుక్కొనేది అవన్నీ కలుపుకొంటే ఇప్పటి కంటే ఎక్కువచెల్లిస్తున్నారు. ఇదివరకు భరించే భారము తక్కువగాలేదు. కాని, ఇదివరకి రహస్యంగా ఎక్కువ వసూలు చేస్తున్నారు ఆఫీసర్లు. దానిని మీరు avoid చేయడానికి ప్రయత్నం చేయడంలేదు. అది వేయకుండామీరు ఎన్నిచేసినప్పటికి, ఇంకావారు అదే దారి పట్టడానికి వీలుఅవుతుందని నేను మనవి చేస్తున్నాను. Sub Registrar Officeలో, ఇదివరకు ఎవరూ ఏ Department Officer కూడా కనుక్కోవడంలేదు ఇప్పుడు ఆ office పేరు మార్చారనుకొంటా Registration of Assu ances Office అని అంటున్నారు. ఈ assurances ఏమిటి ! అక్కడికి వెళ్ళితే, మీరు డబ్బు ఎక్కువ ఇవ్వకపోతే మేము registration చేయలేము లనేటటువంటి assurance మాత్రమే clear గా కనిపిస్తున్నది.

తరువాత stamps విషయంలో, హైదరాబాదు స్టాంపులు వాడడానికి ప్రయత్నం చేస్తాం అంటున్నారు ఏ స్టాంపులు వాడినాపరవాలేదుగాని, హైదరాబాద్ స్టాంపులు వాడవచ్చు కాని, press లో security ఉండేటట్లు చూడాలి, మీకు ఒక చిన్న ఉదాహరణం చెప్పుతాను. S. S. L. C. Text Book ను ఒక University ని అచ్చు వేయనున్నారు ఆ university ఏమి చేసిందంటే, అవి ఒక press కు contract కు ఇచ్చింది. ఆ press వారు ఆరువేలు పుస్తకాలు print చేసి, ఆ ఆరువేలు అమ్ముకొన్న తరువాత last న వెయ్యి కాపీలు black market లో అమ్మారు. అట్లాగే ఇప్పుడు ఈ stamps గనుక ఎక్కడపడితే అక్కడపోయే టట్లు జరగకుండా జాగ్రత్త గనుక పడకపోయినట్లయితే, ఇప్పుడు ప్రెస్సులు చాలా intelligent గా ఉన్నాయి. ఇదివరకు నోట్సులో కూడా వంద రూపాయలు నోట్సు వెయ్యి రూపాయల నోట్సు కూడా ఆ విధంగా వచ్చినాయి.

Mr Deputy Speaker:—The hon. Member has already made his observations and the hon. Minister has also given his clarifications.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నిన్న వారు ఒక కొత్త idea చెప్పారు. అందువల్ల ఈ విషయం చెప్పుతున్నాను. కనుక security జాగ్రత్తగా చేసుకొని చేయకపోతే మాత్రం కష్టము. అవి వచ్చిన తరువాత అమ్ముకోవడం వేరే ఉన్నఎనుకోండి కాని అవి ఊరికే పోయేటటువంటి పరిస్థితి వస్తుందేమో దానికి కాస్తా protection ఇవ్వాలని చెప్పుతున్నాను. తరువాత stamps ఇచ్చే ప్రయత్నం ఏమైనా చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ సి.వెంక. రాజేశ్వరరావు :—అధ్యక్షా, దీనిపైన సాధారణ చర్చలో చాలా విషయాలు వచ్చాయి. నిన్న మంత్రిగారు మేము తెచ్చిన అనుమానాలు గురించి పరిశీలన చేస్తామని చెప్పారు. అయితే encumbrance certificates విషయం గురించి నేను మనవి చేశాను. దానికి జవాబు చెపుతూ మంత్రిగారు అందులో కేవలం registration fees మాత్రం తీసుకొంటారు stamp duty ఉండదని చెప్పారు. నాకు స్పష్టంగా తెలుసు. ఇదివరకు గవర్నమెంటువారు ఇచ్చిన Audit Report లో ఈ stamp duty మినహాయింపు వలన ప్రభుత్వానికి

కొన్ని లక్షల రూపాయలు నష్టము వచ్చిందని వారు వ్రాసినారు. కాబట్టి తెరిగి వ్రాసిని ప్రారంభించాలని అన్నారు. అదేవిధంగా ప్రారంభించి వసూలు చేసినారు. అందుకొరకు ఈ రోజున ఆ stamp duty general గా సాధారణ ప్రజలపైన కాకుండా, Scheduled Castes కు సంబంధించిన వారిపైన, Scheduled Tribes వారిపైన ఈ సంవత్సరంనుంచి వసూలు చేయబోతున్నారు. అందుకొరకు మీరు చట్టము చేస్తున్నారు. కాని, 50 per cent enhance చేస్తున్నారు కాబట్టి, ఇంత పెద్ద మొత్తము ఆదాయము వస్తున్నప్పుడు, ఈ encumbrance certificates పైన ఏలాంటి tax లేకుండాచేస్తే బాగుంటుంది. ఇదివరకు ఆ మినహాయింపువల్ల 2 లక్షలు నష్టము వచ్చిందని దానిని రద్దు చేశారు. 2 లక్షలేకాదు, 10 లక్షలు నష్టం అయినప్పటికీ ప్రభుత్వం వారు, ఈ encumbrance certificate విషయంలో, అది agricultural lands పైన రుణాలు తీసుకునే విషయంగాని లేక ఇతర రుణాలు విషయంలోగాని, B. D. Os. తాసిల్దార్లుగాని రైతులకు రుణాలు ఇచ్చేటటువంటి సందర్భంలో తీసుకొనే encumbrance certificates కు ఏలాంటి tax లేకుండా చేసేటట్లు వారు ఇప్పుడే మాకు ఇచ్చినట్లయితే, అందులో ఉన్నది కాస్తా అర్థం చేసుకోవచ్చు.

Sri C. V. K. Rao :—On a point of order Sir. మంత్రిగారు అట్లాగు చులకనగా చూస్తే ఎట్లాగండి. మంత్రిగారు కనీసం Rul s కు సంబంధించి నటువంటి విషయం గమనించారా? మంత్రిగారు అన్నమాటకు నేను అభ్యంతరం చెప్పుతున్నాను. "ఏమీ దొరకకపోతే, point of order" అని ఆయన అన్నారు. దానిని ఆయన withdraw చేయాలని అంటున్నాను. మీరు మమ్మల్ని protect చేయాలి. మీరు protect చేయకపోతే ఎట్లాగండి.

Mr. Deputy Speaker :—Let us not go into that thing. మీ point of order ఏమిటో చెప్పండి.

(శ్రీ సి. వి. కె. రావు :—నేను ఈ third reading కు అభ్యంతరము చెప్పుతున్నాను. తమరు Rule 142, Sub Rule (2) చూచినట్లయితే, దానిక్రింద "If any amendment be made when a Bill is submitted clause by clause any member may object to the Bill being read a third time at the same meeting and such objection shall prevail unless the Speaker exercises his power to suspend this provision, disallows the objection" అందుచేత ఇప్పుడు ఇదే సమావేశములో amendments move చేశాము. ఈ సమావేశములో నేamendments move చేసినతరువాత third readingవచ్చింది; Bill pass చేయడానికి. ఇదే meeting లో third reading రావడానికి వీలులేదు. తమరు దీనిని waire చేయడానికి తమకు ఎటువంటి అవకాశాన్ని ఇవ్వలేదు. కనుక దీనిమీద నా అభ్యంతరము తెలియజేస్తున్నాను. అందుచేత ఈ third reading సాగడానికి వీలులేదని, మీరు ruling ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

Mr. Deputy Speaker : -Have anybody objected to this?

Sri C. V. K. Rao :—I am objecting, Sir.

Mr. Deputy Speaker :—He has not given any amendments.

Sri C. V. K. Rao :—I have given amendments.

Sri V. B. Raju :—I think the wording will be interpreted in a different way. 'If any amendment be made when a bill is submitted clause by clause ' No amendments have been made. The clauses have beeen passed without any amendments.

Sri C. V. K. Rao :—Only at the second reading time, amendments will be placed. Second reading was over and amendments were placed.

Mr. Deputy Speaker :— 'If any amendment is made'. made means carried.

Sri C. V. K. Rao :—That is not the position, Sir.

Mr. Deputy Speaker :—Made means carried. No amendment is carried. Therefore, there is no suspension or action required.

Sri C. V. K. Rao :—That is not the meaning Sir, in second reading, amendments should be placed and they may be carried or they may be rejected, actually rejection only takes place due to the majority. The object is that the Minister may rush to the whole thing.

Sri V. B. Raju :—Hon. Member may go through the clause "if any amendment be made. " I think it is English language. It is not Chinese or Russian language. Everybody can understand it.

Sri C. V. K. Rao :—He has gone as far as China.

Mr. Deputy Speaker :—I have understood the Hon. Member. I have also heard the Minister. It is very clear that the amendment made means carried. Therefore it is in order and therefore let us go ahead.

(శ్రీ) టి. నాగిరెడ్డి:—నాకు ఇంగ్లీషు language లో అంత పెద్ద పరిచయం లేదు గాని ఇదేదో legal point లాగా ఉన్నది. కనుక దీని legal expert కు పంపించి దానిమీద అతని అభిప్రాయము సేకరిస్తే బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆ Rules Amendments రేపు వస్తుందికదా, అప్పుడు this well help us.

(శ్రీ) సి. వి. కె. రావు:—మీరు permission ఇవ్వండి instead of giving an interpretation.

Mr. Deputy Speaker :—No. No. if I give permission, every time for every bill it will come.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఆ amendment విషయంలో ఏమిటంటే ఇది మొట్టమొదట తీసుకువచ్చారు. ఆ Rules తీసుకువచ్చినప్పుడు, ఇది వరకు వచ్చింది. American State Governments Constitution లో ఏ బిల్లు కూడా third reading on the same day

తీసుకోకూడదు. మీకు అది కావాలంటే, రేపు తీసుకొనివచ్చి ఇస్తాను. అమెరికాలో మన Indian Constitution మాదిరిగా ఒకటే Constitution కాదు. American Central Government Constitution మన మందరము చదవి ఉన్నాము. 18 Sections ఉన్నాయి. కాని అది కాకుండా, అమెరికాలో ఉన్నటువంటి ప్రతి State కు వారికి ప్రత్యేకంగా ఒక Constitution ఉన్నది. ఆ Constitution ప్రకారంగా—మనది ఫెడరల్ సిస్టమే వారిది ఫెడరల్ సిస్టమే కదా. కింద States ఉన్నాయి కదా. వారికి Rules ఉన్నాయి. ఆ Rules ప్రకారంగా third reading ఎప్పుడు కూడా ఆ రోజే నడపకూడదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇంకొక రోజు తీసుకుంటే మాత్రం object చేయడం పోతుందా ?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—3rd reading ను object చేయడం కాదు. 3rd reading ఆ రోజునే తీసుకొనడం న్యాయం కాదనే దిని చెబుతున్నాము Discuss చేసిన దానిలో verbal amendments గాని, చిన్న తేడాలు, ఏవైనా వస్తే మరొకరోజు cool and calm atmosphere లో చేసుకోవచ్చును. దానికి American Constitution ఆధారం. ఇవాళ అంతా అమెరికా నుంచే గదా వస్తోంది ? కనుక ఆ Constitution లో ఉన్న provision మనం తీసుకుంటే బాగుంటుందని చెప్పాను. ఇది రాజుగారికి కూడ అభ్యంతరం అవుతుందేమో.

(శ్రీ) వి. బి. రాజు :—Rules committee లో చూద్దాం—అదంతా—

Mr. Deputy Speaker :—Hon. Members should not read news papers here.

(శ్రీ) ఎ. మాధవరావు :—ప్రామిసరీనోటు 2) పైకు కొని వ్రాయించుకోవలసినది తక్కువ వేసి వ్రాయించుకుంటే అది కోర్టులో inadmissible అవుతోంది Compound చేసే అధికారం కలెక్టరుకూ, ఎవరికీ కూడ లేదు. కోర్టుకు కూడ powers లేవు. దానికి ఏమైనా చేస్తే బాగుంటుందేమో ఆలోచించాలి.

(శ్రీ) పి. సుబ్బయ్య :—Advocates, affidavits కు బిళ్లలు అతికించేది మాఫీ చేశామన్నారు. G. O. Issue చేయబడి అది ఎప్పటి నుంచి operation లో ఉన్నదో చెబుతారా? 2) విద్యార్థులు nativity certificate వగైరాకు సంతకాల కొరకు తాసిల్దారు వద్దకు వెళ్లితే రూపాయి బిళ్ల అతికించాలన్నారు. అది ఉన్నదా ? తీసేశారా ?

(శ్రీ) వి. బి. రాజు :— గోపాలకృష్ణయ్యగారు చెలవిచ్చినట్లు Stamps black marketing గురించి చెప్పిన విషయంలో అది అరికట్టడానికి 11-6-1967న ఒక ఆర్డరు యివ్వబడింది — ఒకరి పేర స్టాంపు కొంటే అది యింకొకరు ఉపయోగించ కూడదు.

(శ్రీ ఎ. సూధవరావు :—అది చాల ఇబ్బంది అవ్వతుంది. ఈ Stamp Duty 100% నుంచి 200% చేయవచ్చుచుగాని యీ స్టాంపు ఒరిజేర ఉన్నది యింకొకరు హావలాని ఎలుచేసుకొని నాల వండుకపడిపోతారు అటువంటి G. O. చేస్తే యిబ్బంది అవుతుంది. Practical difficulties చాల ఉన్నవి. ఇప్పుడు ఒక స్టాంపు వెండర్ 150 రూపాయలే అమ్మాలి అంటున్నారు. అట్లాకాకుండా అందరికి ఎంతైనా అమ్మి వచ్చును అంటే బాధ లేకుండా ఉ టుంది

(శ్రీ వి. బి. రాజు :—సభ్యుల అభిప్రాయం అయితే అదే మళ్లీ G. O. పరిశీలిస్తాము అది ఉపయోగకరమని చెప్పి యిచ్చినప్పుడు, మళ్లీ యిబ్బంది కలిగిస్తుంది అని అంటే అది పునర్విచారణ చేయవలసి యుంటుంది Black market ను తగ్గించడానికి యిది ఒ instrument సాధన అని, ఎవరో కొని స్టాంపు పెట్టుకొని తిరిగి అమ్మడం అనేది చేయకుండా ఉండటానికి G. O. యిచ్చారు — నాగిరెడ్డిగారు సెలవిచ్చినట్లు దీనిలో—payment to Local Bodies of net proceeds of duty levied by them on transfer of property a surcharge on stamp duty in respect of certain transactions ఇది ఎవరూ చదివినా Stamp Duty మీద Surcharge అనే భావంవస్తుంది ఇది బడ్జెట్ నోట్‌లోకి ఎట్లా వచ్చిందో పరిశీలించాము. Gram Panchayats Act 64 క్రింద చేసిన సెక్షన్ 73 (1) లో—the duty on transfers of property shall be levied by the Government in the form of a surcharge on the duty imposed by the Indian Stamp Act, 1899. ఆ wording దీని లో Copy చేశారు. కాని దాని క్రింద Class (B) లో వారు చూపించారు.

The sale of immovable property, the amount on which the duty shall be levied అని చెప్పినపుడు, the amount or value of the consideration for the sale as such in the instrument. There is some anomaly. There is some flop. It does not go with this. Because with the schedule given below and practically it is being collected only on the consideration. ఆ wording యిక్కడపేర్కొనబడటంవల్ల misunderstanding కలిగింది—అది నాగిరెడ్డిగారు point out చేయడంవల్ల—I am very grateful to him. The surcharge is not collected on the stamp duty. It is only collected on the consideration.

(శ్రీ టి. నాగిరెడ్డి :—Local Bodies collect చేసే దానిలో what is that particular clause.

(శ్రీ వి. బి. రాజు :— 73 Section చదువుతాను.

"(a) The duty on transfer of properties shall be levied by the Government (1) in the form of surcharge on the duty imposed by the Indian Stamp Act, 1899 as in force for the time being in the State and the description specified below in so far as it relates to whole or part of immovable property as the case may be, situated under or in the jurisdiction of Gram Panchayat."

(b) such rate may be fixed by the Government not exceeding 5% on the means specified below against such instrument. Description of the instrument. "the sale of immovable property". The amount on which the duty shall be levied. That is specifically given in the instrument there. The amount or value of the consideration for the sale as such for the instrument there. Therefore, it does not refer to the Stamp duty at all.

(శ్రీ టి. నాగిరెడ్డి :— ఇప్పుడు ఆచరణలో దానిని refer చేయకపోవచ్చును గాని ఆక్ట్లాజు ఆచరణలో పెట్టదలచుకుంటే Stamp Duty కి కూడ అనువర్తించవచ్చును.

Sri V. B. Raju : No.

In Clause (a) it is said so. In clause (b) it is actual. Clause (d) is more detailed. Which has to prevail?

Sri T. Nagi Reddy : Both can prevail.

Sri V. B. Raju :—Clause (d) is more detailed and it is actually a directive clause and says that how we should collect and what we should collect. Clause (a) is generalisation, clause (b) is actually going into more detail. I can assure the hon. Members that this enhancement will not affect the surcharge and I will take all due care and see how best the actual wording can be changed in that particular section రాజేశ్వరరావుగారు సెలవిచ్చిన దానిలో—రిపోర్టులో చెప్పింది — అక్కడ కూడ యిటువంటిది జరిగింది—"Due to exemption of stamp duty and registration fee," both the wordings have been there. Because the stamp duty and registration fee, both when they have been put there this mis-understanding is bound to arise there. They should not have used the words stamp duty. It is only with regard to the registration fee. I have verified from the administration that encumberance certificates are not subjected to stamp duty but only to registration fee. Anyhow I will get it examined further. మాధవరావుగారు చెప్పింది పరిశీలిస్తాము. ఏవైనా exemptions, ఏమి యిచ్చినా కూడ వేద వారి మీద పడేని సెక్షన్ 9 క్రింద విచారించడానికి అవకాశం ఉంది. Corruption గాని, non-availality of stamp గాని—అన్నింటిలో—శక్తికి మించి కూడ ఈ విషయంలో శ్రద్ధవహించి ప్రజలకు యిబ్బందులు లేకుండా చేయడానికి ప్రయత్నిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం కూడ వస్తుంది. ఎక్కువ స్టాంపు అమ్ముడుపోయి, ఎక్కువ registation అయితే ప్రభుత్వానికి కూడ ఆదాయం చేరుగుతుంది.

Mr. Deputy Speaker :—For his information, I may tell that there are no stamp papers even in the city.

(శ్రీ వి. బి రాజు :— గోపాలకృష్ణయ్యగారు సెలవిచ్చినట్లు వెనకటి హైదరాబాదు గవర్నమెంటు స్టాంపు. వెంటనే emergency కోసం ఉపయోగిస్తామని నిర్ణయం తీసుకుంటే—వారు చెప్పింది నిజం—అటువంటి పొరపాట్లు జరగకుండ. rocketeering జరగకుండ చూడవలసియుంటుంది. హైదరాబాదు స్టాంపు పేపర్సకు serial numbers వేసివున్నాయి —

Fortunately they are all numbered serially. అందుచేత వాటికి account వుంది. అటువంటి ఇబ్బంది లేదు. వాటికై ముద్ర వేయవలసి వుంటుంది అటువంటి పొరబాట్లు జరగకుండా ప్రభుత్వం శ్రద్ధ తీసికొంటుంది.

(శ్రీ) ఎ. మాధవరావు :— ఎఫిడవిట్ 3 రూపాయలు ఎప్పుడు తగ్గించారనేది చెప్పలేదు.

Sri V. B. Raju :— G. O. is being issued,

(శ్రీ) ఎ. మాధవరావు :— ప్రామిసరీ నోటుకు సంబంధించి stamp duty penalty చేస్తే ఎడ్మిజబుల్ అవునా కాదా అనే point దీనిలోనే పెడితే సరిపోతుంది.

(శ్రీ) వి. బి. రాజు :— అవన్ని గౌరవ సభ్యులతో consult చేసి చేస్తాము.

(శ్రీ) ఎ. మాధవరావు :— 150 రూపాయలకు మించి stamps ఇవ్వకూడదంటే వారానికి రెండు రోజులే దావాలు చేయవలసివస్తుంది.

(శ్రీ) వి. బి. రాజు :— ఆ limit 200 వరకు పెంచుతున్నాము. 150 అనేది తీసేస్తున్నాము.

(శ్రీ) కె. మునుస్వామి :— Appointments సమయంలో రైల్వే అప్లికేషన్స్‌లోనూ, జిల్లాపరిషత్ అప్లికేషన్స్‌లోనూ షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు కన్సెషన్ ఇస్తున్నారు 1-0-0 అయితే 0-1-0 అని, 5-0-0 అయితే 1-0-0 అని కాని cast certificate, conduct certficate పొందటానికి 1-0-0 stamp వేసితీరాలి అంటున్నారు. అప్లికేషన్స్‌లో ఇచ్చే కన్సెషన్ ఇక్కడ కూడా ఇవ్వాలి.

(శ్రీ) వి. బి. రాజు :— ఇవన్నీ పైట గౌరవ సభ్యులతో సంప్రదించి చేస్తాము. Section (9) క్రింద ప్రభుత్వం ఇవన్నీ ఆలోచిస్తుంది. ఇక్కడ promise చేయటానికి వీలులేదు. పైట సభ్యులతో ఆలోచించి చేస్తాము.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Stamp (Increase of Duties) Bill, 1967, be read a third time."

The motion was adopted.

THE ANDHRA PRADESH (ANDHRA AREA) PROHIBITION (AMENDMENT) BILL. 1967.

The Minister for Excise and Prohibition (Sri V. Satyanarayana) : Sir, I beg to move:

"That the Andhra Pradesh (Andhra Area) Prohibition Amendment) Bill, 1967 be read a first time."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వి. సత్యనారాయణ :— అధ్యక్షా! ఈ బిల్లు గురించి లోగడ ఉభయ సభలలోనూ మాట్లాడటం జరిగింది. మద్యపాన నిషేధ చట్టం సరిగా అమలు జరగటం లేదని, దానివల్ల ఆదాయం తగ్గిపోతున్నదని, అందుకు సక్రమ పద్ధతులు ఆలోచించాలని గౌరవసభ్యులు తమ ప్రసంగాలలోనూ, ప్రశ్నోత్తర సమయాలలోనూ చెప్పారు. అందుపల్ల లోగడ వున్న చట్టానికి కొన్ని సవరణలు తీసుకు రావడమే ఈ బిల్లు ఉద్దేశం. ఇదివరకు దొంగసారా ఎక్కువగా కాస్తున్నారు, దానివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గిపోతున్నదని చెప్పారు. అలా దొంగ సారా కాచినా, దానిలో తయారైన పదార్థాలను పట్టుకొన్నా ఇదివరకు 2 సంవత్సరాల కఠిన శిక్ష వుండేది. ఇప్పుడాశిక్షను పొడిగించి మినిమమ్ 2 సంవత్సరాలు, మాగ్జిమమ్ 5 సంవత్సరాలు చేసి 5 వేల రూపాయలవరకు జరిమానా విధించేటట్లుగా ఈ బిల్లులో ఎడ్జాటుచేశాము. ఇదివరకు స్పిరిట్‌ను త్రాగటానికి వీలుగా తయారుచేసే విధానం వుండేది. అంతకు ముందు 2 సంలకు మించకుండా ఖైదు, 5 వేల రూపాయలు జరిమానా వుండేది. ఇప్పుడు మినిమమ్ 2 సంలు, మాగ్జిమమ్ 5 సంలు చేసి జరిమానా 5 వేల రూపాయలని సవరణ చేయబడింది. సెక్షన్ 7 లో ఎద్దరు కాసి, అంతకు మించికాని వ్యక్తులు నేరం చేయటానికి ప్రయత్నిస్తే అంతకు ముందు 3 సంవత్సరాల శిక్ష వుండేది. ఇప్పుడు మినిమమ్ 2 సంవత్సరాలు, మాగ్జిమమ్ 5 సంవత్సరాలు చేసి జరిమానా 5 వేల రూపాయలు విధించేటట్లు నిర్ణయించబడింది. 15 (B) అనే కొత్త section చెడుతున్నాము. చిన్న చిన్న నేరాలుచేస్తే ఆ నేరాలకు 6 మాసాలశిక్షకు కోర్టుకు వెళ్ళాల్సి ఉండేది. ఇప్పుడది సవరించి చిన్న చిన్న నేరాలు చేసినవారిని కాంపౌండింగ్ చేసి వదిలి పెట్టాలనివుంది. అలాగే మత్తు పదార్థాలు త్రాగి మైకంలో వున్నవారికి. సెక్షన్‌లోవున్న ఇతర నేరాలు చేసేవారికి జిల్లాప్రొహిబిషన్ ఆఫీసరు 201 రూపాయలు కాంపౌండింగ్ చేయవచ్చు. ఏ పదార్థాలను పట్టుకొంటామో దాని Value కట్టుకొని case లేకుండా వదిలిపెట్టడానికి అవకాశం ఇవ్వబడింది. కొన్ని సెక్షన్స్ మినహాయించి పర్మిట్లు ఇస్తున్నాము. మెడికల్ పర్పసెస్, సైన్స్‌పర్పసెస్, ఇండస్ట్రీ పర్పసెస్ కు మినహాయింపు ఇచ్చి వాటిని వుల్లఘించిఆల్కహాల్ సప్లయిచేస్తే ఇదివరకు 6 మాసాలు శిక్ష వేయిరూపాయిల జరిమానా ఉండేది ఇప్పుడు 6 నెలలకు తక్కువ కాకుండా, 3సం॥ లకు మించకుండా ఖైదు వేయిరూపాయల జరిమానా వేయవచ్చునని నిర్ణయం చేయబడింది. 18 (B) కొత్త section ఏర్పాటు చేయడం జరిగింది. ఇదివరకు మద్యపాన నిషేధం వున్న ఆంధ్రప్రాంతంలో tree tax లేదు. ఇప్పుడది విధించ బోతున్నారు. అక్కడ ఇదివరకు చెట్లకు టైసెన్సు వసూలు చేసేవారు కాని tree tax లేదు. ఇప్పుడు ఈతచెట్టుకు 10 రూపాయలు తాటిచెట్టుకు 12 రూపాయలు, కొబ్బరి చెట్టుకు 16 రూపాయలు శాగోచెట్టుకు అయితే 18 రూపాయలు మాక్సిమమ్ ధర నిర్ణయించి ఎంతెంత అమలు జరపాలనే దానికి rules లో ఏర్పాటు చేయటానికి అవకాశాలు వున్నాయి. 18C, 18D, 18E అనే కొత్త sections

.చెట్లు యిస్తాగలబ ్రీఆసామి చెట్లు గీయకుండావుంటే notification కాకపూర్వమే అధికారులకు ఆచెట్లు అట్టిపెట్టు కొంటామని ప్రాతపూర్వకంగా పర్మిషన్ తీసికోవాలి అట్లా తీసికో పోతే ఆచెట్లను గీసేందుకు వుంచుకోవ్నారన్న భావంలో వారికి లైసెన్సు ఫీజు వసూలు చేయడం జరుగుతుంది. అదే కాకుండా ఒకతూరి నిర్ణయము తీసుకొన్న తరువాత 5 సాసాల లోపల చెట్లు కొట్టడముగాని నరకడముగాని, చెట్లను వేరే ఉద్దేశముతో ఉపయోగించే విధానముగాని లేకుండా ఈ section లో ఏర్పాటు చేయబడినది చెట్లను నరికి వేసినట్లు అయితే ఆ చెట్టుకు మామూలు excise duty ఎంతవస్తున్నదో దానికి రెట్టింపుగా వారిమీద జరిమానావేసి వసూలు చేసే అవకాశంకూడ దీనిలో చేకూర్చ బడింది. ఆంధ్రదేశంలో చెట్టుకు సంబంధించిన ఆసామికి యింతఇవ్వాలనే నిర్ణయము లేదు కల్లు గీసేవారు. వారు మాట్లాడుకొని ఒక పద్ధతిలో యిస్తుండంటప్ప ప్రత్యేకంగా యింత యివ్వాలనే నిర్ణయం లేదు, కాని ఈ section లో 15 (e) ప్రకారం చెట్టుయొక్క owner కు tree tax లో 100కి 25 వంతులు వారికి యివ్వాలనే నిర్ణయం తీసుకోబడింది. ఇంతకుముందు ఎప్పుడూ prohibition ఉన్న ప్రాంతంలో దొంగసారాయి త్రాగి నానా అవస్థ పడి జనం చచ్చిపోయే విధానం మనం చూస్తున్నాము. చాల criticism వచ్చింది. ఆదొంగసారాయి త్రాగకుండా, అమ్మోనియం సల్ఫేటు వేసిన సారాయి త్రాగి చచ్చిపోకుండా, వైద్యకారణాన ఆరోగ్య కారణాలచ్చి త్రాగడానికి ఎక్కువఖర్చు పెట్టే అవకాశం లేనటువంటి వారికి సరైన సారాయిని supply చేసి వారి ఆరోగ్యాన్ని కాపాడడానికి అవకాశం చేకూరుస్తున్నాము అంధ్రదేశంలో కూడ distillery ఏర్పాటుచేసే దానికి Prohibition Act లో amendment తీసుకు వచ్చినాము. ప్రభుత్వము యిచ్చిన licence ను దుర్వినియోగంచేస్తే ఎప్పుడు పడితే అప్పుడు ఆ అధికారి cancel చేయవచ్చు, suspend చేయవచ్చునని ఉన్నది. ఇప్పుడు దీనిలో licence ను cancel చేసే విషయంలో ముందు లైసెన్సుదారు సరైన time యిచ్చి, represent చేసుకొనే అవకాశం యిచ్చి, దానికో 14 రోజులు గడువు యిచ్చి, వారి వాదనలు జాగ్రత్తగా ఆలోచించి అది సమ్రమమైన మార్గం కాదు అని తోచినప్పుడు suspend చేయాలని, cancel చేయాలని నిర్ణయం తీసుకొన్నది. Composite Madras State ఉన్నప్పుడు High Court లో ఒక decision వచ్చింది. ఆ decision ప్రకారము ఈ clause లో ఉన్నదని మనవి చేస్తున్నాను. పర్మిట్లయొక్క నిబంధనలను ఉల్లంఘించినవారికి 6 నెలల శిక్షగాని, వెయ్యి రూపాయల జరిమానాగాని ఇంతకుముందు ఉండేది. 6 నెలలు తక్కువ కాకుండా రెండేండ్లకు మించకుండా జైలు శిక్ష వేయాలని ఒక నిర్ణయం తీసుకుంటున్నాము. ఇని major గా తీసుకొన్నటువంటి amendments. బహుశ: దీనికి opposition ఉండదు అనుకుంటాను. మొట్టమొదటినుంచి ఒక మంచి పద్ధతి తీసుకురావాలని యిరుపక్షాలవారు అన్నారు. కాబట్టి దీనిలో పెద్దగా వ్యతిరేకం ఉండదు అనుకుంటాను. దయచేసి support చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ముందుగా amendment bill పత్రికలలో పినడంలోనే ప్రజలు, దేశంలో ఉన్నటువంటి prohibition పట్ల విసుగెత్తిన జనం యావత్తు అక్రమాలు, అరాచకాలు తొలగుతాయి అనుకున్నారు. మంత్రిగారే వారి ఉపన్యాసంలో తెలిచ్చారు. చాల అరాచకం, అక్రమం, blackmarket దొంగ సారాయి నుండి జరుగుతోంది అని తెలిపిచ్చారు. అటువంటి అరాచకాలకు, అక్రమాలకు నిలయమైనటువంటి prohibition చట్టాన్ని రద్దుచేయడానికి ప్రభుత్వం పూనుకున్నది అని ఆశ కలిగింది. చానికంతా ప్రబలమైన కారణం ఉన్నది. పత్రికలలో మనం అందరము చదువుకున్నాము. కాంగ్రెసు పార్టీ వారు యిప్పుడున్న ప్రొహిబిషన్ నిబంధనలను సడలించాలని చాల తీవ్రంగా ఆలోచిస్తున్నారు అని గత 16వ తేదీన పార్టీ మీటింగ్‌లో కూడ చర్చించి మంచి నిర్ణయాలు తీసుకోబోతున్నారని పత్రికలలో వార్త చదివి యిప్పుడు ఉన్న నిర్బంధ పద్ధతులన్నీ సడలించడానికి చర్య తీసుకుంటున్నారు అని భావించారు. కాని దానిని మరింత బిగించి, ఇంకా ఎక్కువగా దొంగపనులను చేయదలచుకుంటే ఎక్కువ ఖర్చుపెట్టి మాకు కొంచెం లాభం చూపించి చేసుకోండి అన్నట్లుగా ఈ సవరణలు, ఈ పద్ధతులు పనికి వస్తున్నాయి. దీనివల్ల మంత్రిగారు ఆశించిన సత్ఫలితాలు రావని నేను మందుగా మనవిచేస్తున్నాను. ఇందులో విషయం పరిశీలిస్తే ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యము స్పష్టంగా కనబడుతున్నది. ఏది ఏమైనసరే దేశంలో ఎవరు ఏమనుకున్నాసరే నాలుగు డబ్బులు ఎక్కడ దొరికితే అక్కడ సంపాదించుకోవడము ఒక ప్రధానమైన దృష్పథంగా పద్ధతిగా ఇప్పుడు ప్రభుత్వానికి ఉన్నది. ఇప్పుడు pass చేసిన Stamp Duty Act కూడ ప్రతిపక్షం అంతా గోలపెట్టి 50% తగ్గించండయ్యా అంటే—ఏమిలేదు మేము అనుకున్నది అనుకున్నట్లే జరగాలి. ఆపోజిషన్ వారు అరణ్యరోదన చేసుకొంటే చేసుకోండి మాకు నిమిత్తం లేదు అని ఏ విధంగా వారు అనుకొన్నటువంటి ప్రతి అక్షరము తగ్గించుకోకుండా pass చేసుకున్నదానినిబట్టి, ఇప్పుడు ఈ ప్రొహిబిషన్‌లో చూచిన దానినిబట్టి ఏది ఎట్లా పోయినా మరకెందుకు నాలుగు డబ్బులు సంపాదించుకొనే మార్గం చూసుకుందాము అనే ఉద్దేశ్యముతప్ప ఈ Prohibition Act లో తీసుకు వచ్చిన సవరణలవల్ల దేశంలో వచ్చిన అరాచకాన్నిగాని, సాంఘిక దురాచారాన్నిగాని, లంచగొండితనాన్నిగాని, దొంగసారా వ్యాపారాన్నిగాని అరికట్టడానికి ఎలాంటి ఉపయోగం కానేరదు. ఈ objects లోకి వెడితే వారు ఒకటి చెప్పవచ్చును. చాల ఉధృతంగా punishment చేశాము. అరాచకాన్ని తగ్గించడానికి deterrent punishment యిచ్చాము. ప్రత్యేకంగా 5, 7, 16, 24 సెక్షన్‌లలో తరువాత క్లాజులలో 3, 4, 7, 12 వీటికి కూడ deterrent punishment యివ్వడానికి పూనుకున్నాము, అరాచకాన్ని తగ్గించడానికి ఉద్దేశిస్తున్నాము అని చెప్పవచ్చును. నేను మనవిచేసేది—ఏదైనసరే కోర్టులలో దావాలు వేసేటప్పటికి,—ప్రభుత్వం కావాలంటే గత 5, 6 ఏడేండ్లది ప్రొహిబిషన్ కేసులు మొత్తం records తెప్పించుకుంటే కోర్టులో ఒప్పుకున్నవాటికే శిక్షలు పడుతున్నాయి. ఎదిరించి వాదించినవి 100 కి 99, 9 రద్దు చేయబడినవి. ఒక్క కేసుకూడా నిలవలేదు, కావాలంటే విచారణ చేసుకోండి. ఎవరైతే defence

పెట్టి వాదించుకుంటున్నారో ఆ కేసులన్నీ కొట్టివేయ బడుతున్నాయి. Prohibition Act ప్రకారం ప్రతిపాదించిన కేసులు, defence పెట్టి వాదించిన కేసులు నూటికి 6 గురికూడ శిక్ష పడలేదు నేను మీకు స్పష్టంగా మనవిచేయదలచుకొన్నాను. Deterrent punishment ఎవరికి అంటే—గర్భదరిద్రులై మరొక బ్రతుకుతెరువులేక పెద్ద సారా బట్టీలు పెట్టుకొన్నవారిదగ్గర కూలి డబ్బులకు ఆధారపడే దౌర్భాగ్యులకు. ఇదివరకు మూడు నెలలు నాలుగు నెలలు శిక్షలతో మామూలు పద్ధతిలో సాగిపోతున్నవి. ఇప్పుడు రెండు సంవత్సరాలు తక్కువ లేకుండా శిక్ష వేస్తాము అని చెపితే రెండు సంవత్సరాలకు సరిపోయే కుటుంబ భత్యం, ఆయొక్క వర్తమానం యిచ్చే పరిస్థితి సారాబట్టివానికి వస్తుందితప్ప దొంగసారా బట్టి పోతుంది అనుకుంటే అది చాల దుర్భరమైన మాట అని మనవి చేస్తున్నాను. మంత్రిగారికి అందరికి తెలుసు. దొంగసారా వ్యాపారానికి ఉన్న మామూళ్లు ఎలాంటివో. 4 సీసాలు అమ్ముకొన్న retail shop keeper 15 రూపాయలు, P. W. D. Schedule rates మాదిరిగా వంట సారాబట్టి మామూళ్ల పద్ధతులు ఉన్నాయనే సంగతి తెలియనివారు ఎవరూలేరు. ప్రపంచంలో అందరికి. మంత్రిగారితో సహితంగా యావన్మందికి తెలిసినటువంటి నగ్న సత్యం. మేము prohibition చట్టం చక్కగా అమలు నరుస్తున్నాము అని లోకానికి, ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అవడానికి records, documents maintain చేయడానికి వీలుగా నెలకు ఒక case యివ్వాలి. ఆ కేసు ఎవరిది యిస్తారో ఆకేసు వారు కోర్టులో ఒప్పుకోవాలి అనేది కూడ ఒక పరుతు మామూలులో ఉన్నదనే సంగతి మంత్రిగారికి తెలియదు అని నేను అనుకోను. ఈ రోజున శాసనసభలో వారికు తెలుసును అనిచెప్పడానికి వారు సందేహిస్తే నేను చెప్పలేనుగాని ప్రతి ఒక్కరికి తెలిసిన నగ్న సత్యం. ఇప్పుడు deterrent punishment ఎవరికి వస్తుంది అంటే — కేసు ఒప్పుకొని కోర్టులో చెప్పవలసిన మామూలు ప్రకారం ఒక అనాధుడిది తెచ్చి case అప్పచెప్పితే వాడికి ఈdeterrent punishment వస్తుంది గాని నిజంగా వంటసారాబట్టి పెట్టినవాడికిగాని, నడిపించిన వాడికిగాని, whole sale agent కు గాని, retail agent కు గాని వాళ్ల మామూలు ఖర్చులు పెరుగుతాయి తప్ప వంటసారాబట్టి పోతుంది అనుకుంటే అది చాల దుర్భరమైన మాట అని నేను మనవి చేస్తున్నాను. ఇక రెండో విషయం — ఇందులో ఒక చిత్రం ఉన్నది. ప్రభుత్వం ఎంత పగడబందీగా చేసినది అంటే—ఇదివరకుProhibition Departmentవారుఈprohibition చట్టం అమలు జరపడంలో చూపిన పట్టుదల శ్రద్ధకట్టుబాటును మీరు గుర్తించారేమోనన్నట్లుగా వారికి judicial అధికారం promotion గా యిచ్చారు, ఈ చట్టంలో judicial అధికారం promotion ఎట్లాంటిది అంటే యిక ముందు వారుcompoundable offences క్రింద a, d. g. i. మున్నగునవి యావత్తు కోర్టుకు వెళ్ళకుండానే 200 రూపాయలు జరిమానా వేసి విడిచిపెట్టే అధికారం ఈ amendment లో ప్రొహిబిషన్ ఆఫీసరు గారికి యిచ్చారు. ఇందువరకు వారు చేస్తున్నదే చాలా గొప్పగా చేస్తున్నారు కాబట్టి మరికొంచెం గొప్పగా మీరు ప్రవర్తించండి అని చేసినయివంటిexecutive అధికారం చాలదని judicial అధి

కారం వారికి ఒప్పజెప్పడానికి పూనుకోవడం. యిది ఏదృచ్ఛతో చేశారో, ఏవిధంగా ఈ ఆలోచన తట్టిందో, ఎవరు చెప్పారో, వీరికి పుట్టిందో, ఏ అధికారి సూచించారో నాకు మాత్రం చిత్రంగా ఉన్నది నేను మోషే చాడే judgement యివ్వడము.

(Mr. Speaker in the Chair)

మీకువున్న మామూళ్లు చాలవేమో, కొంచెం అనవసరంగా తీసుకోడానికి వీలుంటే చూచుకోండి అని వారికి అడనమైన అధికారం అప్పజెప్పడం తప్ప మరొకటికాదు. ఇది చాల దోషమైన పరిస్థితి. ప్రభుత్వం యీ అమెండు మెంటుద్వారా ఏవిధంగా యీ పనికి పూనుకున్నదో అర్థం కావడం లేదు. ప్రభుత్వంవారు చెట్టుగల ఆసామీకి వేసిన పన్నుగురించి ఒక లేబిల్ యిచ్చారు. ఈత చెట్టు అయితే 10 రుపాయలు, తాటిచెట్టు 12 రూపాయలు. కొబ్బరిచెట్టు 15 రుపాయలు, కొబ్బరిచెట్టు గీసే అలవాటు మన రాష్ట్రంలో లేదనే నా నమ్మకం. శాగో—అంటే కలభ చెట్టులు అనుకుంటాను, అడవిలో వుంటాయి. దానికి 18 రుపాయలు అన్నారు. గవర్నమెంటు చెట్టుకు వేసేది పది రూపాయలు. చెట్టుగల ఆసామీ మాత్రం రూపాయికి 25 రూపాయల కంటె ఎక్కువ పుచ్చుకోడానికి వీలులేదు అన్నారు. చెట్టుగల ఆసామీకి రుపాయికి 25 పైసలే, ప్రభుత్వం మాత్రం రుపాయి పుచ్చుకునే అధికారం తీసుకుంటోంది. త్రోవన పోయేవారి బుర్ర కొట్టినవారు మొత్తం అంతా తీసుకోడానికి హక్కుకలిగి వున్నట్లుగా వుంది ప్రభుత్వం పది రుపాయలు తీసుకుంటుంది, చెట్టుగల వారికి రు. 2-50 లు మాత్రమే తీసుకోడానికి హక్కు వుంటుంది అన్నారు. లదికూడ చెట్టుగలవారు పైకెక్కగా పుచ్చుకోకూడదు. చెట్టుగీసుకుంటానని అడిగినవారు ఈ డబ్బు ట్రెజరీలో డిపాజిట్ చేయాలి అంటున్నారు. చెట్టుగీసుకోడానికి తయారైన గర్భ దరిద్రుడు చెట్టుగలవారి నుంచి చెట్టు గీసుకోడానికి సమ్మతిస్తున్నానని చట్టప్రకారం వ్రాయించుకోడానికి ఒక ఫీజు, దానికి డాక్యుమెంటు వుండదు. సాక్ష్యం వుండదు. చెట్టుగీసుకోడానికి అనుమతి పొందడానికి ఒక అధికారమైన ఫీజు చెల్లించాలి. గవర్నమెంటు నోటిఫికేషను—అది రైతులందరూ చూచే అవకాశం వుండదు. ప్రతి వారికి ఒకటో, రెండో యీత చెట్లో, తాడిచెట్లో వుండకతప్పదు. 40 క్వింటాల ధాన్యం వున్నవారంతా తహశీల్దారు ఆఫీసుకువచ్చి-సి. టి. ఆక్టు క్రింద దొంగలనలె స్టేటుమెంటు యివ్వాలి అని సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు చెప్పినమాదిరిగా యీతచెట్లు, తాడిచెట్లు వున్నవారంతా కూడ ప్రభుత్వానికి స్వయంగా తెలియజేసుకోవాలట. ప్రభుత్వం నోటీసు యిచ్చిన 15 రోజుల లోపల మా చెట్లు గీసుకోడానికి ఒప్పుకుంటున్నాము అని చెప్పుకోవాలట. ఇంకెక్కడ సాధ్యమవుతుంది? ఏదోవిధంగా చెట్టుగీసుకొని బ్రతకాలి అనుకునే వారికి ఆశృత వుంటుంది మీరు నోటిఫికేషను వచ్చింది, చెట్టు గీసుకోడానికి పర్మిషను యివ్వండి బాబూ అని చెట్లు గలవారిని అడిగితే వారు పర్మిషను వ్రాసి యివ్వడానికి ఏమి యిస్తారు అని అడగడం, పుచ్చుకోవడం జరుగుతుంది స్టాంపు డ్యూటీ పెంచడం ల్ల గవర్నమెంటుకు వచ్చే ఆదాయం ఎంతవరకు తగ్గిపోతున్నదో అనే విషయం అంతా చర్చించుకున్నాము. మూపాయికి నాలుగణాలు ట్రీ టాక్స్—మొదలు పన్ను అంటాము; అది నాలుగణాల అంటే ఎక్కువ పుచ్చుకోకూడదని నిబంధన పెట్టుతున్నారు. దానివల్ల

25 పైసలే తీసుకుంటున్నట్లు రశీదు యిచ్చి రూపాయికి రెండు రూపాయలు పుచ్చుకుంటున్నారని యివ్వరు. ఇది కేవలం ఒక బ్లాక్ మార్కెటింగుకు, అరాచకానికి దారితీసే సంబంధం అవుతుంది. దాని చెట్టు గుమస్తాని బ్రతికేవారికి మాత్రం న్యాయం జరగదని మనవి చేస్తున్నాను. సబ్ రిజిస్ట్రారులో కట్టితే అది వెళ్లి తెచ్చుకోడానికి చెట్టుకు 2-50 రూపాయలు అయినా, ఎన్ని దేవుళ్లకు దణ్ణం పెట్టాలో తెలియదు. ఆ ప్రొసీజరు ఇప్పుడు నేను ప్రత్యేకంగా వర్ణించనక్కర లేదు. అయ్యవారు ఏమి చేస్తున్నారంటే ఏదో చేయబోయి మరేదో చేశారు అన్నట్లుగా వుంది కాని దీనివల్ల ఎవరికి ఏలాంటి సౌకర్యమూ కలుగదు. ఇప్పుడున్న అవస్థలు, అరాచకాలు పోగొట్టడానికి బదులు ఎక్కువ అవుతాయి. చెట్లు గీయించుకునేవారిలో రెండు రకాలుగా వుంటారు. షాప్ రెంటర్స్ వారే స్వయంగా గీతవారిని వేతనాలక్రింద పెట్టి చెట్లు గీయించే పద్ధతి ఒకటి. కోస్తా జిల్లాలలో శ్రీకాకుళం, విశాఖపట్టణం ప్రాంతాలలో షాపు పాడినవారు వేరు, చెట్లు స్వయంగా గీసుకొని, షాపు పాడినవారి దుకాణంలో వారికి ఫీజు చెల్లించి అమ్ముకునేవారు వేరు. ఇది ప్రభుత్వ దృష్టిలో వున్నట్లు నాకు తెలియదు యథార్థపరిస్థితి ప్రభుత్వం గమనించినట్లు లేదు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు సంబంధించినంత వరకు గర్భదరిద్రుడు స్వయంగా చెట్లు గీసుకుంటాడు. షాపు హోల్డర్ క్రింద సర్వెంటుగా చేరి గీసుకోడు. మంత్రులంతా స్వీట్ టూత్ అంటారు. అందులో ఎంత స్వీట్ వుందో, ఎంత హాట్ వుందో వారికే తెలియాలి. వారికి ఎంత తీయగా వుందోగాని ఆ పదం మాత్రం వదలకుండా వున్నారు. ఈ ఆత్మవంచన ఎందుకు వారికి? కేంద్ర ప్రభుత్వం ప్రొహిబిషను చట్టం సవరణ చేసుకోవాలంటే రాజ్యాంగ చట్టం సవరించవలసిన అవసరం లేదు. కావాలంటే రాష్ట్రప్రభుత్వాలు మార్చుకోవచ్చును అని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని చెప్పబడుతున్న మొరార్జీదేశాయిగారు ఉపప్రధానమంత్రిగా ఇందిరా గాంధిగారు—ఉభయులు స్టేట్‌మెంటు యిచ్చిన తరువాత కూడ యీ స్వీట్ అనే పదం విడిచిపెట్టడానికి మన ప్రభుత్వం ఎందుకు తయారుగాలేదో అర్థం కావడం లేదు. ఈ ఆత్మవంచన ఎన్నాళ్లు? ఆ తీపిరసం వారు రుచి చూచారా? ఇది అందరికి తెలిసిన నగ్నసత్యం. అందులో మూడు వీశెల పంచదార వేసినా బ్రహ్మదేవుడికి అర్పణ తప్ప సామాన్య మానవుడికి సరిపోయే తీపి రాదు. కాబట్టి ఆత్మవంచన మానేసి, దానిని రద్దు చేసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. గీత ఆర్థిక పరిస్థితి గురించి మనవి చేస్తాను. చెట్లు గీతవానికి యిల్లు, వాకిలి వుండదు. ఏ తాటాకుల కొంపో, గుడిసో వుంటుంది. ఒకడు ఎన్ని చెట్లు గీట్లు గీస్తాడో కూడ ప్రభుత్వం గమనించినట్లులేదు. రోజుకు పది చెట్ల కంటె ఎక్కువ గీయరాదు. ఒక చెట్టు సంపత్సరానికి మూడు మాసాలే గీతకు వస్తుంది. ఆ మూడు మాసాలలోను రోజు విడిచి రోజు గీయాలి. రోజూ గీస్తే ఆ చెట్టు నెల రోజులలో చస్తుంది. మూడు మాసాలు చేసే నెలా పదిహేను రోజులు మాత్రం గీయ దుతుంది ఒక చెట్టు. ఆ చెట్టుకు పది రూపాయలు ముందుగా మాకు యిచ్చేయండి, తరువాత మాద్వారానే 2-50 రూపాయలు చెట్టుగలవారికి యిప్పిస్తాము అంటున్నారు. ప్రభుత్వంవారు,

తరువాత, చెట్టుకు నంబరు వేయడానికి 1-25 రూపాలు యివ్వాలి. దరఖాస్తు పెట్టితే మూడు నెలల వరకు నంబరు పడదు. దానికి మన ప్లాను ప్రకారం పూజ, పుష్పం, కట్నం చెల్లిస్తేగాని నంబరు పడదు. నంబరు వేయడానికి జరిగే తతంగం సర్వనారాయణగారికి తెలియకపోవచ్చు కాని బసవరాజు గారికి అన్ని లెక్కలూ తెలుసు. వారు చాల అనుభవం వున్నవారు, రాజకీయ చరిత్ర వున్నవారు, వారికి తెలియకపోతే యింకెవరికి తెలియదన్నమాట. రూ. 1.25 గవర్నమెంటు ఛార్జి చేస్తుంది. దానికి అదనంగా నంబరు వేయించుకోడానికి చెట్టుకు మూడు రూపాయలు గీతవారు ఖర్చు చేసుకుంటున్నారు. షాప్ రెంటర్‌కు కూడ గీతవారు యిచ్చుకోవాలి. స్వయంగా గీత గీసుకొని కల్లు అమ్ముకుంటారు—వారి పాపు పాడినవారు వేరు. వారికి అదనంగా చెల్లించుకోవాలి. చెట్టుకు మినిమం 20 రూపాయలు పది చెట్లు గీస్తే 200 రూపాయలు అంగుళం భూమి కూడ లేనివారు పది చెట్లు గీసుకొని బ్రతికితే మూడు మాసాలకు—గవర్నమెంటుకు 200 రూపాయలు చెల్లించాలా? ఈ సొమ్ము మీకు అరుగుతుందా ? మీకు ఆ పాపం పట్టదా ? మీకు అరుగుతుందా అని అడుగుతున్నాను. తమకు జ్ఞాపకం ఉండియే ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ వచ్చిన క్రొత్తలో వరంగల్లులో సత్యాగ్రహం జరిగిన సందర్భంలో రివన్యూ, ఎక్సైజ్ మంత్రిగా ఉన్న కళా వెంకట్రావుగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు. అదే ప్రభుత్వం ఇప్పుడూ నడుస్తోంది. ఆ పాలసీని మార్చారని చెప్పలేదు గీత వానికి కల్లు త్రాగే వానికి మధ్య దళారీలు లేకుండా దానివల్ల వచ్చిన ఫలితం నరాసరి గీతవానికి అప్పగించడమే ప్రభుత్వ పాలసీ అని స్టేటుమెంటు ఇచ్చారు. ఈనాడు తీపికల్లు—నోరూరంతా తీపి అయిపోతున్నది. ఎవరిని రక్షించడానికి చేస్తున్నారు ఇదంతా ? ఇది పొరపాటు, ఉపన్యాసాలు చెప్పడం మనకందరికి తెలిసిన్నదే, ఉపన్యాసాలు చెప్పడంకాదు; ఆత్మపరిశోధన చేసుకోవాలని కోరుతున్నాను. చెట్టు గీతవానికి ఉండే ఆస్థి ఏమిటి ? వాడి పరిస్థితి ఏమిటి ? ఎన్ని యుగాలైనా అదే దౌర్భాగ్యమైన పరిస్థితిలో బ్రతుకుతున్నాడు తప్ప ఏమైనా మార్పు ఉన్నదా ? కల్లు గీత వృత్తి పోవాలంటే ఒకే పద్ధతి ఉంది. కల్లు గీత వృత్తిలో ఉండాలని ఎవరూ అనుకునేవారులేరు, సమాజంలో అవమానకరమైన వృత్తి అని అందులో ఉండేవాడు కూడా బాధపడుతున్నాడు. ఆ లడకు, కత్తె పట్టుకొని తిరగడం సమాజంలో గౌరవమని ఎవరూ అనుకోవడంలేదు, గతిలేక చేసుకుంటున్నాడు. వాడి కొడుకులను చదివించండి. S.S.L.C. ప్యాసయితే వాడి నిలువెత్తు బంగారం ఇచ్చినా చెట్టు ఎక్కడు. అటువంటి పవిత్రమైన ఉద్దేశ్యం మీకేమైనా ఉన్నదా ? ప్రతి గీతవాని నుంచి రు 200 లు. పిండుతామని ఎందుకు సవరణ చట్టం తెస్తున్నారు ? ఇది చాలా serious matter, Tree tax లేదు అంటున్నారు. ఎంత ఖర్చు అవుతుందో మీకు ఏమి తెలుసు. అయిదువేల రూపాయల ఆదాయమైనా రాని ప్రొహిబిషన్ సబ్ ఇనస్పెక్టరు పనికిమాలిన వాడని వాని పొస్టైటీలో తగ్గించబడుతున్నాడని తెలియదా ? 4½ % లోన్ వసూళ్లు చేయడానికి గవర్నమెంటు ప్రొహిబిషన్ ఆఫీసర్లకు కోటాపెట్టి డబ్బు వసూలు చేస్తున్నట్లు తెలియదా ? ఎవరినుంచి వసూలు చేస్తారు—సారాయి

బట్టీ వాడి నుంచే కదా. అధికార రీత్యా ప్రొహిబిషన్ ఉంటుంది. దొంగ వ్యాపారం సాగుతూనే ఉంటుంది. ఎందుకొచ్చిన ఆత్మ సంతృప్తి ఇది. అసలు ప్రొహిబిషన్‌ను రద్దు చేయండి. ప్రజలకు పీడించి ఎంతో ఆదాయం పెంచే ఈ చట్టాన్ని ఉపహరించుకుని ప్రొహిబిషన్‌ను రద్దు చేసే చట్టాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, కొంతకాలం ఈ మద్యపాన నిషేధం మాకు సంబంధించినదికాదు; కేంద్రం నుంచి పాలసీ రావాలని చెప్పేవారు.

Mr. Speaker:—May I suggest one thing to the House. This is anyhow going to be referred to the Select Committee, and then we will have full-dress debate after the report is received from the Select Committee. At this stage, without much discussion, it is better we refer it to the Select Committee.

(శ్రీ జి. లచ్చన్న:— మేము చేసిన మనవి వల్ల, మొరనల్ల ఏమైనా హృదయం కరిగితే withdraw చేసుకోవచ్చును కదా.

మిస్టర్ స్పీకర్:— withdraw చేసుకునే question arise కాదు.

(శ్రీ జి. లచ్చన్న:— వారి తత్వం మీకు కూడా అర్థమైందా ?

(శ్రీ పి. సుబ్బయ్య:— withdraw చేసుకోకపోతే ప్రొహిబిషన్‌నే తిరిగి తేవచ్చు.

మిస్టర్ స్పీకర్:— దానికి దారి ఇది. It is only a prelude to what is going to happen next time. Just try to be very brief. Anyhow, it is going to be referred to the Select Committee. After the report is received, we will have one or two days discussion. That is better.

(శ్రీ వి. బి. రాజు:— భవిష్యత్తు ఎవరికి తెలుసు ?

మిస్టర్ స్పీకర్:— సెలక్ట్ కమిటీ consider చేయవలసిన విషయాలుంటే చెప్పండి. Just try to be brief. Only stress the points.

(శ్రీ పి. సుబ్బయ్య:— గత ఎసెంబ్లీలో ఎన్నో సార్లు ప్రశ్నలు వేశాము. ప్రొహిబిషన్ గురించి మేము నియమించిన లేక్‌చంద్ కమిటీ రిక మెండేషను రావాలని అంటూండేవారు. లెక్‌చందు రిపోర్టు వచ్చింది ఆ రిపోర్టులోని రిక మెండేషను ప్రభుత్వం ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నదా ? ఆ రిక మెండేషన్లు accept చేస్తే almost scraping అన్నమాటే 16 సంవత్సరాలలోపు పిల్లకాయ మాత్రం త్రాగకూడదు అన్నారు. 16 సంవత్సరాలు దాటినవారైనా పర్మిట్ తీసుకుని త్రాగవచ్చు దీని అర్థం scraping of pro ibition అని స్పష్టంగా చెప్పుకోవలసి ఉంది. మహారాష్ట్రలోని కాంగ్రెసు ప్రభుత్వం వీటిని అంగీకరిస్తుంది అని చెప్పారు. మైసూరు వారు కూడా చాలా తీవ్రంగా ఆలోచనచేసి మేము కూడా అమలు చేస్తాం అని అన్నారు. కేరళ ప్రభుత్వం ఇంకా ఒక్క అడుగు ముందుకు వేసి అక్కడ ఉండే ప్రజాభిప్రాయానికి అనుగుణంగా,

ముస్లింలీగువారు వ్యతిరేకించినప్పటికి, scrap చేసారు. దాదాపు ముప్పు కోట్లు ప్రభుత్వానికి వస్తోంది. మనకు ప్లాన్ కావాలి; డబ్బు లేదు; overdraft సమస్య ఉంది; 10% cut అంటున్నారు. Financial crisis వచ్చింది; ఏమి చేయాలి అంటారు. మీకు టాక్సు కావాలా, ప్లాన్‌లో కోతకావాలా అంటున్నారు. కాని ప్రతిపక్షం ఆదాయం వచ్చే వాస్తవికమైన విషయాలు చెప్పినప్పటికి అంగీకరించడంలేదు. ప్లాన్ అమలు చేస్తారా, ప్రొహిబిషన్‌ను అమలు చేస్తారా అని అడుగుతున్నాను సమాధానం ఇవ్వండి, ఈ cut వల్ల మెడికల్ డిపార్టుమెంటులో హాస్పిటల్స్‌లో ఎక్కడా ఖరీదైన మందులు లేకుండా కార్బన్ మిక్స్చర్ మాత్రమే ఇస్తున్నారు. ఇటువంటి ఆర్థిక సంక్షోభం కలిగిన పరిస్థితులలో మన రాష్ట్రం తప్పని సరిగా scraping చేయాలి Principles అంటారు కాని ఇదేమి principles అర్థం కావడంలేదు. నాటు సారాయి అమోనియం కలిపినది ప్రాగుతున్నారు. లైసెన్సుల ద్వారా మేమే breavaries నుంచి మంచి distilled arrack సప్లై చేస్తాము అంటున్నారు, సారాయి వద్దు అంటూ ఇదేమిమాట? మంచి సారాయి మేమే ఇస్తాము అంటున్నాను. మీ principles ఏమైనాయని అడుగుతున్నాను. తీపి కల్లు అంటున్నారు— అంతా toddy యే; అసలు కల్లే. ఆంధ్రలో ఎక్కడా true tax లేదు. Duty అక్కడ కూడా వేస్తాం అంటున్నారు. అక్కడ కల్లు తీసి ఎగుమతి చేస్తాం అంటున్నారు. ఇదంతా చూచి, ప్రొహిబిషన్ గట్టిగా అమలు చేయాలనే మొరార్జీ దేశాయి వంటివాడే నా personal opinion అట్లాగే ఉంది, కాని రాష్ట్రాలు ఏమైనా చేసుకుంటే మా అభ్యంతరం ఏమి లేదని చెప్పారంటే వారు కూడా వాస్తవాన్ని గ్రహించారనే అనుకోవలసి ఉంటుంది. దేశం మొత్తంపై పాలసీ అంటారు. కర్నూలులో సారాయి ప్రాగకూడదు; ఇవతల గట్టున ప్రాగవచ్చును. ఇందులో principle ఏమి లేదు; central subject కాదు. Directive principles లో ఉన్న విషయం, ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను వాస్తవాలను దృష్టిలో పెట్టుకుంటే సరిపోతుంది. ప్రొహిబిషను ద్వారా మనకు యేమి వచ్చింది అంటే యెవరికీ యేమీ లేదు. డిస్ట్రిక్టు ప్రొహిబిషను ఆఫీసరు దాదాపుగా రి వేలనుంచి 4 వేల రూపాయలు జీతగాడు అయ్యాడు; మాడరేటుగా వేస్తే. తాలూకాలో వారిని చూస్తే ఆ ఉద్యోగం చాలా బాగుంటుందని అల్యూర్మెంటుగా ఉన్నటువంటి పరిస్థితులలో యదార్థాన్ని గ్రహించండి. అధ్యక్షా, సారా ఊరేగింది. మాసారా మంచివంటే, మాసారా మంచిదంటూ ఊరేగింది. దాన్నిగురించి కంప్లయింటు పెడితే విచారించే దాతలే లేరు అట్లాంటి పరిస్థితులు అందరికి తెలిసినప్పుడు కర్నూలు జిల్లా పరిషత్తు ఏకగ్రీవంగా ప్రొహిబిషను అక్కరలేదని తీర్మానించారు. పోయినసారి కాంగ్రెసు శాసన సభ్యులు వందమంది చిల్లర సంతకాలు చేసి ప్రోహిబిషను వద్దని యిచ్చినారు. దీనిని స్క్రేపు చేయకుండా అది ఒక పాలసీగా పెట్టుకోవడం యే మాత్రం సబబు కాదు.

శ్రీ కోన ప్రభాకరరావు :—అప్పుడు మనం ప్రొహిబిషను మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ అమెండింగు బిల్లును బలపరుస్తూ మన లచ్చన్నగారు చెప్పినటువంటి అనేక అభిప్రాయాలు హృదయవిదారకంగా ఉన్నమాట వాస్తవమే. వారికి యీ గీత పనివారితోనూ, యీ గీత వృత్తి చేసే వారితోనూ యెక్కువగా సంబంధం ఉండడం మూలాన వారి కష్టసుఖాలు పరసనలుగా తెలియడం మూలాన యెక్కువ బాధపడుతూ చెప్పారు. కాంగ్రెసు పార్టీకూడా యేదో విధముగా యెప్పటికయినా యీ మద్యపాన నిషేధాన్ని తొలగించాలనే ఉద్దేశ్యముతోనే ఉన్నారు. వెంబనే చేయడానికి ఉన్నటువంటి యిబ్బందుల మూలాన్న యేదో యీ యిబ్బందులను క్రమేపీ తొలగించుకొని యేదో ఒక స్టేజిలో యీ చట్టాన్ని రద్దుపరచే ఉద్దేశ్యము ఉన్నప్పటికినీ కూడా యీ మధ్య కాలంలో వాటిని వీలయినంతవరకు క్రమబద్ధంగా అమలుపరచే ప్రయత్నం చేయడానికి ప్రస్తుతం ప్రొహిబిషను మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. చేసేటప్పుడు మన లచ్చన్నగారు ఒక ఆర్గ్యుమెంటు చెప్పారు. వారు యెంతసేపు ఆలోచించినా కాంగ్రెసు పార్టీవారు చేసేటటువంటి ప్రతి పని యేదో రంగుటద్దాలతో చూడడమే వారికి అలవాటయినది. డిపెరంటు పర్సేంటు పట్టడంలో ఉద్దేశ్యం పర్సేంటుకి భయపడి అయినా కొంతమంది వెనక్కు తగ్గడానికి సావకాశం ఉందని భావించి యేర్పాటు చేసినది. కాని లచ్చన్నగారు యేదో రూపంగా డబ్బు వసూలు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. కాని వాస్తవంగా చూసే ఒక మాట చెప్పాలి.

శ్రీ జి. లచ్చన్న :—డిపెరెంటు పర్సేంటువల్ల డబ్బు వస్తుందని చెప్పడం కాదు. ఈ టాక్సు 200 రూపాయలు మూడు నెలలకు వేయడం గురించి చెప్పాను.

శ్రీ కోన ప్రభాకరరావు :—ఇంతకుముందు చెప్పారు. కోర్టులో ఒప్పుకున్నవారికి పనిష్మెంటు దొరుకుతుంది, నేరం ఒప్పుకొనివారికి కేసు కొట్టి వేస్తున్నారు. ఒప్పుకున్నవారికి యిక్కడ ఉన్న దానికంటె యెక్కువగా ఫైను కానీయండి, శిక్ష కానీయండి పడుతుందని చెబుతున్నారు. దానికి మా కాంగ్రెసు పార్టీవారి ఉద్దేశ్యం యేమిటంటే వంద రూపాయల ఫైను అని నిర్ణయం చేస్తే పదిరూపాయలు కడతాడు, నేరం ఒప్పుకుంటాడు. అదే రెండేళ్లు, మూడేళ్లు శిక్ష అంటే ఒకరి తప్పు మరొకరు ఒప్పుకొనడానికి ముందుకు రాకపోవచ్చు. శిక్ష కఠినంగా చేస్తే యిట్లాంటి అన్యాయాలు జరుగకుండా పోతుందనే ఉద్దేశ్యంతో గవర్నమెంటు శిక్షలను పెంచడం జరిగింది. కాగా కాంపౌండింగు ఆఫ్ అఫెన్సెస్ గురించి కూడా లచ్చన్నగారు చాలా ఘాటుగా మాట్లాడారు. కేసు పెట్టినవారికే ఋడీషియలు అధికారం కూడా యిచ్చారనే సూత్రం మీద మాట్లాడారు. కాని కాంపౌండింగు అనేది ప్రపథమంగా ప్రొహిబిషను ఆక్టలో వచ్చింది కాదు. తక్కిన ఆక్టులలో కూడా ఉన్నాయి ఉదాహరణకు ఫారెస్టు ఆక్టులో ఉన్నది. ఫారెస్టు ఆక్టు క్రింద నేరం జరిగితే అఫెన్సెస్ కాంపౌండు చేసి పెనాల్టీ చెల్లించినట్లయితే లేకుండా

పోతుంది. ఇది కూడా అన్ని విషయాలలో కాకుండా గుర్తించమెంటు చేసే విధానంలో కూడా త్రాగినవారికి, కల్లు కాచినవారికి, అమ్మేవారికి మధ్య తేడా ఉన్నదని చూపిస్తూ వచ్చారు. పొరపాటున త్రాగినవాడికి యిలాంటి కాంపౌండింగుకు సావకాశం ఏర్పాటు చేసినప్పుడు కొంత పెల్పు యీ అలవాటున్న వారికి కలుగుతుందనే అభిప్రాయంతో కాంపౌండింగు ఏర్పాటు చేశారు. అందు వల్ల యీ చేసే విధానంలో మీరు అనుకున్నంత ముందుకు మేము రాలేక పోయినప్పటికిని ఉన్నదానికంటె ఒకడుగు ముందుకు వచ్చాము కనుక మీరు కూడా గట్టిగా బలపరుస్తూ ముందు చేయబోయే సవరణలను బలపరచవలసినదని ప్రతిపక్షులవారిని ప్రార్థిస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—కొద్దిగా ముందుకు వచ్చామంటున్నారు. ఎవరూ ముందుకు రానక్కరలేదు. ప్రొహిబిషను ఆక్టును చింపి పారవేస్తే పోతుంది.

మిస్టర్ స్పీకర్ :—వారు చెప్పిన విషయాలను ఒప్పుకుంటున్నారా? సుబ్బయ్యగారు మంచి సలహా చేశారు. కంప్లీటుగా తీసివేయమంటున్నారు.

(శ్రీ) వి. సత్యనారాయణరావు :—(శ్రీ) లచ్చన్న చాలా విషయాలు చెప్పారు. ఒకసారి వారు జాగ్రత్తగా తిరిగి ఆలోచించి చూసి మాట్లాడితే బాగుంటుందని అనుకుంటున్నాను. యాక్ట్యుయలుగా కల్లుగీసి దాని ననుభవించే వారు యెవరున్నారో వారికి లాభం రావాలనే ఉద్దేశ్యంతో యిదివరకు పెద్ద గ్రూపులు వేలం వేసే పాటిని తగ్గించి చిన్న చిన్న గ్రూపులు వేలం వేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దానిలో ప్రత్యేకంగా మనస్సులో పెట్టుకుని ఆ ఏర్పాటులు ఆలోచిస్తామని మనవి చేస్తున్నాము. బిల్లులో కాంపౌండింగు గురించి ఆక్షేపణ తెలిపారు. చాలా అన్యాయం యిది అన్నారు. మామూలుగా ఎక్సయిజు సబ్ ఇన్ స్పెక్టరు పట్టుకున్నవారిమీద కేసులు పెట్టడం, త్రాగి బజారులంట తిరిగి వారిని అనవసరంగా కోర్టుకు త్రిప్పి జుడిషియలు మేజిస్ట్రేటు ఎక్కువ శిక్షలు వేయడం ఉద్దేశ్యం కాకుండా ఎక్కువ కష్టం లేకుండా చేయడం కోసం కాంపౌండింగు పెట్టబడింది. ఇంతకు ముందు ప్రభాకరరావుగారు చెప్పారు. ఫారెస్టు ఆక్టులో కాంపౌండింగుకు అవకాశం ఉన్నది.

(శ్రీ) కె. బుచ్చిరాములు :—మంత్రిగారు చిన్నచిన్న కేసులు కోర్టులో పెడితే కష్టం అవుతుంది కాబట్టి డిపార్టుమెంటు కేసులను డిస్పైడు చేస్తుందని చెబుతున్నారు. ఒక సలహాచెబుతున్నాను. మంత్రిగారు అదే కనుక నిర్ణయిస్తే ప్రొహిబిషను డిపార్టుమెంటులో జీతం అక్కరలేకుండా పనిచేయడానికి చాలా మంది వస్తారు. ఎంతో ఆదాయం వస్తుంది కనుక జీతాలు లేకుండా పనిచేయడానికి కొండర్లు పిలవాలని సలహాయిస్తున్నాను.

(శ్రీ) పి. సత్యనారాయణరావు :—వారి అభిప్రాయం తప్పు అని మనవి చేస్తున్నాను. అట్లా ఎప్పటికి కాదు. కాంపోజిటు మదరాసులో ప్రొహిబిషను

ఆక్టులో కాంపౌండింగు సెక్షను ఉన్నది. అందువల్ల కాంపౌండింగు సెక్షను తప్పకుండా ఉండవలసిన అవసరమున్నదని మనవిచేస్తున్నాను. టీ టాక్సు గురించి చెప్పారు. టీ టాక్సు కాకుండానే లైసెన్సు యివ్వవలసినదని యీ రోజు వరకు కలెక్టుచేస్తున్నాము. మేన్సమం కొరకు నిబంధనలు పెట్టాము. అంతే పరిచాలని ప్రభుత్వ ఉద్దేశ్యముకాదు.

మిస్టర్ స్పీకర్ :—సెలెక్టు కమిటీకి బిల్లు పోతుంది. వారు చెప్పినటు వంటివి దృష్టిలో పెట్టుకుని ఎంతవరకు వీలు ఉంటుందో కన్సిడరు చేసి యాక్సెప్ట చేయడానికి వీలుంటుందో చెప్పండి.

(శ్రీ) వి. సత్యనారాయణరావు :—అదే మనవిస్తున్నాను. వారు ఒక దురభిప్రాయంలో ఉన్నారు. షాపుకీపర్లయిలు టాపరును కష్టపెట్టి 200 రూపాయలు నిల్లించాలనే దురభిప్రాయం సక్రమమైనదికాదని మనవిచేస్తున్నాను. టీ టాక్సు కూడా భాగంగా లచ్చన్నగారు చెప్పారు. అటువంటి దురభిప్రాయం పడనక్కర లేదని మనవిచేస్తున్నాను. సుబ్బయ్యగారు చెప్పిన విషయము స్కీమును చేయాలని అన్నారు. బిల్లు తయారు చేసి అప్పచెబుతున్నాము. సారాయి త్రాగడానికి అలవాటుపడినవారికి మంచి సారా సప్లయి చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యము తప్ప ప్రభుత్వం కాపుసారా ద్వారా మనుష్యుల ప్రాణాలు తీయడానికి కాదు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—సారాయి తయారు చేస్తారన్నారు. గవర్నమెంటువారు అమ్ముతారా? నేషనలైజేషను చేస్తారా?

(శ్రీ) వి. సత్యనారాయణరావు :—ఆ విషయం చెప్పలేదు.

Mr. Speaker:—They can appoint agents.

(శ్రీ) వి. సత్యనారాయణరావు :—ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పలేదు. కాని అవకాశం యిచ్చాము. ప్రభుత్వం ఏర్పాటు విషయం చెప్పడం లేదు. బట్టీలు పెట్టడానికి అవకాశం యిచ్చే క్లాజు చేర్చామని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వి. సత్యనారాయణరావు:—మిగతా విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని సెలక్టు కమిటీలో చూసుకోవచ్చు అని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కె. బుచ్చిరాయుడు:—అధ్యక్షా, మేము ఆంధ్రప్రాంతము నుంచి వచ్చాము. మాకు త్రాగుడు అలవాటులేదు. ఇక్కడున్న పరిస్థితులలో త్రాగుడు అలవాటు అయితే అక్కడకు పోయిత్రాగితే ప్రమాదము వస్తుంది. అందువల్ల మంత్రిగారు మా విషయములో కొంత consider చేయాలని కోరుతున్నాను.

(శ్రీ) వి. సత్యనారాయణరావు:—వారికి డాక్టరు పెర్మిషన్ ఇస్తే పెర్మిట్ ఇస్తాము.

Mr. Speaker :—The question is :

"That the Andhra Pradesh (Andhra area) Prohibition (Amendment) Bill, 1967, be read a first time".

(The motion was adopted)

Sri V. Satyanarayana Rao : I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, be referred to a Select Committee"

Mr. Speaker : Motion moved.

(Pause)

Mr. Speaker :—There is an amendment given notice of by Sri C. V. K. Rao that the Bill be circulated for eliciting public opinion. Is Mr. Rao moving it ?

Sri C. V. K Rao : I beg to move :

"That the Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1967, be circulated for elicting public opinion".

Mr. Speaker : Amendment moved.

(Pause)

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1967, be circulated for eliciting public opinion."

The motion was negatived.

Mr. Speaker :—The question is :

That the Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1967, be referred to a Select Committee consisting of the following fifteen members.

1. Sri V. Satyanarayana Rao, Minister for Excise and Prohibition.
2. Sri P. V. Narasimha Rao, Minister for Health and Medical.
3. Smt. M. Kasturi Devi.
4. Sri N. Appala Narasimha Naidu.
5. Sri N. Ganeswara Rao.
6. Sri K. C. Srirangayya Chetty.
7. Sri P. Mahendra Nath.
8. Sri C. Srinivasa Rao.
9. Sri S. P. Nagi Reddy.
10. Sri G. Latchanna.
11. Sri Y. Venkata Rao.
12. Sri K. Govinda Rao.
13. Sri R. Satyanarayana Raju.
14. Sri K. Prabhakara Rao.
15. Sri B. Ratnasabhapathi.

The motion was adopted.

Mr. Speaker : Under Rule 109 (1) of our Assembly Rules I appoint Sri V. Satyanarayana Rao, Minister for Excise and Prohibition, as Chairman of the Select Committee.

THE ANDHRA PRADESH MEDICAL PRACTITIONERS REGISTRATION BILL, 1967.

Sri P. V. Narasimha Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Medical Practitioners Registration Bill, 1967, be read a first time".

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి వి. నరసింహారావు:—అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలుసు. ఇంగ్లీషుముందు ఆంధ్రప్రదేశ్ అంతటా మెడికల్ ప్రాక్టీషనర్స్ రిజిస్ట్రీకరణకు చట్టములేదు. ఆంధ్రకు ఒకటి, తెలంగాణాకు ఒకటి వున్నది. 4 సంవత్సరాల క్రిందట ఉభయ ప్రాంతాలకు ఒకే చట్టము రూపొందించడానికి చిత్తుచట్టము తయారు చేయడము జరిగింది. ఆ బిల్లు రీజనల్ కమిటీకి పంపడము, అక్కడ నుంచి రావడము జరిగింది కాని మనకు బహుశా సమయములేక pass చేయలేదు. కాబట్టి అది lapse అయినది. అదే బిల్లు రీజనల్ కమిటీనుంచి తిరిగి వచ్చిన స్వరూపములోనే ఇక్కడ ప్రవేశ పెట్టడము జరుగుతున్నది. ఆంధ్ర, తెలంగాణాలో ఇంతవరకు అమలులో వున్న చట్టములలోని మంచి విషయాలను సేకరించి పరిష్కృత బిల్లుగా పెట్టడము జరిగింది. ఇందులో వివాదాస్పదమైన విషయాలు ఏమీలేవు. మెడికల్ కౌన్సిల్ స్థాపించడము, దానికి ఒక కార్య నిర్వాహక వర్గాన్ని ఏర్పాటుచేయడము, ఆ మెడికల్ కౌన్సిల్ విధులు, దాని క్రింద ఒక రిజిస్ట్రారు పని చేయడము, వారు రిజిస్ట్రీకరణ కార్యక్రమం చేయడము, రిజిస్టరు కాని ఏ వైద్యుడు కూడ వైద్యము వృత్తిగా చేయకూడదు అనే నిషేధము, అట్లా చేస్తే దానికి శిక్ష మొదలైనవి, దానికి సంబంధించిన అన్ని provisions ఇందులో వున్నవి. ఇప్పుడు 1, 2 విషయాలలో మాత్రము కొద్దిగా మార్పు చేయడము జరిగింది శిక్షలు ఇవ్వడములో శిక్ష కొంచెము పెంచడము జరిగింది. ఇది వరకు ఖైదు శిక్ష లేకున్నది. ఇప్పుడు ఖైదు శిక్షను కూడ ప్రవేశపెట్టడము జరిగింది. Indian Medical Degrees Act 1916 అనేది ఆంధ్రలో వుంది. తెలంగాణాలోలేదు. ఆ ప్రొవిజను కూడ ఇక్కడ ప్రవేశ పెట్టడము జరిగింది. దానివల్ల ప్రభుత్వము అనుమతించిన సంస్థల ద్వారానే డిగ్రీలు పొందడానికి అవకాశముంది. దీనిని తెలంగాణాకు వర్తింపచేయడము జరిగింది. ఈ బిల్లును రూల్సు ప్రకారము రీజనల్ కమిటీకి refer చేయవలసి వుంటుంది కాబట్టి అంగీకరించవలసినదిగా కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, గవర్నమెంటు ఇన్స్టిట్యూషన్సు వున్నచోటనే మెడికల్ రిలీఫ్ పొందాలిఅంటే గవర్నమెంటు అంత మెడికల్ రిలీఫ్ ఇవ్వగలిగిన institutions ను provide చేసినదా. సరిగా చివరి మాటలు వినించలేదు. ఇది వరకు అక్కడున్న ప్రొవిజను ఇక్కడ పెడుతున్నాము అన్నారు గవర్నమెంటు ఇన్స్టిట్యూషన్సులో మాత్రమే treatment పొందాలి అంటున్నారు. తక్కిన వారు జైలుకు వెడతారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు:—అది కాదు. వైద్యవృత్తికి సంబంధించిన డిగ్రీలు అనేకులు ఇస్తున్నారు, Spurious degrees అక్కడక్కడ అట్లా ఇవ్వడానికి వీలులేకుండా ప్రభుత్వముచే అనుమతి పొందిన సంస్థలు మాత్రమే డిగ్రీలు ఇవ్వడానికి అవకాశం ఆంధ్రలో ఇదివరకు వుంది. ఇప్పుడు దానినే తెలంగాణాకు వర్తింపచేస్తున్నాము.

(శ్రీ) మాధవరావు:—అధ్యక్షా, అనుభవముతో కొంతమంది ప్రాక్టీసు చేస్తున్నారు. వారిని గురించి చూసే అవకాశమువున్నదా?

(శ్రీ) పి. వి. నరసింహారావు:— అనుభవము పేరుతో జరుగుతోంది కాబట్టి దానిని encourage చేయకూడదు అని దీని ఉద్దేశ్యం.

(శ్రీ) ఎ. మాధవరావు:—40 సంవత్సరాలుగా అనుభవముఉన్న కాంపౌండర్సు ఈ మధ్య కాన్ఫరెన్సు పెట్టి మినిష్టరుగారికి మెమోరాండం పంపించారు. అటువంటివారు private practice చేయడానికి వీలులేదంటే వారు దెబ్బతింటారు. మంత్రిగారికి రిప్రజెంటు చేసివున్నారు.

Mr. Speaker:— They can get themselves registered if the rules permit.

(శ్రీ) ఎ. మాధవరావు:—Registered అంటే డిగ్రీసొందనిదే రిజిష్టరు చేయడానికి వీలులేదు. 40 వ ఏట, 50 వ ఏట డిగ్రీకావాలంటె.

That is a doubtful proposition. I think several representations have been made to the Minister in this behalf.

Mr. Speaker : The object of this Bill is that bogus institutions cannot register. That is the object.

Sri P. V. Narasimha Rao : As for registration, an authority, an agency, has been fixed here. There were two agencies, one in Telangana, and another in Andhra. Now, there will be one agency; there will be one Registrar, and he will be entrusted with the work of registering the practitioners. డిగ్రీలు లేకున్నప్పటికి, వారు నిపుణులు అని తేలితే వారిని కూడ register చేయడానికి వారు కూడ వైద్యవృత్తి చేసే అనుమతి ఇవ్వడానికి అవకాశము గూడాలని మాధవరావుగారు అంటున్నారు. రిజిస్ట్రేషనుకు ఇదివరకు కొన్ని రూల్సు వున్నవి. కోన్ని డిగ్రీస్ పెట్టివున్నారు అనుభవము వుండి, ఇదివరకు బాగా పని చేసిన వారికి అనుమతి ఇస్తాము, ఇవ్వవచ్చు అనే రూలు ఉంటే వారికి ఇవ్వడానికి వీలు అవుతుంది. అది ఈ stage లో చెప్పవలసినది కాదు. ఈ విషయము చర్చించినవుడు చూసుకోవచ్చు. వారు ఇచ్చిన representations నా దగ్గర వున్నవి. I am getting them examined, Sir. 1

డాక్టర్ టి యస్. మూర్తి (వరంగల్) అధ్యక్షా. Registered Medica Practitoners Act అని పంజాబులో మధ్యప్రదేశ్‌లో వుంది. కొంత అనుభవంతో పని చేస్తున్నవారు ఇక్కడకూడా వున్నారు, వారి practice కోంత ఉండు

రావడమునల్ల మినిష్టరు గారికి వారు మెమోరాండం ఇచ్చివున్నారు. 5 సంవత్సరములమంచో, 10 సంవత్సరములమంచో practice చేస్తున్న వారికి అవకాశం వుంచి ఇకముందు రాకుండా చేయడానికి ఆలోచించాలని మెమోరాండం యిచ్చివున్నారు. దాని విషయము ఏమి ఆలోచిస్తున్నారో చెబుతారా?

Sri P. V. Narasimharao:—I have already submitted that I am getting it examined. I cannot say whether we will be able to accept it straightaway.

Mr. Speaker:- We are referring it to the Regional Committee. The member will be there as member of the Committee, and whatever suggestions, డాక్టరుగారు, ఏమైతే వుంటే రీజనల్ కమిటీలో చెప్పండి.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య: — అధ్యక్షా mod rn medicine అంటున్నారు. modern medicine అంటే హోమియోపతి దానిలోకి వస్తుంది. ఆయుర్వేదము రాదుఅనుకొంటాను లేకపోతే mod rn m dicin ఇంక ఏది?

Sri P. V. Narasimharao:- "Modern medicine, according to terminology in vogue at present, means, Allopathy. Indian medicine అన్నచో హోమియోపతి, నేచురోపతి, ఆయుర్వేద, యునాని, ఈ నాలుగు వస్తాయి. ఆ బిల్లుకుఇవాళ నోటీసు ఇచ్చాను. దాని registration కు సంబంధించిన బిల్లుకూడా రాబోతున్నది సభముందుకు అని మనవి చేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—మోడరన్ మెడిసిన్ లో హోమియోపతి వస్తుంది కాని ఇండియన్ మెడిసిన్‌లో ఎలా వస్తుంది?

(శ్రీ) పి. వి నరసింహారావు :— ఇండియన్ మెడిసిన్‌లో హోమియోపతి, నేచురోపతి, అలోపతి, యునాని వస్తాయి. వీటికి సంబంధించిన బిల్లులు కూడా నేను నోటీసు ఇచ్చాను. దాని రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన బిల్లు కూడా వస్తుంది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇండియన్ మెడిసిన్ హోమియోపతి లాగా అవుతుందండీ. హోమియోపతి ఇండియాలో పుట్టలేదు, అమెరికా నుండి, జర్మనీకి పోయి జర్మని నుండి మనకు వచ్చింది.

మిస్టర్ స్పీకర్ :— అతనరమనుకొంటే మారుస్తారు లెండి.

(శ్రీ) పి. వి నరసింహారావు :— ఇప్పటికి ఫ్యూచిసియాటి క్లోజుడ్ హోమియోపతిని ఇండియన్ మెడిసిన్‌లో ఇన్‌క్లూడ్ చేసివున్నాము. దానికి చట్టాలు వున్నాయి, ఫ్రమలులో వున్నాయి.

Mr. Speaker:- The question is :

"That the Andhra Pradesh Medical Practitioners Registration Bill, 1967, be read a first time".

The motion was adopted.

Sri P. V. Narasimha Rao :- I beg to move :

" That the Andhra Pradesh Medical Practitioners Registration Bill, 1967, be refofred to the Regional Committee for condideration and report to the Assembly".

Mr. Speaker :- Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

' That the Andhra Pradesh Medical Practitioners Registration Bill, 1967, be referred to the Regional Committee for consideration and report to the Assembly."

The motion was adopted.

MOTION UNDER RULE 96 OF THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY RULES

re: In human treatment meted out to the Indian Diplomats in Peking.

Mr. Speaker :—We shall now take up the motion given notice of by Sarvasri Pragada Kotiah, K. Ramachandra Reddy, Maley Venkatanarayana, A. Bhaskar Rao, T. Nageswara Rao and Smt. J. Eshwari Bai under Rule 96 of the Assembly Rules. The motion reads like this :

"This House expresses its sense of shock and its deep resentment at the inhuman treatment meted out to the Indian Diplomats Sri K. Raghunath, Sri Vijay and the savage siege of the Indian Embassy in Peking by the Chinese Red Guards. This House Strongly condemns the ruthless harassment to which the personnel of the Indian Diplomatic Mission in Peking and their families are subjected and expresses its grave concern for their safety. This House denounces the action of Chinese ruffians and Red Guards which are tantamount to flagrant violation of International Law and practice and even of civilised code of conduct".

There are two amendments given notice of by Sri K. Prabhakara Rao and Sri B. Ratnasabapathi. The amendment of Sri Prabhakara Rao is as follows :

"This House denounces the attitude of the Government of the People's Republic of China for perpetrating outrage on the Indian Diplomatic Mission in Peking which is tantamount to a flagrant violational of Internation Law and Practice and even of civilised code of conduct".

This amendment is to substitute the last sentence of the main resolution.

The second amendment by Sri Ratnasabhapathi is like this : Add to the main resolution the following :

"This House also deplores the continuing attitude of the Government of India in not reacting in a manner befitting our national honour to the oft-repeated insults and humiliation flung at us by the

Chinese and calls upon the Government of India to immediately sever all connections with Peking''.

Sri T. Nagi Reddy :—I rise to move a point of order.

Mr. Speaker :—Let the motion be moved.

(శ్రీ) మాలె వెంకటనారాయణ :— అధ్యక్షా, నేనీ క్రింద ప్రతిపాదనను ప్రతిపాదిస్తున్నాను. "పికింగులోని భారత దౌత్య కార్యాలయపు దౌత్య వ్యవహర్తలు (శ్రీ) కె. రఘునాథ్, (శ్రీ) విజయ్‌గార్గ్ యెడ చైనా రెడ్‌గార్డ్ అమానుష కృత్యముల యెడను, వారు భారత దౌత్యకార్యాలయాన్ని అనాగరికంగా ముట్టడించుట యెడను ఈ సభవారు తమ దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు. పికింగులోని భారత దౌత్యవర్గం యెడ వారి కుటుంబముల యెడ వివేచనా రహితంగా వారు సాగించిన హింసాకాండను ఈ సభవారు తీవ్రంగా గర్హిస్తూ వారి రక్షణకై ఆందోళనను వ్యక్తపరుస్తున్నారు. చైనా దుండగులు, రెడ్‌గార్డులు అంతర్జాతీయ న్యాయశాస్త్రాన్ని, సాంప్రదాయాన్ని, నాగరిక ప్రవర్తనా నియమావళిని కూడా ఉల్లంఘించడాన్ని ఈ సభవారు తీవ్రంగా నిరశిస్తున్నారు.

Mr. Speaker :- Motion moved.

Sri T. Nagi Reddy :—My point or order is this. So far when we discussed here certain motions relating to international issues on very important grounds, generally they were moved by the Government, and those motions were moved by the Government after consulting the leaders of opposition parties, and such motions had a kind of common ground for discussion. We are now entering upon a new method of trying to entertain any motion on international questions by any member of the House whenever we think that conditions are ripe for moving a resolution on international questions. I do not think it is proper. The previous tradition was entirely diffent from what we are trying to adopt now. This method would only increase the difficulties in the future. Anybody can think that a particular motion which is of importance should be moved here and can give notice for all kinds of motions. Of course one can understand the eagerness and the urge to discuss an important issue which is now very much in the discussion of our country and very much provoked us to a great length. All the same that is one reason for which I think that this motion if taken up as it is now would be in the future creating a bad tradition not in the interests of the House.

Mr. Speaker :—This motion has been admitted under Rule 96. Any matter of urgent public importance in which any member is interested, either it may be on behalf of the Government or any other member can certainly be moved. But what kind of matter comes under this rule is a different matter altogether. Now the question is it must be a matter of urgent public importance effecting the interest of the general public - it may be the State or the entire nation as a whole. It is not laid down that such motions must be moved only by the Government.

Sri T. Nagi Reddy :—I did not say that, Sir.

Mr. Speaker :—But it gets some kind of sanctity if it is moved by the Government and not so if it is moved by a private member. The point of order must be whether this question can be moved or cannot be moved under this rule. It has beenadmitted under rule 96. Is the hon. Member, Mr. Nagi Reddy objecting to the moving of the motion under rule 96.

Sri T. Nagi Reddy :—I wanted to preface my point of order to impress upon the House and upon you that on issues of such great importance we should not go in a hapazard way and each member or group of members should not try to move a motion without proper consultation with all the sections of the House so that it can be properly discussed and properly decided. Previously the Government whenever it brought such motions on the floor of the House on various occasions to reflect the opinion of the country they had taken great precautions to see that all parties are consulted prior to the moving of such motions.

Sri V. B. Raju :—Is it a point of order or a point of propriety ?

Sri T. Nagi Reddy :—Propriety also comes in when we are discussing great international questions. I am talking of propriety in the sense that previously we have adopted certain methods different from the one we are now trying to adopt. I am trying to bring it to the notice of the House before coming to the point of order.

Mr. Speaker:-Shall I take it that the hon. Member is objecting to any kind of motion being moved in this House by private members or Government whoever it may be.

Sri T. Nagi Reddy :—No. It is a serious question. Supposing I bring in some other motion some day – I must behave in a responsible manner.

Mr. Speaker ;—I want to know what exactly is in his mind? Is he opposing this resolution ?

Sri T. Nagi Reddy :—I will come to that, Sir.

Mr. Speaker :—Please answer my point first.

Mr. T. Nagi Reddy :—Sir, If you rule out my point of order I have nothing to say. I shall say whether I oppose the resolution or not when I speak on it. I shall speak on the resolution. There is no doubt about it. Whether I am going to oppose or I am going to support the motion or what my attitude is going to be will be decided or will be told when I speak on the resolution. My second point which I want to bring to your notice is

Mr. Speaker :—The question of giving a ruling arises on a point of order. If there is a point I can consider the question and give my ruling. When there is no point at all there will be no necessity to give a ruling.

Sri T. Nagi Reddy :—Kindly hear me, Sir. I have just prefaced my argument and if you do not want to hear me then it is a different thing.

Mr. Speaker :—What is the point of order? That is what I want to know.

Sri T. Nagi Reddy :—Exactly.....

Mr. Speaker :—This motion has been admitted under rule 96 What is the objection?

Sri T. Nagi Reddy :—Generally in this House.....

Mr. Speaker :—Is the hon. Member questioning the very propriety of the motion being moved?

Sri T. Nagi Reddy :—I am now coming to the point of order as to why this motion should not be moved. The rule very clearly says:

It shall not contain arguments, inferences, ironical expressions imputations or defamatory statements." When we are trying to express our opinion on a particular subject of international importance and bring in a resolution in which we are using extremely strong words I think we are making ... .

Mr. Speaker :—I would appeal to hon. Member Mr. Nagi Reddy to please resume his seat. It is better he does not make any comments on that. In his interest I am telling him. Let him not say much about that.

Sri T. Nagi Reddy :—Why?

Mr. Speaker :—Do not get excited. I am only saying in his own interest not to make much about it. I am sure he is aware of the righteous indignation of the people of this country, the way our diplomats were treated.

Sri T. Nagi Reddy :—I am aware also of the statements that are being made by our Minister for Foreign Affairs in the two Houses of the Parliament.

Mr. Speaker :—If he says that the language used in drafting the resolution is rather defamatory or derogatory he is at liberty to suggest amendments to the resolution.

Sri T. Nagi Reddy :—That is why any resolution of this nature, which might have been brought in here should never come in such a form necessitating others to move amendments. It would have been good if it had been previously discussed by all so that it had had no amendments and we could have passed it without any murmur from any side. But that did not take place. Responsible people should try to bring in a resolution here after ascertaining the opinions of the different sections of the House. That could have been done to save much discussion on the resolution. That is why I said in my

note that previously certain acceptable motions were adopted. Well and good. That was done in a proper and responsible manner after contacting all parties of opposition and all groups and come to an agreed resolution which was placed before the House and discussed and properly passed. That reflected the opinion of the House. That was a responsible way of discussing certain very important international issues. But here we have brought in a motion in a manner which is not good to this House.

Sri A. Madhava Rao :—Rule 96 says that the Speaker shall decide on the admissibility of a motion and may disallow a motion or a part thereof. Now having already allowed the motion there is no question of any further objection regarding admissibility or otherwise.

Mr. Speaker :—If I have understood the point raised by Mr. Nagi Reddy, he says it would have been better if the movers of the Resolution had consulted the opposition for an agreed resolution.

Sri A. Madhava Rao :—That may be for propriety purposes. As the matters stand today this is applicable.

Mr. Speaker :—I have admitted it already. There is no point of order in objecting to it.

Sri T. Nagi Reddy :—The motion might have been admitted. All the same when a motion is moved certain aspect of the motion can be brought to the notice of the House.

Mr. Speaker :—The resolution is perfectly in order. There is absolutely no point of order and I am ruling out Sri Nagi Reddy's point of order.

(శ్రీ ఎం. వెంకట నారాయణ :— అధ్యక్షా, ఈ తీర్మానం ఏ రూపములో తీసుకురావాలని చెప్పి, public importance దీనికి ఉన్నదా లేదా అనేదాన్ని గుర్తించి నిన్ననే చర్చ జరిగింది. ఇది Adjournment motion కాకుండా తీర్మానం రూపములో దీనిని allow చేశారు. చేసిన తరువాత, ఇంకా దీనిని పరిశీలించి చర్చించడం, దీనికి public importance ఉన్నదా లేదా అని చర్చించడం అనేటటువంటి చాలా విచారకరమైన విషయము. ఏమైనప్పటికీ, దీనిని ఈ రూపములో మీరు ఆమోదించారు. అందుకు మీకు ధన్యవాదాలు. దీనికి public importance లేదు అని అనడం అంటే.....

Mr. Speaker :— The House has got a right to move any amendment and accept any amendment. It is left to the House.

(శ్రీ టి. నాగిరెడ్డి :— ఇష్టము వచ్చినట్లు amendments ఇస్తూ, ఇష్టం వచ్చినట్లు discuss చేస్తే, అది ఎలాగ బాగుంటుందండి!

Mr. Speaker :- Very good, let us see.

Sri V. B. Raju :— We do not need the permission of the Leader of any particular group or party for our rights to be used here. It

is for you to accept it or not. Where is the question of going into the propriety of it ?

Sri T. Nagi Reddy :– The hon. Minister for Revenue has misunderstood me. He has all rights. I did not say that he has no right. He has maximum rights, much bigger rights than every body has.

శ్రీ ఎం. వెంకట నారాయణ :– అధ్యక్షా, పెకింగులో ఉన్నటువంటి మన భారతీయ దౌత్య కార్యాలయములలో ఉన్నటువంటి మన ఉద్యోగస్తులను, చాలా మందిని, సుమారు 60, 70 మందిని నిర్బంధించి అనేకమైనటువంటి అరాచక, పైశాచిక కృత్యాలు చేస్తూ అక్కడ వారిని దాదాపు నిర్బంధంలో ఉంచినట్లు ఉంచి అక్కడ వారిని కొట్టడము, తిట్టడమే కాకుండా అక్కడ జరిగిన దానిని గురించి మన రెండవ కార్యదర్శి రఘునాథ్ ఈవేళ ఢిల్లీలో ఒక statement చాలా స్పష్టంగా వివరంగా చేశారు. దానిని బట్టి చూసినట్లయితే యివాళ కమ్యూనిస్టు చైనా తనయొక్క అధికార ప్రాబల్యంకోసం రాజ్య విస్తరణకోసం ఎంతకైనా తెగించి ఏమైనా చేస్తుంది; అవసరమయితే రాక్షసత్వాన్ని పైశాచిక కృత్యాలను, ఏమాత్రం ప్రపంచాన్ని లెక్కచేయకుండ చేస్తుంది అనడానికి కావలసినంత ఆధారం కనబడుతోంది. దౌత్య కార్యాలయంలోని ఉద్యోగులను, నిరాయుధులైన వారిని పట్టుకొని క్రూరంగా హింసించడం, ఆహార సౌకర్యాలు కూడ లేకుండ చేయడం, వారు మన దేశం తిరిగి వస్తుంటే ఎన్ని అడ్డంకులు చేయాలో అన్నీ చేయడం మాత్రమే కాకుండా అనేక రాక్షస కృత్యాలు చేశారంటే, యిది భారత దేశంమీద కయ్యానికి కాలుదువ్వడం అని చెప్పక తప్పదు. ఇట్లాంటి పరిస్థితులలో ఆ సేతు హిమాచల పర్యంతం 40 కోట్ల మంది భారతీయులు కూడ చైనా చేసే దుండగీడుతనానికి, రాక్షస కృత్యాలకు భీతత్వం వహించి ఉన్నారని, ఆగ్రహంచెంది యున్నారని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు; అతిశయోక్తి లేదు. ఇట్లాంటి ఆగ్రహాన్ని ప్రజా సభ ద్వారా బీహార్ అసెంబ్లీవారు తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. అవసరమైతే దీనికి కావలసిన శీఘ్రతరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలన్నారు. అట్లాగే కేరళలోకూడ తీసుకురాబడింది. కాని దురదృష్టవశాత్తు అక్కడి నిరాకరించబడింది. దీనికి కారణం మీకుతెలిసే ఉంటుంది. దేశద్రోహులు ఉండటమే; చైనా ఏజంట్లు ఈ దేశంలో ఉండటంవల్లనే కారణభూతులవుతోంది. దౌత్య ఉద్యోగులమీద చేయబడిన అకృత్యాలు ప్రపంచ దృష్టికి తేవడానికి ముందు చట్టబద్ధమైన ప్రచారం చేసుకోవడానికి కూడ అభ్యంతరం చెబుతున్నారంటే వారి యొక్క దేశభక్తిని శంకించవలసియుంటుందని చెప్పడానికి ఏమాత్రము సందేహం లేదు. ఇది పార్టీ సమస్యగాగాక అఖిల భారత జాతీయదృష్టితో అంతర్జాతీయ న్యాయశాస్త్రం ప్రకారం మనం చేసుకోవలసిన అవసరం ఉన్నది. కాబట్టి యివ్వటికే చాలవరకు విషమించిన పరిస్థితులు చైనాచేసిన రాక్షసకృత్యాలను వెంటనే అరికట్టాల్సినదని కేంద్రప్రభుత్వాన్ని కోరవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా పాకిస్తాన్ 170 కోట్ల డాలర్లు వరకు విదేశాలనుంచి ఆయుధాలను

సేకరించిందని తెలుస్తోంది. ఈ విధంగా ఒక వైపు పాకిస్తాన్ మరొక వైపు కమ్యూనిస్టు చైనా మన దేశంపైన అఘాయిత్యానికి కాలుదువ్వుతున్నాయంటే జాగ్రత్తతో ఉండాలి. ప్రజాప్రతినిధులు శాసనసభలద్వారా తమ ఆగ్రహాన్ని ఆ కాంతను ప్రభుత్వ దృష్టికితెచ్చి అవసరమైతే చైనాతో తెగతెంపులు చేసుకోవాలని కేంద్రప్రభుత్వాన్నికోరాలి. ఈ తీర్మానం ఉద్దేశంకూడ అదే. ఈ అవకాశం యిచ్చిన తమకు హృదయపూర్వక అభినందనలు అర్పిస్తూ యీ తీర్మానాన్ని సమర్థిస్తున్నాను.

శ్రీ కె బుచ్చిరాయుడు:—అధ్యక్షా, ఈ దౌత్యవ్యవహారాలకుసంబంధించి మన భారతీయ పూర్వ చరిత్రచూస్తే ఏ రాయబారిగాని, రాజదూతగాని మరియొక రాజువద్దకువెళ్లితే ఆ దూత ఎటువంటి పరుషమైన మాటలు మాట్లాడి నప్పటికీ ఆ రాజు మన్నించి ఆ దూతను ఏమీ అనకుండ దౌత్య మర్యాదలుచేసి పంపించడమనే సంప్రదాయం మనకందరకూ తెలుసు. రామాయణంలో చూడండి—హనుమంతుడు లంకకువెళ్లి ఎంత అల్లరిచేసినా ప్రజలు రావణాసురిని క్రూరకృత్యాన్ని తిట్టడమేగాని హనుమంతుని తిట్టడం జరగలేదు. రాజదూతకు మర్యాద యివ్వబడుతుంది. ఈ కాలంలో, ఎంతో అభివృద్ధి చెందుతూ అన్ని దేశాలు దగ్గరకువస్తున్న యీ పరిస్థితులలో యితర దేశాలలో ఉండే రాయబారులమీద అఘాయిత్యంచేస్తే ప్రతుకే అన్యాయం అవుతుంది. వారి జీవితానికే గ్యారంటీఉండదు. చైనావారు మన దేశంలో ఉన్నప్పటికీ మనం వారికి యివ్వవలసిన మర్యాదయిచ్చి చేయాలిగాని ఏదోతప్పుచేశారని వారిని హింసించడం అనే కార్యక్రమం తప్పు అని నా ఉద్దేశం. అక్కడ ఉండే వనవారు ఏమైనాచేసినా, చేయకపోయినా అక్కడ ఉండే పరిస్థితులు యితర దేశాలద్వారా సంప్రదించుకొని మంచి చెడ్డలు ఆలోచించుకోవాలిగాని దౌత్యకార్యాలయంలోని ఉద్యోగులను మాత్రం నిర్బంధించడంగాని ప్రాణాలకు రక్షణలేకుండ చేయడంగాని, అభివృద్ధి చెందుతూ ముందుకుపోవలసిన యీ ప్రపంచంలో నాగరికత అనిపించుకోము అని మనవిచేస్తున్నాము దానివల్ల దేశాల మధ్య సంబంధాలుపోయి, ఐక్యతపోయి, ఒకరినొకరు ఆహ్వానించుకొనే పరిస్థితికూడపోతుంది. ఢిల్లీలోకూడ కొందరుచేరి అక్కడ చైనాలో మన వారియడల చేసినపనికి ఆగ్రహించి డిమాన్స్ట్రేషన్‌గా వెళ్లితే తప్పు అని మన ప్రభుత్వం అడ్డుపడింది. ఆ విధంగా చైనా ప్రభుత్వం కూడచేసియుంటే బాగుండేది కాని అట్లాచేయకుండ వారిని ప్రోత్సహించడం దురదృష్టకరమని మనవిచేస్తూ రత్నసభాపతిగారు పెట్టిన యీ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఈ నాడు ఒక బ్రహ్మాండమైనటువంటి సమస్యపైన యావత్ భారతజాతి చాల కల్లోలములో విచారంగా ఆలోచిస్తోంది. భారతదేశం స్వరాజ్యం సంపాదించిన నాటినుంచి ఇరుగుపొరుగున ఉన్న చైనాలాంటి దేశాలతో సత్సంబంధాలు పెంపొందించుకోవాలని, మైత్రిగా ఉండి అంతర్జాతీయ శాంతికొరకు సంరక్షణకొరకు భాధ్యతగా అంతర్జాతీయ

రంగంలో వ్యవహరించాలని చాల ప్రయత్నాలుచేసింది అటువంటి ప్రయత్నంలో చైనా నాయకులుకూడ భారతదేశానికి చేదోడువాదోడుగా ఉండి భారత-చైనా మైత్రిలో యింకొక అడుగుముందుకువేసి ప్రపంచ శాంతికొరకు చాల భాధ్యతగా మన పాత్ర నిర్వహిస్తున్నామనుకొనడం అది చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాసుకొనబడింది. కాని దురదృష్టవశాత్తు గతకొన్ని సంవత్సరాలనుంచి భారతదేశానికి చైనా దేశంతో ఉన్న సంబంధాలలో మార్పు రానబడుతోంది. దీనికి కారణాలు చాల ఉన్నవి. ఒక పొరుగు దేశంతో సఖ్యత, శాంతి, చాల అవసరమని, అది ప్రపంచ శాంతికేకాకుండ ప్రపంచంలో ప్రజాసామ్య సోషలిజాన్ని స్థాపించడానికి యిది గీటురాయి అని, మూలమని గ్రహించవలసిన పరిస్థితుల్లో మార్పు వచ్చి చైనా నాయకులు దీనికి మరొక విధంగా మార్పుచేసి భారతదేశంతో సత్సంబంధాలు తగ్గించుకొనే కార్యక్రమాలకు పూనుకొనడం చాల దురదృష్టకరమైన విషయం ఆ పరిణామాల్లో యుద్ధంరావడం, తరువాత శాంతి జరిగినప్పటికీ పరిస్థితులలో చెప్పుకోదగిన మార్పురాకుండ క్రమంగా సంబంధాలు చెడిపోతూండటం దురదృష్టకరమైన విషయం ఈ మధ్య యీ పరిణామాలు యింకా ముందుకుపోయినవి-అక్కడ మన దౌత్యకార్యాలయంలో మన రాయబారులు కార్యదర్శులు ఉండి భారత చైనా సంబంధాలు మెరుగు చేయడానికి, చెడినవిధంచే కారణం వెతికి తెలుసుకొని అవి సవ్యంచేయడం కొరకు మన దేశానికి సక్రమంగా రిపోర్టు యిచ్చి మనదేశంయొక్క మంచి వాంఛలను సద్భావాన్ని చైనాలో ఆర్థం చేయించి, అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రకారం, సంప్రదాయాల ప్రకారం పనిచేస్తున్న వారినిగురించి అక్కడ చైనా నాయకులకు, పరిపాలకులకు అనుమానం వచ్చి వారు చైనా పరిపాలనకు విరుద్ధముగా కుట్రలు పన్నుతున్నట్లు, రహస్య కార్యక్రమాలు సాగిస్తున్నట్లు అనుమానపడి, దానిని పెంచుకొని క్రియారూపం యిచ్చి 'Peoples' Court' లో బహిరంగ విచారణజరిపి శిక్షలు విధించడం యిది మహాదారుణంతో భారతజాతిఅభిప్రాయాన్ని గాయపరచడం అవుతుంది. ఈ విధంగా ప్రపంచంలో అంతర్జాతీయ దౌత్య సంబంధాలలో కనీవిని ఎరుగని అపూర్వ పద్ధతిలో చైనా దేశంలోని నాయకులు పూనుకొని యిలాంటి రాయభార కార్యకర్తలను బహిరంగంగా విచారించి శిక్షలు విధించారంటే చాల దురదృష్టకరం. శిక్షలను ఆచరించే పద్ధతిలోకూడ కఠిన వర్యలకు పూనుకొని ఆర్థిక నిర్భంధంచేసి ఆహార దిగ్భంధంచేసి వారిని ఆ కార్యాలయంలోనుంచి బయటకు రాకుండచేసి యింకా వ్యక్తిగతంగాకూడ హింసా కాండకు పూనుకున్నారంటే-ఇది ఒకనాడు మనకు మిత్రులుగాఉండి మన సంస్కారానికి సంస్కృతికి అనుకూలంగాఉన్న చైనా ప్రజలే చేస్తున్నారు అంటే అది ఊహించడానికి కూడ వీలులేకుండా ఉన్నది. 70 80 కోట్లు చైనా ప్రజలు దీనిని సహించరు. ఇది వారి కోరికతో చేస్తున్నపని కాదు. ఇది వారి ఇష్టంగా చేస్తున్న పనికాదు. ఏదో మధ్య అంతరాయంగా వచ్చి - భారతదేశంతో శత్రుత్వాన్ని పెంచుకొని భారత ప్రజలను, భారత ప్రభుత్వాన్ని అగౌరవం చేయటానికి చేసినటువంటి మధ్యవర్తిన మబ్బు తెరయేగాని-ఇది స్థిరకాలం

సాగుతుందని నేను అనుకోవటంలేదు. భారతదేశంలో మన రాజకీయపార్టీ లేపకుండా అందరు—సాధారణ ప్రజలు మారుమూలల్లోఉన్న ప్రజలుకూడ "ఏమిటి యీ అఘాయిత్యం, ఎందుకు యీ ఘోరం జరుగుతున్నది, ఇంత కిరాతకపని చేశారు" అని బాధపడుతున్నారు; ఆశ్చర్యపడుతున్నారు. దాంతోపాటు కోపం ఆగ్రహం రావటం సహజమే. ఆగ్రహంలో ఒకసారి వాద్దులుదాటి విమర్శించ వచ్చు. వాద్దులుదాటి మనం భావాలు ప్రయోగం చేయవచ్చును. అదికాదు మనం ఉపుడు చూడవలసినది. అదికాదు మనం పరీక్ష చేయవలసినది. చైనాలో మన దేశ గౌరవమునకు జరిగిన భంగాన్ని, అక్రమాన్ని, అగౌరవాన్ని అన్యాయాన్ని యావత్ భారత దేశం ఒక్కొమ్మడిగా ముక్తకంఠంతో ఖండించ వలసిన సమయం ఇది అని అనటంలో, అట్లా ఖండించటంలో మొత్తం ఈ సభ వారితోనే కాకుండా యావత్ భారత జాతితో మా పార్టీ, నేను భాగస్వాములమని చెప్పటంలో మాకు ఎలాంటి సందేహంలేదు ఎంతో బాధ్యతగా మనం ఆలోచించవలెను. అంతర్జాతీయ సమస్యైన మన రాష్ట్ర శాసనసభకు ఆలోచించటానికి అవకాశంవచ్చింది చాలా కాలానికి అంతర్జాతీయ సమస్యల పైన మాట్లాడటానికి ఇది అవకాశం కావచ్చును. కాని మనం చాలా బాధ్యతగా ఆలోచించవలసిఉంటుంది. పార్లమెంట్‌లో మన విదేశాంగ మంత్రి, ప్రధాన మంత్రి యీ విషయాన్ని చాలా జాగ్రత్తగానే మాట్లాడారు. మన భారత జాతికి ప్రతిబింబంగా అక్కడ చైనాలో ఉన్నటువంటి మన మిత్రులకు యువకులకు జరిగిన అన్యాయానికి తగిన ప్రతీకారం తీసుకొంటామని-వారి పద్ధతులలోనే వారి భాషలోనే ఈ కర్మకాండ సాగిస్తామని, ఆ పద్ధతులలో మనం ఆలోచించటం చరిత్ర ప్రసిద్ధికెక్కిన మన భారతజాతీయ సంస్కృతికి సాంప్రదాయానికి అనుగుణ్యం కాదు. తప్పకుండా ఓర్పు, ఓపిక ప్రదర్శించాలి. అంతర్జాతీయ సాంప్రదాయాల చరిత్రలో మనం ఇంకొక ఘట్టాన్ని. అధ్యాయాన్ని ప్రారంభించ బోతున్నామంటే దానికి గర్వించాలి. దానికి తొందరపడి మనం ప్రతీకారం చేయటానికి పూనుకోవటానికి వీలులేదు. మిత్రులు తీర్మానం ప్రతిపాదించిన వారుచెప్పారు. సంబంధాలు తెగతెంపులుచేసుకోవాలని, సంబంధాలు తెగతెంపులు చేసుకోవటం అంత సులభమైన పనికాదు. ఇది యావత్ భారత జాతికి, జాతీయ చరిత్రకు, అంతర్జాతీయ ఉద్యమంలో, అంతర్జాతీయ పరిణామంలో చాలా ముఖ్యమైన ఘట్టంగా వచ్చిన పరిస్థితి కాబట్టి, అలాంటి తొందరపాటు నిర్ణయాలకు పోకూడదని పోవద్దని—కేంద్రంలో మంత్రులు ఇచ్చిన సలహాలను నేనుకూడ ఒక విధంగా సమర్థిస్తున్నాను. అట్లాంటి చర్యలకు పూనుకోవటం సరైన పనికాదు. అలాంటి తీర్మానాలు పాస్ చేసుకోవటం మనకు ఉచితమైనదికాదు. కాబట్టి అలాంటి ప్రతీకార చర్యలకుగాని, అలాంటి సంబంధాలు తెగతెంపులు చేసుకోవటం అన్న పద్ధతిన పోవటం అది ఏ పరిస్థితిలోనుకాదు. యుద్ధం జరుగుతున్న రోజుల్లో, పాకిస్తాన్ వాళ్లు లోపలికి వచ్చిన రోజుల్లో కూడ.....

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయాలు గురించి యీ మోషన్‌లో లేదు.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :— లేదుగాని – యీ సభలో ఒక అభిప్రాయం వచ్చింది. అలాంటి యుద్ధం జరుగుతున్న రోజుల్లోకూడ మనదేశం చైనాతోగాని పాకిస్తాన్‌తోగాని సంబంధాలు తెగతెంపులు చేసుకోవటం జరగలేదు. న్యాయంగా భారతీయులుగా మనమందరం భారతదేశంయొక్క సాంప్రదాయాన్ని, సంస్కృతిని ప్రతిబింబింపజేయవలసిన బాధ్యులుగా మనకు వచ్చిన ఆగ్రహాన్ని కోపాన్ని తప్పకుండా ప్రతిబింబింపజేయటం కావలసిందే. దానితో మేముకూడ ఏకీభవిస్తున్నాము. అయితే యీ తీర్మానాన్ని రూపొందించటంలో యీ తీర్మానాన్ని అందరు ఏకగ్రీవంగా ఆమోదించటానికి ఇంకా ఏమైనా ఇంతకంటె మంచి అనుకూలమైన పరిస్థితిలో యీ సభానాయకులు ఇతర ప్రతిపక్షాలనాయకులు చర్చించి ఉండినట్లయితే, ఇప్పటికైనా చర్చించి పెట్టటానికి అంగీకరించినట్లయితే, ఇంకా ఎక్కువగా మా అభిప్రాయాన్ని చెప్పి, సంతృప్తికరమైనటువంటి ఏకగ్రీవమైన తీర్మానాన్ని మనం పాస్ చేసుకొనటానికి మాకు సంతోషంగా ఉంటుంది. నేను జనరల్‌గా ఈ తీర్మానంయొక్క స్పిరిట్‌తో ఏకీభవిస్తున్నాను.

Mr. Speaker :—There is one amendment. They are willing to accept the amendment moved by Sri Prabhakar Rao. "This House strongly condemns, etc." should be deleted.

అందులో అనవసరమైన భాష ఒకటి ఉపయోగించలేదు.

"This House denounces the attitude of the Government of the Peoples Republic of Chaina for perpetrating outrage on the Indian Diplomats in Peking which tantamounts to violation of International Law and Practice and even of civilised code of conduct."

The House may accept this amendment.

(శ్రీ) ఎస్. జగన్నాధం :—అధ్యక్షా, నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను ఈనాడు జరుగుతున్నటువంటి యీ రాక్షసకృత్యం చూస్తుంటే ఇపుడు మనం మానవ ప్రపంచంలో ఉన్నామో, రాక్షస ప్రపంచంలో ఉన్నామో మనకు అర్థం కావటం లేదు. ఈ కృత్యాలు చూస్తుంటే, పూర్వం మనం చదువుకొన్న రాక్షస కృత్యాలు చరిత్ర గుర్తుకు వస్తున్నది. హిరణ్యాక్షిపుడు, హిరణ్యాక్షుడు, రావణాసురుడు—ఏలుబడిలో జరిగిన రాక్షసకృత్యాలు లాంటివి ఇవి అని చెప్పక తప్పదు. ఇన్ని అత్యాచారాలు, అనాచారాలు, క్రూరకృత్యాలు చేస్తున్నప్పటికీ కూడ భారత ప్రభుత్వం ఎందుకు చైనాపై సానుభూతి చూపిస్తున్నదో నాకు అర్థం కావటం లేదు. నాకు ఒక ఉదాహరణ జ్ఞాపకం వస్తున్నది. ఒక ఆయన మందుకు డాక్టర్ దగ్గరకు వెళ్ళాడట. అతనికి ఎందుకో కోపంవచ్చి ఆ డాక్టర్‌ను రెండు లెంపకాయలు వాయించి వెళ్లిపోతుంటే, ప్రక్కన ఉన్న పెద్దమనిషి ఆ డాక్టర్‌తో మీరు ఎందుకు ఊరుకొన్నారు అని అడగితే ఆ డాక్టర్ "రేపు నాదగ్గరకు ఆపరేషన్ చేయించుకోటానికి రాడా, అపుడు అతని పనిపడతాను"

అన్నాడు. అదే పరిస్థితిలో చైనా అహంకారంతో ఇన్ని క్రూరకృత్యాలు, అనాచారాలు, రాక్షసకృత్యాలు చేస్తున్నప్పుడు భారత ప్రభుత్వం ఎందుకు సహించి ఊరుకొంటున్నదో నాకు అర్థం కావటంలేదు. 1962 జనరల్ ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత అక్టోబర్ లో వారు మనపైన దండెత్తివచ్చారు. ఇపుడు మళ్లీ యీనాడు 1967 జనరల్ ఎలక్షన్స్ తర్వాత మొత్తంపైన భారతభూమిపై దండెత్తకపోయినా, ప్రత్యేకంగా యీ దౌత్యఉద్యోగులపైన ఇటువంటి అనాచారాలు చేస్తుంటే, భారత ప్రభుత్వం కళ్లు మూసుకొంటూ, పళ్లు బిగించుకొంటూ కూర్చుంటే, యీ భారత ప్రభుత్వాన్ని ఏమి అనుకోవాలో నాకు అర్థం కావటంలేదు. 1962 కు పూర్వంకూడ—నెహ్రూగారి దృష్టికి తీసుకువస్తే "ఫరవాలేదు; చైనా ఇండియా భాయి, భాయి; మనం ఎంత దగ్గరగా ఉంటే అంత మంచిది; చైనావారు చెడువారు కాదు. చాలా మంచివారు" అని చెబుతూ వచ్చినపుడు—62 లో అటువంటి ప్రమాదం జరిగింది. ఈనాడు 67 లో మళ్ళీ అటువంటి ప్రమాదం జరగబోతున్నది. ఈనాడు మన భారత ప్రభుత్వం యొక్క ఫారెన్ పాలసికూడ ఏమిటో నాకు అర్థం కావటంలేదు. తటస్థ విధానం మేము అవలంబిస్తున్నామని ఇంతవరకు చెబుతూ—యీనాడు పశ్చిమ ఆసియాలో జరిగిన యుద్ధంలో భారత ప్రభుత్వంయొక్క ఫారెన్ పాలసీ ఏమిటని అడుగుతున్నాను. నిజానికి తటస్థవిధానం అవలంబించే ఉద్దేశ్యం అయినట్లయితే, ఇజ్రయిల్‌కు అరబ్ దేశాలకు సంబంధించిన యుద్ధంలో పెద్దపెద్ద రాజ్యాలు—అమెరికా, రష్యాలు కూడ తటస్థవిధానం అవలంబిస్తున్నప్పుడు—భారత ప్రభుత్వం ఏ కారణంచేతనో కాని, (ఇజ్రయిల్ తప్పు చేసింది అంటే—తప్పు చేసిందో లేదో తెలియదుగాని) యీ అరబ్ దేశాలను వెనుకవేసుకొస్తూ, సమర్థించడానికి కారణం మనకు అర్థం కావటంలేదు. తటస్థ విధానమని ఒకప్రక్క చెప్పుకొంటూ, అరబ్ రాజ్యాలను యీవిధంగా ఇజ్రాయిల్‌పైన దండెత్తటానికి సమర్థించటానికి ప్రయత్నం చేయటంలో యీ భారత ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యం ఏమిటో అర్థం కావటంలేదు. నిజానికి అరబ్ దేశాలది తప్పు అని చెప్పాలి తప్పు అని చెప్పటానికి సాహసం లేనప్పుడు నోరు మూసుకొని ఉండవలసిన అవసరం ఉన్నదేమోనని అనుకొంటున్నాను. కాని యీవిధంగా తటస్థ విధానం.....

Mr. Speaker :— We are not discussing the foreign policy of the Central Government. Please go to the next point.

శ్రీ ఎస్. జగన్నాధం :—మనం ఎంతవరకు జాగ్రదావస్థలో ఉన్నాము? ఈనాడు చైనా చేస్తున్నటువంటి దౌర్జన్యాన్ని గురించి మనం చర్చిస్తున్నప్పుడు—మనం జాగ్రదావస్థలో ఎంతవరకు ఉన్నాము, చైనాతో మనం ఎంతవరకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాము—అన్నది ఆలోచించాలి. ఈ రఘునాథ్, విజయ్‌లపైన చైనీయుల కిరాతకృత్యం—అని ఆంధ్రపత్రికలో వేసినది చూస్తుంటే—రాక్షసులు సాధువులపై జరిపిన దౌర్జన్యాలకంటె ఘోరంగా అనాచారాలు, అకృత్యాలు క్రూరకృత్యాలు యీనాడు చైనీయులు చేస్తున్నారని తలంచక తప్పదని మనవి చేస్తున్నాను. మన దౌత్య ఉద్యోగులు అక్కడ ఉన్నారు. మన

embassy అక్కడ ఉన్నది. అక్కడ ఏదో వారు అరాజకం జరుపుతున్నారు అంటే కొంత అర్థం ఉన్నదిగాని మన భారతదేశంలో ఢిల్లీలోకూడ వారి దౌత్య ఉద్యోగులు మనపైన జరిపిన అకృత్యాలను చూస్తూ భారత ప్రభుత్వం ఈవిధంగా ఊరుకుంటే మనకు వీరత్వం ఏమైన ఉన్నదా అని అడుగుతున్నాను. ఇక్కడ మనం కండ్లారా చూస్తున్నాము. అక్కడ ఏది జరుగుతున్నదో మనం చూడలేదు. అక్కడ వచ్చినవారు ఒకరో ఇద్దరో చెపుతున్నారు. ఇక్కడ ఢిల్లీలో జరుగుతున్నటువంటి ఈ అకృత్యాలను, పోలీసు కాన్‌స్టేబుల్సును దౌర్జన్యంగా కొట్టిన సంగతిని, చైనావారు ఏదో దెబ్బలుతిని హాస్పటల్‌లో పడితే వారు చూడడానికి పోయి కెమెరాతో ఫొటో తీయడానికి హాస్పటల్‌లో దౌర్జన్యం చేయడానికి సిద్ధపడేటప్పుడు మన ఉద్యోగస్థులు, పోలీసువారు చూస్తూ ఊరుకుంటే ఏమి అనాలో అర్థం కావడములేదు. చైనాకు ఈ సానుభూతి చూపించవలసిన అవసరం ఏమి ఉన్నది. మన ఇంటికైన వచ్చి కొట్టినప్పటికీకూడ మనం నోరు మూసుకొని కూర్చుంటే, ప్రభుత్వ విధానం ఏవిధంగా అర్థం చేసుకోవాలో నాకు తెలియడం లేదు.

మిస్టర్ స్పీకర్ :— తొందరపడి యేదీ మనము చేయకుండా.....

శ్రీ ఎస్. జగన్నాధం :— తొందరపడి ఏదీ చేయకుండా అంటే—1962 నుంచి మనం అనుభవిస్తున్నాము. ఈ నాడు ఏదో కాకతాళీయంగా వచ్చిన విషయంకాదు. 1962 నుంచి మనం అనుభవిస్తున్నాము. ఎప్పటిప్పుడు మనం పత్రికలలో చూస్తూనే ఉన్నాము. ఏదో విధంగా పూర్తిగా close అయిపోయిందా అంటే close కాలేదు. ఏదో పద్ధతిలో అరాజకాలు జరుగుతూనే ఉన్నాయి. War continue అవుతుంది అనే చెప్పుకోవాలి. Emergency కూడ ఎత్తేయకుండా ఈ నాడుకూడ ఉన్నది అంటే ఈ విధంగా వారు అత్యాచారాలుచేస్తూ ఉండబట్టే. మనం destroy చేయడానికి తగిన ప్రయత్నం కాకుండా యింకా సానుభూతి చూపించాలి, స్నేహం యింకా పెంపొందించుకోవాలి అని అనడం నాకు సబబుగా కన్పించడం లేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. రత్న సభాపతి :— అధ్యక్షా, నేను resolution కు ఒక సవరణ యిచ్చాను. మీరు చదివి వినిపించారు. ఈ సభలో విజ్ఞానవంతులు అనుభవజ్ఞులు, అంతర్జాతీయ రాజకీయ విషయాలలో గొప్ప పరిచయం కలిగిన వ్యక్తులు ఉన్నప్పుడు నేను యిలాంటి amendment యివ్వడం సాహసం అనుకుంటున్నాను. రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఈ రోజు అంతర్జాతీయ రంగంలో జరుగుతున్న విషయాలన్నీ మనకు తెలుసు చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా యింత అవమానకరమైన విషయం జరిగిందని తెలియదు. ఆ తరువాత ఈ సంఘటన గురించి పెద్ద పెద్ద నాయకులు, రాజగోపాలచారిగారు, జయప్రకాశ్ నారాయణగారు, డాక్టర్. లోహియాగారు చెప్పిన అభిప్రాయాలుకూడ వింటున్నాము. మనం ఏమి మాట్లాడినప్పటికి ఏమి తీర్మానం చేసినప్పటికి బాధ్యతాయుతంగా ఉండవలెనని తెలిపిచ్చారు. నేను కేవలం నా సవరణకు మాత్రమే పరిమితం చేసుకుంటున్నాను.

సవరణలో ఏ విధమైన బాధ్యతా రహితము లేదని మీకు మనవి చేసుకుంటున్నాను. చైనాకు భారత దేశానికి జరిగినటువంటి సంబంధాలు 1962 నుంచి మనకు తెలుసు. ప్రతి సందర్భంలోను, ప్రతి occasion మీద మనపట్ల చైనా చూపిస్తున్న వైఖరి కూడ మనకు తెలుసు. భాషలో అయితే ఏమి, కార్యాచరణలో అయితే ఏమి ఎంత అవమానకరంగా, ఎంత నీచంగా చూస్తున్న విషయంకూడ తెలుసు. ప్రతి సమయంలోకూడ సంబంధాలు తెగతెంచుకోవాలి. లేదా కార్యాచరణకు పూనుకోవాలి అనే ఉపన్యాసాలు, అభిప్రాయాలు దేశంలో చెపుతున్నారు. దానికి ప్రతీకారంగా బాధ్యతాయుతమైన వ్యవహారంగా నడుచుకోవాలనికూడ చెపుతున్నారు బాధ్యతాయుతం అనేది వాళ్ళు మనలను అవమానించడం, మనం అవమాన పడడం అనేది సాంప్రదాయంగా చేయాలా అనే ప్రశ్న ఈ రోజు చాల మందిని బాధిస్తున్నది. దీనిని గురించి యింకొక విషయంకూడ ఉన్నది. ఈ దౌత్య సంబంధాలు ఉన్నంత మాత్రాన మనం చేయగలిగింది ఏమిటి కాకపోతే మనకు చెప్పింది ఏమిటంటే — చైనాలో ఉన్న విషయాలుగాని, చైనాకు మనకు ఉన్న సంబంధాలుగాని ఈ దౌత్య సంబంధాలపైన ఆధారపడి ఉంటుంది అంటున్నారు. ఈ రోజు చైనాకు అమెరికాకు ఆలాంటి సంబంధాలు లేవు. కాని ఆ సంబంధాలు ఉన్నటువంటి మనం ఆ దేశంలో ఉన్న వ్యవహారములగురించి తెలుసుకున్నదానికంటె ఆ దేశం గురించి అమెరికా దేశం, ప్రభుత్వం తెలుసుకున్న విషయాలు ఎక్కువగా ఉన్నాయి. ఉదాహరణకు చెపుతున్నాను. చైనా మన దేశంపైన దాడిచేసినప్పుడు మనకంటె ముందు అమెరికా దేశానికి తెలిసినాయి. ఇంగ్లండు దేశానికి తెలిసినాయి. ఇది ఒక నిదర్శనం, అదేకాదు. మనకు తెలియచేసినటువంటి కారణాలు అది ఏమిటంటే-సంబంధాలు ఉన్నందువల్ల ఏరోజున అయినా యిదివరకు, పురాతనంగా చరిత్రలో మనకు వాళ్ళకు ఉన్న సంబంధాలు మళ్ళీ రావచ్చును. స్నేహభావాలు రాపెచ్చును కనుక ఈ సంబంధాలు ఉండాలి అంటున్నారు కాని 1962 వ సంవత్సరం నుంచి యింతవరకు జరిగిన చరిత్రలో ఆ భావానికి కావలసిన, ఆ support కు కావలసిన సిదర్శనం నాకు ఏమి కనిపించడం లేదు. పోతే ఈ ప్రశ్న ఆలోచన చేసినప్పుడు యింకో కారణం కూడ కనిపిస్తున్నది. ఈ రోజు కమ్యూనిజం అనే సిద్ధాంతానికి, National Character of Chinaకు ప్రత్యేకత కనిపిస్తుంది. చైనా కమ్యూనిస్టు దేశం కావచ్చు కాని ఒకప్పుడు ఈ సిద్ధాంతానికి ఉన్న ప్రాముఖ్యత ఈ రోజు ఉన్నదా? ఈ రోజు చైనా కమ్యునిజాన్ని అమలరిస్తూ ఉన్నదా? లేక కేవలం ఆసియాదేశంలో ప్రాతిపదిక కోసం, అధికారం కోసం అందరిని బానిసలు చేసుకోడానికి ప్రవర్తిస్తోందని ఆలోచన చేయవలసియున్నది. ఈ జిప్టునుంచి ఇండోనేషియా వరకు ఉన్నటువంటి ప్రతి రాజ్యము చూడండి. ప్రాముఖ్యతగా ప్రజాస్వామిక వ్యవస్థ ఉండేది ఒక్క భారత దేశంలో నేనని మీకు మనవి చేస్తున్నాను అందువల్ల చైనా దేశానికి కడుపుమంట కళ్ళు కుట్టడం జరుగుతోంది. ఈ ప్రజాస్వామిక వ్యవస్థను complete గా రూపొందించినంతవరకు వాళ్ళు నిద్రపోతారని నాకు అర్థం కాలేదు. ఆ అభిప్రాయం కూడ కలుగుతోంది. కనుక యిలాంటి వన్నీ ఆలోచన చేస్తున్నారు. ఈ పరిస్థితులలో మనదేశం

వాళ్ళతో దౌత్య సంబంధాలు ఉన్నందువల్ల మనకు ఎలాంటి లాభం లేకపోగా యింకొకటి జరుగుతున్నది. వాళ్ళ సంఘం మన దేశంలో ఉన్నది. వాళ్ళ పరిస్థితులు చూడండి. వాళ్ళ వ్యవస్థ చూడండి మన సంఘాలుగాని, మన సంబంధాలు గాని మన వ్యక్తులుగాని అక్కడ ఏవిధంగా ప్రవర్తించగలరు. మన ఉద్దేశ్యాలను ఏవిధంగా నెరవేర్చగలరు? అక్కడ నుంచి మన సమాచారాలను లేక మన సంబంధాలను మంచికి తీసుకురావడానికి ఎంతవరకు ఉపయోగపడుతున్నారు? వాళ్ళ సంఘాలు మన దేశంలో ఉన్నాయి. వాళ్ళ సంఘాలు చేసే కార్యక్రమాలను ఆలోచన చేయాలని మీకు మనవి చేసుకుంటున్నాను. చరిత్రంతా ఒక్కతడవచూడండి. భారతదేశ చరిత్ర చూడండి. అలెగ్జాండరు కాలం నుంచి మన దేశంలో స్వతంత్రం పోవడం, తరువాత గజనీ కాలంలో స్వతంత్రం పోవడం, ఘోరి కాలంలో స్వతంత్రం పోవడం, బ్రిటిష్ కాలంలో స్వతంత్రం పోవడం ఈ విధంగా మనం స్వతంత్ర కోల్పోవడమే మన చరిత్ర గాని ఎప్పుడూ కూడ స్వతంత్రం సంపాదించుకొని స్వతహాగా బ్రతికిన రోజులు లేవు. కాని యిందులో కూడ యింకొక పరమార్థం ఉన్నది మనం ఎప్పుడు స్వతంత్రం పొగొట్టుకున్నా గాని మన బలహీనత వల్లకాదు మనలో శక్తిలేకుండా పోగొట్టుకోలేదు. మన దేశంలో ఉన్న మిత్రులు యితర దేశస్థులపై కావలసిన మిత్రులు అగుటవల్ల పోగొట్టు కుంటున్నాము. మనదేశాన్ని betray చేసినందువల్ల పోగొట్టు కుంటున్నాము. మన దేశంలో ఉన్న ఈ గూఢ చారులవల్లనే పోగొట్టుకుంటున్నామని మీకు మనవి చేస్తున్నాను, ఈ రోజు ఈ సంఘాలు, ఈ సంబంధాలు చైనాకు అలాంటి వనికి, అలాంటి కార్యక్రమానికి ఉపయోగపడుతున్నాయని భయము వేస్తున్నది. కాదని మిత్రులు చెపితే నేను సంతోషిస్తాను. ఈ రోజు యింకో వార్త కూడ మీకు మనవి చేస్తున్నాను. కావలసినటువంటి investigations చేశారు. పరిశోధనలు చేశారు. ఇతర దేశ దౌత్య సంబంధాలు, సంఘాలు ఈ దేశంలో ఎంతెంత డబ్బులు ఖర్చు పెడుతున్నాయి, ఏవిధంగా ఖర్చు పెడుతున్నది, ఇప్పుడు మన పార్లమెంటులో, రాజ్య సభలో చర్చ జరుగుతూ ఉంటే చూస్తున్నాము. ఈ సంఘాలు ఆ విధంగా foreign currency ని తీసుకు వచ్చి, మన currency ని మళ్ళీ అచ్చు ఒత్తించి, మన ఆర్థిక విధానాన్ని collapse అయ్యేటట్లు చేసి వాళ్ళు వాళ్ళకు కావలసిన వ్యవహారాలు, కార్యక్రమాలు, వాళ్ళ రాజకీయ తృష్ణను, వాళ్ళ రాజకీయ అధికారాన్ని ప్రచారం చేసుకోడానికి ఉపయోగ పడుతుందేమో అంతకు మినహా వేమి ఉపయోగ పడదనే ఉద్దేశ్యంతో నేను అసలు resolutionకు సవరణ చేశాను, సానుభూతితో తమరు, ఈ సభ చారందరిని దీనిని చూడమని కోరుతున్నాను. దీనిలో యింక వేరే కారణాలు ఏమి లేవు. దేశ స్వాతంత్ర్యానికి, దేశ ప్రతిపత్తికి ఈ రోజు భంగం కలిగేటట్లు యున్నది. ఒక ప్రక్క పాకిస్తాన్, ఒక ప్రక్క చైనా యింక ఎన్నో రకాల ఆలోచనలు ఉన్నటువంటి దేశాలు ఉన్నాయి. మనకు మిత్రులు అనేవారు ఈ ప్రపంచంలో కనిపించడం లేదు. అందరు శత్రువులే. అవకాశం వచ్చినప్పుడు ఉపయోగించుకోడానికి మటుకు మనం ఉపయోగపడుతున్నాము. ఇట్లాంటి సంబంధాలు 1962 నుంచి యింతవరకు

బాధ్యతాయుతంగానే మనం ఆలోచన చేస్తున్నాము. బాధ్యతారహితంగా ఎప్పుడూ ఆలోచన చేయలేదు, ఏరోజు ఏ అవకాశం వచ్చినప్పటికీ అవమాన పడడానికి సిద్ధంగా ఉన్నాము, insult తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము, humiliation తెచ్చి యివ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అందువల్ల ఈ సంఘాలు, ఈ సంబంధాలు ఉండవలసిన అవసరం ఉన్నదా అని పునరాలోచన చేసి ప్రభుత్వం వారు, అన్ని పక్షాలవారు ఈ సవరణను అంగీకరించి దీనికి ఒక అంత్యం తీసుకు వస్తారని నేను మిమ్ములను కోరుతున్నాను.

డాక్టర్. టి. ఎస్. మూర్తి :— అధ్యక్షా, పది రోజుల నుంచి చైనాలో జరుగుతున్న పైశాచిక తాండవం చూస్తుంటే కొంత ఆగ్రహంతో పాటు, కొంత విచారం కూడ కలుగుతోంది. మొట్టమొదట చౌఎన్‌లై మన దేశానికి వచ్చినప్పుడు చైనా ఇండియా భాయిభాయి అని ప్రజలందరూ కేకలు వేసిన రోజులు తలచుకుంటే, ఆ తరువాత నెహ్రూ చౌఎన్‌లై ఇద్దరూ కలిసి కో ఎగ్జిస్టెన్స్ సిద్ధాంతాన్ని ప్రవచించి, ప్రపంచానికి అందజేయడం కోసం ప్రయత్నించిన రోజులు తలచుకుంటే చౌ ఎన్ లైను చంపి పెట్టుకొని ఊరుపేరు లేని వ్యక్తిని బాండుగ్ మహా సభలో మొట్టమొదట నెహ్రూ ప్రపంచానికి పరిచయం చేసిన రోజులు తలచుకుంటే యీనాడు చైనాలో ఇటువంటి దౌర్భాగ్యస్థితి ఎందుకు కలిగిందా అనే ఆలోచన మనసులో కదులుతూ వుంటుంది. ప్రస్తుతం ఆధునిక ప్రపంచంలో వున్నామా లేక పురాణయుగంలో వున్నామా అనే అనుమానం కలుగుతోంది. కల్చరల్ రివల్యూషన్ అంటే—కల్చర్ అనే మాటకు అర్థం ఏమిటి? కట్టడమా, కొట్టడమా, ఉమ్మడమా—ఇవేనా ఆధునిక సంస్కృతి? వారి కన్‌ఫూషియస్ ఎక్కడకు పోయాడు? ఆ నీతులన్నీ చచ్చిపోయాయా? ఈనాడు మావాసిటంగ్, మావాసిటంగ్, మావాసిటంగ్ అనే కేకలు తప్ప ఇంకొకటేమీ కనుపించడంలేదు. ఎప్పుడో హిరణ్యకశపుని గురించి—దేవుడులేడు, హిరణ్యకశపుడు హిరణ్యకశపుడు అని పాఠాలు చెప్పిన పద్ధతిలో యీనాడు మావాసిటంగ్, మావాసిటంగ్ అని రాబోట్స్ మాదిరిగా కేకలు వేస్తూ వీధులలో తిరిగే టట్లుగా మనుషులను తయారుచేసే పరిస్థితి ఎందుకు వచ్చిందనే విచారం అప్పుడప్పుడు కలుగుతూ వుంటుంది. 70 కోట్ల మంది చైనీయులు, 40 కోట్ల మంది భారతీయులు కలిసి దాదాపు 150-200 కోట్ల మంది కలిస్తే కలోనియలిజమును రాబోయే నియో కలోనియలిజమును రెంటినీకూడ తట్టుకోడానికి తగిన స్థోమత ఏర్పడుతుందని కన్న కలలన్నీ యీనాడు వమ్ము చేయడానికి మావాసిటంగ్ ఎందుకు తలచుకున్నాడు అని విచారం కలుగుతోంది. అంత మాత్రం చేత మనం తొందరపడవలసిన పని లేదని మాత్రం మనవి చేస్తున్నాను. ప్రతీకార చర్య తీసుకోవడం చాల ధైర్యంతో కూడుకున్న విషయంకాదు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అని ఎవరో చెప్పినట్లు తిరిగి కొట్టడం తేలికే. కాని, నిగ్రహంతో ఓర్చుకొని దాని పర్యవసానం ఏమిటని ఆలోచించుకొని వెనుకటి రోజులు మళ్లా పునరుద్ధరించే వాతావరణం ఏర్పడుతుందా అని చూడాలి, ఈ మావాసిటంగ్ లేపో, ఎల్లుండో చచ్చిపోదా, లేబ్రొద్దున్న ప్రజలే తిరగబడి యికనిని చంపేయ

కూడదా, చైనాలో ఎప్పుడూ ఇదే పరిస్థితి వుంటుందా? ఇవన్నీ ఆలోచించుకోవాలి. భారత ప్రభుత్వంకూడ అందుచేతనే ఓపిగ్ పట్టుతోందని అనుకుంటున్నాను నేను, అందువల్లనే దౌత్యకార్యాలయాలు ఇంతవరకు ఖాళీ చేయకుండా అట్లే పెట్టారు ఇప్పటికీ అనుకుంటాను. చైనా ప్రజలందరూ—వారి భావాలు ఏమిటి, వారంతా మావోసిటుంగ్ చెప్పినట్లే చేస్తున్నారా లేదా అతే వారిలో కూడ వేరే భావాలు వున్నాయా అనేది అంతర్జాతీయంగా తెలుసుకోడానికి, రాయబారులనుపయోగించి అంతర్జాతీయంగా జరుగుతున్న విషయాలు తెలుసుకోడానికి ప్రయత్నించారు, అయితే, ఇట్టి అవమానం మన ఒక్కరికే జరగలేదు. అనేక దేశాలకు జరిగింది, మనకంటె బలవంతులం అనుకున్న దేశాలకూడ యిట్లా జరిగింది. అయినప్పటికీ వారు ఓర్చుకోడానికి కారణం ఇదే, నాకు తెలిసినంతవరకు, ఎవరో పిచ్చివాడు తాత్కాలికంగా అక్కడి ప్రజలను పరిపాలిస్తుంటే ఆ పిచ్చివానికోసం అక్కడి ప్రజతో తెగతెంపులు చేసుకోవడం భావ్యమా అని ఓర్పుతో వుంటారు అదే ఉద్దేశంతోనే మన భారత ప్రభుత్వం కూడ యిట్లా చేస్తోందనుకుంటాను, ఈ రిజల్యూషను ఉద్దేశం ఏమంటె—భారత ప్రజలంతా భారత ప్రభుత్వం వెనుకవున్నాము, ప్రభుత్వానికి అండగా వున్నాము, ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా మేమంతా ప్రభుత్వంతో వున్నాము, భారత దేశానికి ఏ అవమానం వచ్చినప్పటికీ మీరు తీసుకునే చర్యలలో మేమంతా ఒక్కతాటిమీద నిలబడతాము అని చెప్పడానికి, వారికి తగిన ప్రోత్సాహం, ఉత్సాహం ఇవ్వడానికే యీ రిజల్యూషను పాస్ చేస్తున్నామని అనుకుంటున్నాను మనం పెద్ద ప్రతీకారచర్యలు తీసుకుంటే బ్రహ్మాండం అవుతుందని గాదు 1962 లో జరిగినట్లు ప్రమత్తతతో వుండకుండా ఇంటెలిజన్స్ రిపోర్ట్సుమీద ఆధారపడి—ఇప్పుడు జాగ్రత్తగానేవున్నా, ఇంకా జాగ్రత్తగా వుండి ఎంచుచేతనంటే అక్కడ పిచ్చివానిచేతిలో రాతువుంది, అది ఎటు పడుతుందో తెలియదు. మావోసిటుంగ్ తిరిగి తన కష్టాలనుంచితప్పించుకోడానికి ఇండియా మీద పడితే పడవచ్చు తగిన జాగ్రత వహిస్తూ వారు ఓపిక పట్టినందుకు మనముంతా ప్రశంసలు యివ్వవలసిందే, ఈ తీర్మానం ఉద్దేశంతో నేను పూర్తిగా ఏకీభవిస్తూ, దీనిని పూర్తిగా బలపరుస్తున్నాను.

(శ్రీ) ఎ. మాధవరావు :— అధ్యక్షా, జనసంఘానికి సంబంధించినంత వరకు ఇందులో విచిత్రం ఏమీలేదు, ఇటువంటి చర్య ఒకటి వస్తుందని మేము పంచశీల వచ్చిన సమయంలోనే చెప్పాము పంచశీల వచ్చిన తరువాత టిబెటును చైనా కబళించినప్పుడు—బఫర్ స్టేటుగా వున్నదానిని కబళించినప్పుడు మేము చెప్పాము. ఆనాడు మామాటు వినేవారు కనిపించలేదు. అయితే, ఆధ్యాత్మిక సిద్ధాంత, పంచశీల సిద్ధాంతమును అమలు పెట్టిన తరువాత 1962 వ సం. లో చైనా మన మీద దండెత్తినప్పుడు మేము మొట్ట మొదట పార్లమెంటులో చెప్పాము. ఇప్పుడు మళ్లా చెప్పబోతున్నాము యు. పి ఛాండ్రులో మొన్న ఒక మంత్రి గారు పర్యటన చేసినపుడు పది మైళ్ల దూరంలోనే చైనావారు వున్నారని చెప్పాము. ఈనాడు జరిగిన సంఘటనను మేము మామూలు దృష్టితో చూడడం లేదు,

చైనాకు సంబంధించి నంతవరకు ఏలాంటి సంబంధబాంధవ్యాలు, శత్రుసామర్థ్యాలు లేనిదే యు. పి. కి పదిమైళ్ల దూరంలోకి వచ్చి వుంటారు? ఈనాడు హిందూదేశం మీద ఇటువంటి చర్యకు వారు పూనుకున్నారంటే వారికెంత బలం వుండాలి? దానిని మాత్రం మనం మనసుకు తెచ్చుకోవాలి ప్రతీకారం చెయ్యాలంటే మనం ఏదంగా చెయ్యాలి? ఇప్పుడు చైనాలో వారు చేసిన దానికి కారణం ఒకటే మన భారతదేశాన్ని అగౌరవపరచడమే వారి దృష్టి కాగితాల మీద ప్రొటెస్టులు పంపించినా వారు లెక్క చేయలేదు. ప్రతికారానికి—ప్రతికారం చేసి తీరవలసిందే. నప్పదు. భారతీయ సంస్కృతి అని రాజేశ్వరరావుగారు మాట్లాడారు. భారతీయ సంస్కృతి అనే దానికి ఒకటే అర్థం. ఎవరైతే సక్రమంగా, సవ్యంగా ఏ భాషలో అర్థం చేసుకోలేకపోతారో అర్థం అయ్యేటట్లు వారికి ఆ భాషలో చెప్పి తీరాలి. నేను ఇంత గట్టిగా ఎందుకు చెబుతున్నానంటే—చైనావారు మనలను అర్థం చేసుకునేది ఒక్కటే—అది ఏమంటే సామరస్యభావంతో, ఆధ్యాత్మిక చింతతో వున్న భారతదేశం వారికి పిరత్వం వుండమని. 1962 లో ముందుకు కొంతవరకు పోయాము, 1967 లో ఇంక కొంత ముందుకు పోతాము, తరువాత ఇంకా ముందుకు పోతాము అనే దృష్టిలో వున్నారు వారు, అమెరికావారు పాకిస్తానును సపోర్టు చేస్తున్నారు, రష్యావారు కూడ పాకిస్తానును సపోర్టు చేస్తున్నారు. ఈనాడు ఉత్తర భాగంలో ఉయవ్యాధి వున్నట్లు దేశంలో అంతాయూడ ఉయవ్యాధి వుంది, లంగ్స్ చెడిపోయినట్లు—యీ దేశాన్ని ఒక మనిషి స్వరూపంలో చూస్తే—మనిషి చనిపోవలసిన పరిస్థితి—దేశమంతా పోయే పరిస్థితి ఏస్తుంది అనే భయంతో చెబుతున్నాను. ఈ పరిస్థితులను గురించి మనం సెంట్రలు గవర్నమెంటు దృష్టికి తేవాలి. మన అసెంబ్లీ వారి దృక్పథం వారికి చెప్పవలసివుంటుంది. లేపోతే మాపై చైనావారు మన మీదకు వస్తారనే భయభ్రాంతులతో వున్నా ధైర్యంతో వుండాలి. సిద్ధాంతరీత్యా మా పార్టీ మొదటి నుంచీ పార్లమెంటులోను, బయటకూడ గగ్గోలు పెట్టుతున్నది. ఇది మా పార్టీ దృష్టి.

Smt J. Eswari Bai :—Mr. Speaker Sir, I am very grateful to you for admitting my motion for discussing the solmen issue before the Nation, that is the prestige and honour of our officials in the Indian Embassy in Peking is at stake. Nay, the prestige and dignity of the entire nation is at stake at the hands of the Chinese hooligans. Even now our Embassy is besieged by thousands of Red Guards and the lives of our nationals in the Indian Embassy at Peking are in grave danger. Even food is not being allowed to reach our nationals in the Embassy. They are almost starving and if this seige continues they all will lose their lives. Compare the human treatment which we have given to the Chinese Embassy officials injured in New Delhi on 16th June 1967. Out of the seven injured four of them have been discharged and three on road to recovery. They are put in a special ward with special doctors to give them special treatment for the speedy recovery, whereas the Chinese, the followers of the Great Budha are behaving in the most

inhuman and devilish pattern. It is high time that India asserts herself to mantain international dignity and honour. Chinese are not used to the Budhist or Gandhian way of life. Therefore, if you want to teach a lesson to the Chinese, we have to give up our weakened and backboneless policy of appeasement which resulted in the partition of our country and undermining the national union and integrity of the country.

I am very sorry to express my dissatisfaction at the statement made by our External Affairs Minister, Shri M. C. Chagla in the Parliament that we should not take any precipatate action against the Chinese in a mood of anger. Which nation with a small sense of prestige will tolerate the behaviour of the Chinese to our nationals in China ? The treatment meted out to Raghunath and Vijai are unparallel and blood curling international diplomacy. His revelations at his Press Conference addressed in Delhi on Sunday should make every Indian to rise in protest against the un-becoming and indecent behaviour of the Chinese. His treatment at Peking air-port, Shanghai, Hang Chu and Canton are not symbolic of a civilized Nation but are reminiscent of uncivilized and uncultured race. The Chinese are descending to sub-human level as in the past. When the Chinese were in the Dark Ages we sent our Budha to redeem them. Of all nations, India alone can redeem the Chinese from their impending doom. At that time in the past, Chinese required Budha for their salvation and now the Chinese require the fist to redeem. They will not be suppressed by shouting of mere pious slogans of peace and brother-hood.

The incidents in Peking are symptomatic of the evil designs of the Chinese launching their second attack on India. India should now rise in all its vigour and expose China on diplomatic and Military front. The first step should be to attack the Chinese on diplomatic front, i. e., to severe the diplomatic relations with the Chinese forthwith. In the past, they fought an undeclared war and even then we had not severed our connections with them. They never observed the Mac Mohan Line after the cease-fire. Since October 1962 they have been attacking us on the radio round the clock, yet we have not severed our relations with them. Even during the recent Indo-Pak war they openly helped the Pakisthanis yet we have not severed our connections with them. We should know to-day, they have become a Nuclear Power. We know that due to the grace and help of Russia, the Chinese are what they are to-day, yet they have dishonoured the Russians. Russians were very shrewd people that they have withdrawn almost all the nationals except a few Embassy staff before shameful insults were heaped upon them, whereas we have been tolerating insults after insults from 1962 with impunity. What for we have been tolerating these insults and shame, no one is able to underssand.

It is high time that we retaliate and break off diplomatic relations with them. We must make arrangements to withdraw all our nationals immediately from China through the efforts of friendly countries. Otherwise, there is every possibility of we losing our

nationals. Lastly, I plead that let this entire House irrespective of their Party affiliations unanimously pass a very strongly-worded protest resolution against the behaviour of the Chinese Government with our officials. Let there be no discordant note from any section of this House regarding the resolution before the House.

శ్రీ సి. హెచ్. రామచంద్రారెడ్డి: —అధ్యక్షా. ఈ తీర్మానంపై మాట్లాడే ముందు మీ చూపు ఇప్పటికైనా మావైపు పడినందుకు thanks చెప్పాలి అనుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్:— పార్టీలలో ఒక్కొక్కరికి అవకాశం యిచ్చిన తరువాత మిత్రులను పిలుస్తాను అని చెప్పాను. మీ చూపు ఇప్పటికైనా మావైపు పడిందని చెప్పడం— there is no point in it. చూపు ముందుగానే మీపై పడింది.

శ్రీ సి.హెచ్. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, సభ్యులందరు చైనా కమ్యూనిస్టులు, మన దౌత్యోద్యోగులపై చేసిన ఘాతుకాలగురించి ఎవరంగా మాట్లాడారు. మరల మాట్లాడాలంటే చర్వితచర్వణం అవుతుంది. చైనా కమ్యూనిస్టులపై శాచిక కృత్యాల గురించి వారి behave చేసిన ఆటవిక ప్రవృత్తి గురించి సభ్యులు వివరంగా మాట్లాడారు. కొన్ని విషయాలు మాత్రం నేను తెలియ జేస్తాను. రత్న సభాపతి గారు చైనాతో diplomatic relations తెగ తెంపులు చేసుకోవాలని మాట్లాడారు. ఒక అమెండుమెంటును కూడా ప్రతిపాదించారు. వారి amendment spirit తో నేను ఏకీభవిస్తున్నాను. కాని నేను మనవి చేసేది ఏమిటంటే—ఈ తీర్మానాన్ని యథాతథంగా ఆమోదించి పంపితే బాగుంటుంది. Diplomatic relations cease చేయడం పైస్థాయిలో ఆలోచించవలసిన విషయం. కేంద్ర ప్రభుత్వం చేయవలసిన విషయం. ఏంతో జాగ్రత్తగా నిర్ణయం చేసుకోవాలి కనుక దానివల్ల వచ్చే సాధక బాధకాలు ఏమో ఈ స్థాయిలో ఇక్కడ కూర్చుని సులభంగా అర్థం చేసుకోలేక పోవచ్చును కనుక ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి వదలి పెడితే బాగుంటుందని రత్నసభాపతి గారికి మనవి చేస్తూ వారి అమెండుమెంటును withdraw చేసుకుని ఈ తీర్మానం యథాతథంగా ఆమోదించడానికి అవకాశం కల్పిస్తారని కోరుతున్నాను. ఛాగ్లా గారు మాట్లాడుతూ— "We will have an eye or a window in China". అన్నారు. మనం diplomatic relations సభ్యత కలిగిన దేశాలతోను cultured outlook కలిగిన దేశాలతోను పెట్టుకుంటే బాగుంటుంది కాని వాటితో నమ్మకం లేని చైనావంటి దేశాలతో పెట్టుకుంటే ప్రయోజనం ఏమిటో నాకు అర్థం కాదు. Diplomatic relations పై చైనా వారికి మంగోలియా వారికి ఉండే అభిప్రాయాలు ఎటువంటి వంటే—Diplomatic immunity is a remnant of bourgeois institution and the country carrying out revolution does not recognise bourgeois norms.

ఆ ప్రకారంగా డిప్లమాటిక్ రిలేషన్స్ గురించి యిటువంటి చులకన అభిప్రాయం ఉండే చైనాతో డిప్లమాటిక్ రిలేషన్స్ పెట్టుకుని సాధించుకున్నది

యేమీ లేదు. ఒరిగి పోయేది యేమీ లేదు. చైనా కాలు దువ్వి, ప్రొవోకు చేసి యెందుకు చేస్తున్నదంటే దాని అంతర్యం 62 మాదిరి కవ్వించి యుద్ధానికి దారి తీసే చర్యలకు దారి తీస్తున్నది. మన ప్రభుత్వం అతి జాగరూకతతో నుండి చైనా యేజంట్లను, అనుయాయులపై గట్టి నిఘాగా ఉండి, దేశం కొరకు యీ రోజు నుంచి సరియైన పునాది వేసుకొని గట్టిగా పాటు పడవలసిన అవసరముందని, సభ్యులందరూ యీ రిజల్యూషనును యథాతథంగా అమోదించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకర రావు:— అధ్యక్షా, ఈ సమస్యమీద హిందూదేశంలో ఉన్న ప్రతి వ్యక్తి కూడా యేకీభవిస్తాడు. అతడు యేపార్టీకి చెందినా సరే. కాని దానిని యెక్స్‌ప్రెస్సు చేసేటప్పుడు మాత్రం ఒక్కొక్కరు ఒక్కొక్క విధముగా యెక్స్‌ప్రెస్సు చేయవచ్చును. ఒక మనిషి మీద అత్యాచారం చేస్తే ఒకడు వెంబడే తిరగబడి కొడతాడు. ఒకడు తిడతాడు. ఒకడు నవ్వుకుంటూ ప్రక్కకు పోతాడు. ఒకడు వానికర్మం వాడిది అంటాడు. అనేక మనుష్యులు రియాక్షన్సు ఉంటాయి. అలా ఉన్నం తమాత్రాన కొట్టినటువంటి వానియొక్క దెబ్బ మనస్సులో తగుల లేదని అనుకోనక్కర లేదు. అలాగే ఈ విషయంలో ఆవేశపూర్వకంగా మాట్లాడినా, ఆవేశం లేకుండా మాట్లాడినా చైనాలో జరిగినటువంటి దుస్సంఘటన అందరూ కూడా ప్రతిఘటిస్తారనే విషయంలో యే మాత్రం సందేహం లేదు. కాని బాధ్యతాయుతంగా ఒక అసెంబ్లీ స్థాయిలోనో, పార్లమెంటు స్థాయిలోనో తీర్మానం పాసు చేసేటప్పుడు మనం దానికి చెప్పవలసినది పార్లమెంటరీ లాంగ్వేజిలో చెప్పడంలోనే అందులో ఉంది గాని మాటకు మాట దెబ్బకు దెబ్బ అని చెప్పడం మంచిది కాదనే ఉద్దేశ్యంతోనే యీ అమెండుమెంటును నేను ప్రతిపాదించాను.

శ్రీ బి. రత్న సభావతి:— నేను అన్ పార్లమెంటరీగా చెప్పలేదు.

శ్రీ కె. ప్రభాకర రావు:— వారి గురించి నేను చెప్పలేదు. నేను జనరలుగా మాట్లాడుతున్నాను. దౌత్య సంబంధాలు తెంచుకోవాలనే ఆవేశము రత్న సభుపతికే కాకుండా మాలో చాల మందికి ఉంది. అందులో సందేహం లేదు. కాని మనం ఆ విషయాన్ని ఆదేశించడానికి తాహతు మనకు లేదు. ఇది మనకు సంబంధించి నటువంటి విషయం కాదు. 1962 న సంవత్సరంలో మనం చైనా దేశంతో ప్రత్యేకంగా పోరాటం చేసే రోజులలో మన భారతీయులు వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్న రోజులలో దౌత్య సంబంధాలు తెంచుకోలేదు. డిఫెన్సు ఆఫ్ ఇండియా సెంట్రలు గవర్నమెంటు వారి బాధ్యత. దానికి అవసరమైన చర్యలు తీసుకొనడానికి అవసమైన స్వరూపం తీర్చి దిద్దే బాధ్యత వారికి ఉంది కనుక చేస్తారు. మన మనస్సులో ఉన్న బాధ, ఆదుర్దా చెప్పవలసిన అవసరం ఉంది కాబట్టి తీర్మానం రూపంగా చెప్పుకుంటున్నాము' ప్రత్యేకంగా యిప్పుడు డాక్టరు మూర్తి గారు చెప్పారు. ఇందాక రత్నసభావతి గారు అన్నారు. చైనా దేశంలో 62 నుంచి యీనాటి వరకు మార్పు రాలేదు.

ఇక ముందు వస్తుందని భ్రాంతి యెందుకుండాలని అన్నారు. దానికి డాక్టరు మూర్తిగారు సమాధానం చెప్పారు.

దానికికూడా మనకు యెక్జాంపిలుంది. స్టాలిను క్రింద ఉన్నటువంటి రష్యా మారిపోలేదా? కృశ్చేవు వచ్చాక వారి విధానంలో మార్పురాలేదా? కోయెగ్జిస్టెన్సు, థియరీని వారు ఒప్పుకోలేదా? చైనా దేశంలో యివ్వాళా రేపు కొన్ని మార్పులు రావడానికి సావకాశం లేకపోలేదా? అసే కాకుండా 70 కోట్ల చైనీయులు మావో పార్టీని బలపరుస్తున్నారనే భ్రాంతి ఉండనక్కర లేదు. యెప్పుడూ కూడా రష్యాలోగాని చైనాలోగాని పార్టీ కేడరు వేరు, ప్రజలు వేరు. అంతా పార్టీ వారేనని మావో చెప్పే సిద్ధాంతాలను అనుసరిస్తున్నారనే, చైనీయులందరూ కమ్యూనిస్టులేనని భ్రాంతి పడవలసిన అవసరం లేదు. అందుచేత మనం యిప్పుడున్నటువంటి ప్రభుత్వంతో తగాదా ఉన్నా ప్రజలతో తగాదా తెచ్చుకోవలసిన అవసరం లేదు. అంతే కాదు. చైనా మన నైబరుగా ఉంది, పాకిస్తాను మన నైబరుగా ఉంది. కలకాలం యుద్ధముతో తగాదాలతో మనగలమా? అంటే యేమి చేసినప్పటికీ సహించాలని కాదు. ఉభయులతో తగాదాలు పెట్టుకొని యుద్ధం చేయగలిగిన పరిస్థితులలో లేము. మన స్వశక్తిని పటిష్టం చేసుకుంటూ పొరుగున ఉన్న రాజ్యాలతో వీలయినంత మెళకువతో ప్రవర్తిస్తూ దేశపురోభివృద్ధిని సాధించుకోవలసిన అవసరం ఉంది. కనుక యీ విషయాన్ని సెంట్రల్ గవర్నమెంటు బాధ్యత కనుక దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోవాలా అక్కర లేదా అనే విషయం వారికే వదిలిపెడదాము. మనం అన్ని పార్టీలవారమూ కూడా యీ విషయంలో చైనా వారు చేసిన దురాగతాన్ని ప్రతిఘటిస్తున్నాము. అందరము యీ తీర్మానాన్ని ఒక్కమ్మడిగా బలపరచాలని ప్రార్థిస్తూ నాన్ను. శ్రీ రత్నసభాపతిగారు తమ సవరణను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

Sir, I move :—

Substitute the following for the last sentence of the resolution :—

" This House denounces the attitude of the Government of the People's Republic of China for perpetrating outrage on the Indian diplomatic Mission in Peking which is tantamount to a flagrant violation of International Law and practice and even of civilised code of conduct."

Mr. Speaker :—Amendment moved.

శ్రీ జి. సత్యనారాయణ :—అధ్యక్షా, చీనా హిందీ భాయి, భాయి అనుకుంటూ భారత దేశాన్ని కబళించదలచిన చైనా అవమానకరంగా పనులు చేస్తుందంటే ఆశ్చర్యంలేదు. ఈరోజు శ్రీ రఘునాథ్, విజయ్ గార్లకు జరిగిన అవమానం ప్రతి భారతీయునకు జరిగిన అవమానం అని భావించాలి. అక్కడ 60 కుటుంబాల తలలను పంచునట్లు చేసుడం మన తలలను వంచునట్లు చేయుటగా

భావించాలి. ప్రత్యేకమైన విశేషమేమిటంటే భారతీయులను అవమానపరచి అదే సమయంలో హైడ్రోజను బాంబు పేల్చింది. అందులో ఉద్దేశ్యము యేమిటి? భారతదేశాన్ని భయపెట్టడానికా అని అనుమానం కలుగుతున్నది. కనుక మనం యీ రోజు యెంతో జాగ్రత్తగా ఆలోచించుకోవలసి ఉన్నది. అవమానం యేదైతే వచ్చిందో భారత ప్రభుత్వం యెంతో జాగ్రత్తగా ఆలోచించుకొని బౌండరీను చాలా జాగ్రత్తగా ఉంచి ప్రత్యేకంగా డిఫెన్సు విషయంలో యెంతో శ్రద్ధగా చూసుకోవాలి. హైడ్రోజను బాంబు చేసుకొనే రీత్యా కెస్టు చేయవలసిన అవసరముందని గుర్తించవలసిన అవసరముంది. భారతదేశం డిఫెన్సు రీత్యా తప్పకుండా యివన్నీ ఆలోచించుకోవలసిన విషయాలు. ఇక్కడ ప్రవేశపెట్టబడిన రిజల్యూషను పూర్తిగా సమర్థించాలి. డిఫెన్సు జాగ్రత్తగా చూడవలసిన అవరముందని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, స్కోప్ ఆఫ్ ది రిజల్యూషనుగాని శాసన సభ స్కోపుగాని యీ సమస్య మీద చాలా తక్కువగానే ఉంది. కాని ఒక్కటి ఉంది. భారతదేశంలో యే భారతీయుడుగాని చైనాలో భారత రాయబారులకు జరిగిన అవమానం చూస్తూ సహించలేడనేది యదార్థం. వళ్లు ఉడికి పోతున్నది. రక్తం కరిగి పోతున్నది. మనం యేవిధముగా జవాబు చెప్పగలమనేది చాలా డెలికేటు పొజిషను. ఇందాక ప్రభాకరరావుగారు చెప్పారు. అట్లా చెప్పడానికి లేదు. ఇప్పుడున్నటువంటి పొజిషను రెండు మూడు డెలికేటు పొజిషన్సులో ఉన్నాము. ఒకటి దీనితోటి మొత్తం భారతదేశానికి చైనా యుద్ధం తెచ్చుకుంటామా? అది రేపటి సంగతి అయితే అక్కడ యెంబసీలో ఉన్నటువంటి 60 మంది ఉన్నారు. వారి స్థితిగురించి యెంతయితే కోపం ఉన్నదో ఆ కోపం ఉన్న ప్రతినిధులము యేమువుతారనే బాధగా ఉన్నది. వారు బయటకు యెట్లా వస్తారని చూసుకోవలసిన పని కూడా ఉన్నది. అంతర్జాతీయ, జాతీయ సమస్యల విషయం చర్చ చేసే సమయం కాదు. ఒకటే సమస్య. ఒక దేశం మరొక దేశానికి దౌత్య వర్గంలో ఎన్నప్పుడు యిష్టం లేనప్పుడు వెళ్లకొట్టడం, యిష్టం ఉంటే ఉంచుకోవడం, అంతకంటే అతీతంగా ఉంటే ప్రపంచంలో దౌత్య వర్గాలకు పరిణామం పోతుంది. తప్పుచేశారని వెళ్లిపొండని చెబితో సరిపోతుంది. జైలులో పెట్టినా అన్యాయం కాదు. (శ్రీ) రఘునాథ్ చెప్పినది యదార్థమనుకో, తప్పదు. 7 గంటలసేపు ఒక చోట నిలువబెట్టడం, మెంటలు టార్చరు సహించరాని బాధకలుగుతుంది మనం యివ్వాళ కేంద్ర ప్రభుత్వానికి సంబంధాలు తెంపుకోవడమా లేదా అనే వాటి గురించి చెప్పవద్దు. (శ్రీ) చాగ్లాగారు చెప్పారు. 14-15 తారీఖులలో జరిగిన సంఘటనలకు వెంటా తక్కువ కాకుండా జవాబు చెప్పుకోవలసిన అవసరం ఉంది. దానితో యేకీభవిస్తున్నాను, పూర్తిగా. సమయం వచ్చినప్పుడు తగ్గట్లుగా చెప్పవలసిన అవసరముంది. అయితే యివ్వాళ యిండిగ్నేషను యెక్స్‌ప్రెసు చేయకుండా ఉండడం న్యాయం కాదు. చైనా పెద్దలు మానవులుగా ఒకరినొకరు ట్రీటు చేసుకోవలసిన అగత్యాన్ని గుర్తించాలి.

అలా చేస్తే హృదయాలు బాగా ఉంటాయి. ఉన్న రాజకీయాలు మెట్లానూ ఉండనే ఉన్నాయి. పొలిటికలు రిలేషన్స్ ట్రైయిను అయినప్పటికి నీ హ్యూమను రిలేషన్సు కాస్త బాగా ఉండాలని కోరుతూ విరమిస్తున్నాను.

ఒక గౌరవ సభ్యుడు :— అధ్యక్షా, చైనా వారు చేసిన పైశాచిక కృత్యాలను గురించి ప్రత్యేకించి చెప్పవలసిన అవసరము లేదు. 1962 లో మన భూభాగాన్ని కబళించినా, మనపై ఎలాంటి అత్యాచారాలు చేసినా సన్నిహిత సంబంధాలు కలిగి వుండాలి. రాయబార సంబంధాలు కలిగి వుండాలి అనడము విశాల దృక్పథముతో ఆలోచించి చెప్పినది కాదు. ఇంత వరకూ దాని ఫలితమ్ మన వారి మెడలో చెప్పుల హారాలు. అందువల్ల 'దుష్టో దూర వర్జయేత్' అన్నారు. దుష్ట సహవాసాన్ని విడనాడాలని, దౌత్య సంబంధాలను తెగత్రెంపులు చేసుకోవాలని చెబుతూ రక్షసభాపతిగారు పెట్టిన సవరణను బలపరుస్తున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :— అధ్యక్షా, ఈ సమస్య కేంద్ర ప్రభుత్వము తీసుకొన్న సమస్య. దాని మీద పార్లమెంటులో చేసిన తీర్మానాన్ని మనందరము బలపరిచాము. ఏకగ్రీవమైన వాక్కును ప్రకటించడము. అత్యంతావసరమైన విషయముగా నేను భావిస్తున్నాను. అయితే ఇది కొంత చర్చకు వచ్చిన మీదట ఈ సమావేశములో తమరు దయతో మాకందరకు అవకాశము యిచ్చిన మీదట ఈ సమస్యను చర్చించేటప్పుడు కొంత dullness పోయింది. అంతర్జాతీయముగా వున్న పరిస్థితులలో చైనా ఏ పాత్ర వహిస్తున్నదో దానినుంచి ఈ సమస్య ఉద్భవించినదిగా భావించాలి. అక్కడ అగౌరవము పొంది కష్టాలకు గురిఅయిన భారత పౌరుడు వట్టి భారత పౌరుడు మాత్రమే కాదు. భారతప్రభుత్వ ప్రతినిధులు కనుక చైనా యొక్క విధానము అంతర్జాతీయ రంగంలో అవలంబిస్తున్న విధానములో అది చిన్నముగా శాసన సభ్యునిగా ఒక రాజకీయ దృక్పథము కల్గిన ప్రజా కార్యకర్తగా గమనించవలసి వలసివుంటుంది. కాని వేరే విధముగా భావించడానికి వీలులేదు. ఈ సందర్భములో చైనా విధానము ఎట్లా వుంది. కమ్యూనిస్టు ఉద్యమములో చైనా ఒక విధమైన అతివాద ధోరణి అవలంబిస్తూ తద్వారా చానికి ప్రత్యేకమైన ప్రాముఖ్యాన్ని సంపాదించాలనే తాపత్రయము మూలముగా పొరుగు దేశాలకు కష్టాలు తీసుకుని వచ్చే పరిస్థితి ఏర్పడినది. మన దేశముపైన చైనా దేశము మొట్టమొదట ఆలోచనా రహితముగా దండయాత్ర చేయడము తరువాత అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమములో చీలికలు తీసుకుని రావడము ఇది అంతా ఈనాడు వున్న కష్టమైన సమస్య. ఈ సమస్యను గమనించేటప్పుడు మన దేశములో గూఢచారులున్నారని మన దేశములో వున్న రాజకీయమైన కక్షలు తీర్చుకోడానికి ఉపయోగించవలసిన సమస్య కాదు. ప్రపంచములో శాంతియా, యుద్ధమా దీనిపైన ఆధారపడివుంది. అదృష్టవశాత్తు మన భారతప్రజలు ఎంతో త్యాగము చేసి అటువంటి యుద్ధాన్ని ప్రపంచయుద్ధముగా రాకుండా కాపాడే అవకాశము కల్గినందుకు మనము గర్విం

చాలి. ఈ సమస్యలో చైనా ఉద్దేశ్యము ఏమిటి? ఇది ప్రపంచ యుద్ధము క్రింద ఎట్లా పరిణమిస్తుంది నేది. ప్రపంచ యుద్ధము వస్తుంది కనుక పొరుగు దేశము అయిన ఇండియాపైన యుద్ధము తప్పదనో, ఇండియాకు పాకిస్తానుకు యుద్ధము వస్తుందనో లేకపోతే ఇండియాయే యుద్ధము ప్రేరేపించినది అనే ధోరణి అవలంబిస్తున్నదా చెప్పడానికి వీలులేదు. మనము భారత పౌరుల గురించే కాకుండా పశ్చిమాశియాలో 10 వేల అరబ్బులు హతము కావడము గమనించాలి. అంతర్జాతీయ వ్యవహారములో మన ప్రభుత్వ ప్రతినిధులు అగౌరవము పొందారు అంటే యుద్ధానికి తీసుకునిపోవాలని ప్రయత్నించే యుద్ధ కూటమిలో భాగమను అమెరికా, బ్రిటన్, చైనాను ప్రోత్సహించడానికి కారణమవుతున్నదేమో అనే విషయాన్ని శాసన సభ్యునిగా చెప్పక తప్పదు. ఈ సమస్య విషయములో మనము మన కేంద్రప్రభుత్వాన్ని బలపరచాలి. మనము అవలంబించే విధానము నెహ్రూ ప్రతిపాదిక వేసిన విధానానికి కొన్ని ప్రత్యేకతలున్నవి. ఈ సందర్భములో సోషలిస్టు దేశాలు, స్వతంత్రదేశాలు అరబ్బు దేశాలను బలపరచడములో సరియైన విధానమునే అవలంబిస్తున్నవి. ఈ సందర్భములో అగౌరవమును తెచ్చి రెచ్చిపోతామేమో అని, అల్లరిచేస్తామేమో అని, రాజకీయముగా పొరపాట్లు చేస్తామేమో అని అనుకొనేవారికి అవకాశము ఇవ్వకూడదు. అందుచేత తెగతెంపులు చేసుకొందాము రెచ్చిపోదాము అనే అవకాశము ఇవ్వకుండా అంతర్జాతీయ రంగములో మన దేశము యొక్క ప్రతిష్టతను కాపాడడానికి ప్రతి శాసన సభ్యుడు పూనుకోవలసివుంటుంది అని భావిస్తున్నాను. నాకు ఈ అవకాశము యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా ధన్యవాదాలు తెల్పుతూ విరమిస్తున్నాను.

(శ్రీ వి. పాలవెల్లి (చోడవరం)— అధ్యక్షా! ఈనాడు చైనాలో భారత దౌత్యవర్గానికి జరిగిన అవమానానికి యావత్తు భారతజాతి ఎంత ఆందోళనను, ఎంత బాధను వ్యక్తీకరించవలసివున్నదో అందరకు తెలుసు. అయితే మనము కేవలము చైనావారినో మరి ఒక్కరినో దూషించడము సముచితముగా లేదని నేను భావిస్తున్నాను. పరదూషణం పంగల పాలిట బ్రహ్మాస్త్రం అని ఒక మహాకవి చెప్పివున్నాడు. గత దశాబ్దము నుంచి మన భారత ప్రభుత్వము చైనా పట్ల అవలంబిస్తున్న సుహృద్భావపూరితమైన, కరుకుతనము లేని వాతావరణము ఈనాడు భారతదేశ దౌత్యవర్గముపై దారి తీసినదని స్పష్టముగా చెప్పదలచుకొన్నాను. మనము అనుసరించే విధానములో గట్టి మోపులు వుండని మనవి చేస్తున్నాను. చైనావారు 40వేల చ॥మై॥ మన భూభాగాన్ని ఆక్రమిస్తే వారికి ఐక్యరాజ్యసమితిలో స్థానము వుండాలని మనము ఘోష పెడుతూవుంటే మనలను చైనావారు ఏ విధంగా అర్థము చేసుకొంటారు అని అడుగుతున్నాను. పంచశీల అని మనతో మంచి మాటలు ఆడుతూ మనపైన ఒక్కుమ్మడిగా దాడి చేశారే ఆటువంటివారితో మనము ఏ రకముగా మసలాలో ఆ రకముగా మసల లేదు కాబట్టి ఈ రోజున మనకు ఈ అవమానం జరిగింది అని ప్రతిఒక్కరు గుర్తించాలని అభిప్రాయపడుతున్నాను. ఒక దశాబ్దముక్రిందట సత్యనారాయణసిన్హా

గారు అనుకొంటాను on the front of Himalayas అని ఒక పుస్తకము వ్రాసి వున్నారు. చైనావారు ఏ రకమైన అభిప్రాయముతో భారతదేశముతో తిరుగాడుతున్నారో, మసలుతున్నారో స్పష్టముగా ఆ పుస్తకములో చెప్పి వున్నారు. దానిలో ఇంకా ఏమి చెప్పారంటే ఈరోజున ఈ పోలీసు ఆఫీసరు పోలీసు ఆఫీసరు కాదు ఈ పోలీసు జవాను పోలీసు జవాను కాదు వీరంతా చైనా శాత్రువులకు వారు అనే అభిప్రాయమును స్పష్టముగా వేరొక్కసిపున్నారు. ఏదో రహస్యముగా గత పదిహేడు సంవత్సరముల నుంచి మనలో ప్రవేశించి వ్యవహారము చేస్తున్నప్పటికి ఏరోజున జాతిగా పేరు పొందిన మనము చర్య ఏమీ తీసుకొనలేదు. అదే ప్రధాన కారణముగా కన్పిస్తున్నది. ఏ రకమైన దృక్పథము వారిపట్ల వుండాలి భారత జాతి, భారత సంస్కృతి అని పెద్ద ప్రయోగాలు చేసుకొంటున్నాము. అయితే రామాయణములో రాముడు ఒక నీతి చెప్పివున్నాడు. ఎదటివాడు సాధువైన యెడల అతనికంటె వందరెట్లు సాధువుము మేము— ఎదటివాడు అసాధువైన యెడల అతనికంటె 100 రెట్లు అసాధువులము మేము అన్నాడు. ఆ రకమైన నీతిని నేర్చుకోవాలి. ఈనాడు చైనావారికి ఏ రకమైన చర్య ఇవ్వాలో మన రాజకీయ చాతుర్యము మనకు స్పష్టముగా చెబుతోంది ఈ విషయాలు మన గ్రంథాలలో వున్నవి కాబట్టి సరియైన దృక్పథము మన ప్రభుత్వము తీసుకోవాలని ఆ రకముగా తీర్మానములో పేరొక్కనవలసిన అవసరము వున్నదని భావిస్తున్నాను. ఇది కేవలము కేంద్రప్రభుత్వ విషయము అయినప్పటికి మనము కేంద్రప్రభుత్వానికి సూచన చేయవలసిన అవసరము వుంది. మన దృక్పథము మార్చుకోవాలని అడగడములో తప్పు ఏమీలేదని భావిస్తున్నాను

ఒక గౌరవ సభ్యుడు:— అధ్యక్షా! చైనావారు మన భారతీయులపై చేసిన అన్యాయాలను గురించి పలుసార్లుగా వివరించారు. అయితే దెబ్బ తగిలిన తరువాత దెబ్బకు దెబ్బ తీసుకోవాలి అని ప్రతి భారతీయునికి తోపల భావము వుంటుంది. దెబ్బ తీయాలి అంటే నా మనస్సు ఒప్పుకొనడము లేదు ఈనాడు భారతదేశములో చాలమంది చైనీయులు వ్యాపారస్థాయిలో, హోటల్సు పెట్టుకొనివున్నారు. వారందరికి passports ఇచ్చి చైనా పంపిస్తే గాని నా ఆత్మకు శాంతి వుండదు. ఇదే మన భారతీయులకు చేసిన అన్యాయాలకు సరియైన జవాబుగా వుంటుందని మనవి చేస్తున్నాను. భారత దేశంలో పుట్టి భారతాంబ రక్తం పంచుకొని— వారికి గుత్తదారులుగా ఉన్నారంటే నాకు చాలా బాధగా ఉంటు ది. అటువంటివారిపైన ప్రభుత్వం కన్నువేసి ఉంచాలని కోరుతూ యీ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— రత్నసభాపతిగారూ. మీరు సవరణ ఉపసంహరించుకొంటే మంచిదని నా అభిప్రాయము. ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుంది.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా! చాలా సవ్యంగా ఉంటుంది. తమ సలహా ప్రకారం వారు సవరణ విత్‌డ్రా చేయటం మంచిదని మేము కూడా

అభిప్రాయపడుతున్నాము, ఈ ఫీలింగ్స్ సెంట్రల్ గవర్నమెంట్‌కు కమ్యూనికేట్ చేసే పరిస్థితి కల్పించాలి. సంబంధాలు తెంచుకోవటమన్న యీ ఫీలింగ్ యీ హౌస్‌లో ఎక్కువగా వ్యక్తం అయినది ఒక కమ్యూనికేషన్‌గా సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— జరిగిన చర్చలవల్ల బాగా విదితం అవుతున్నదిగదా.

శ్రీ బి. రత్నసభాపతి :— ఆ అమెండ్‌మెంట్ చదవండి.

మిస్టర్ స్పీకర్ :— చదువుతాను. నాగిరెడ్డిగారూ. మాట్లాడతారా?

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా! నేను యీ తీర్మానం ప్రవేశపెట్టినపుడే అనుకొన్నాను— యీ తీర్మానం మీద చర్చ కాకుండా— ఇది అంతర్జాతీయ చర్చగా మారుతుంది అని. తుమించండి. ఆ కారణంచేతనే ఆరంభంలోనే— ముఖ్యమైన పార్టీ నాయకులందరు ఒక చోట సమావేశమై తీర్మానం రూపొందించుకొంటే అపుడు తప్పనిసరిగా, ఆ తీర్మానాన్ని సమర్థిస్తూ, ఇతరత్రా విషయాలకు సంబంధం లేకుండా మాట్లాడేవారము. కాని యీనాడు యీ తీర్మానం గురించి మాట్లాడిన వారిలో — ఒక సీరియస్ ఇన్‌సిడెంట్ జరిగింది; దానికి సంబంధించి భారతదేశంలో కోపం, ఉద్రేకం కొంత పెరిగింది— దాన్ని అవకాశంగా తీసుకొని యీనాడు భారతదేశం యొక్క రాజకీయాలను మార్చటానికిగాను చేస్తున్నటువంటి ప్రయత్నాలు అయితేనేమి, భారతదేశంలో కొన్ని పార్టీలమీద అదేపనిగా దాడి చేయటానికి చేస్తున్నటువంటి ప్రయత్నాలు అయితేనేమి, అవి భారతదేశానికి సముచితంకాదు; ఆ ప్రయత్నాలు చేస్తున్నవారికి మంచిదికాదు అని కూడ నేను చెప్పదలచుకొన్నాను యీ సందర్భంలో. దురదృష్టవశాత్తు 1959 నుండి భారత దేశానికి, చైనా దేశానికి వచ్చినటువంటి సరిహద్దు తగాదాలు యీనాటికీ తీరలేదు. ఈ సరిహద్దు తగాదా తీరటానికి మార్గాన్వేషణ, అధికారంలో ఉన్న పక్షమేకాదు, ఇతరులు కూడ ఎన్నో సలహాలు సూచనలు చేస్తూ ఉన్నారు. అది ఏనాటికి సాధ్యం అవుతుందో ఇప్పుడు మనం ఎవరము చెప్పలేము. అట్లాంటి సలహాలు, సూచనలు చేసిన వారిలో రకరకాల మనుష్యులు ఉన్నారు కె. పి. ఎస్. మీనన్‌లాంటి వాళ్ళు ఉన్నారు. జయప్రకాశ్ నారాయణ్, సుందరలాల్, సప్రూ లాంటి వారు ఉన్నారు. మాలాంటివారము ఉన్నాము. అంగీకరించవచ్చును; అంగీకరించక పోవచ్చును. కాని ఒక విషయం మాత్రం మన దృష్టిలో ఉంచుకోవాలని నేను సదస్యులను కోరుతున్నాను. భారతదేశానికి చైనాదేశానికి మధ్య దురదృష్టవశాత్తు యీ తగాదా యీ విధంగా పెరిగినట్లయితే — నా అభిప్రాయంలో ఆసియా ఖండానికే ముక్తిలేదు. మనం దీనిని చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. చాలా సులభమే— దేశభక్తుడుగాను, జాతీయవాదిగాను గట్టిగా మాట్లాడి — పది మాటలతో ఇంతకన్నా దేశభక్తుడు లేడు అనిపించుకోవటం సులభమే. నాకు బాగా జ్ఞాపకమే. అనంతపురంలో 1962 లో నేను మాట్లాడితే — ఒకనాడు

పూలమాలలతో సత్కరించిన అనంతపురం ప్రజలు నన్ను రాళ్లతో సత్కరించిన సంగతి— నాకు ఇప్పటికీ జ్ఞాపకం. జాతీయతగురించిగాని మరొకటిగురించిగాని మాట్లాడటం చాలా సులభం. నేను అందరిమాదిరి మాట్లాడి ఉంటే, చాయల సీమలో అనంతపురంలోనే ఆనాడు బహుశా నాకు అందరికన్నా ఎక్కువ పూల మాలలే పడి ఉండేవి. కాని ఒక రాజకీయవేత్త బాధ్యతతో ఆలోచించవలసి ఉంటుంది. దానిని మనం చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఆచరణలో పెట్టాలి. చైనాతో రాజకీయ సంబంధాలు వదలుకోమనో, ఇంకొకటో చెప్పటం సులభమే. నేను చూస్తూ వచ్చాను. ఆశ్చర్యకరమైన కొన్ని విషయాలు ఉన్నవి. హిట్లర్ ప్రపంచంమీద దాడి చేసినపుడు పోలెండ్‌తో రాజకీయ సంబంధాలు అట్లాగే ఉన్నవి. దాడిచేసిన తర్వాత పోయాయి. అంతకు ముందు తెలియదా? తెలుసు. కాబట్టి ఇది ఏదో జాతీయతను ప్రదర్శించటానికిగాను తక్షణమే రాజకీయ సంబంధాలను మానుకోమ్మని చెప్పి, దాని మీద ప్రజలను ఉద్రేక పర్చటం అంటే, దానివల్ల అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ఎంత కష్టం అవుతుందో, అట్లాంటి ఉద్రేకంవల్ల సక్రమమైన రాజకీయ నిర్ణయాలకు ఎంత కష్టం అవుతుందో అనేటటువంటి విషయాన్ని కె. పి. ఎస్. మీనన్ తన పుస్తకంలో జాగ్రత్తగానే వ్రాసిపెట్టాగు. ఒకసారి అట్లాంటి ఉద్రేకాలను పెంచటం, దాని ద్వారా జరిగే సంఘటనలవల్ల మరొక సంఘటనలు జరగటం — ఇలాంటివి మనం ఏనాటికీ చేయరాదు అని నా నమ్మకము. కనుక యీ అవకాశాన్ని తీసుకొన్నటువంటి మిత్రులందరికి మా మీద వేసినటువంటి అభాండాలకు కమ్యూనిస్టు పార్టీ ఏనాడు వెనుకంజ వేయదు; ఏనాడు అయినా భారతదేశం యొక్క స్థిరత్వాన్ని నిలుపుకోటానికి భారతదేశంయొక్క స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోటానికి అవసరమైనటువంటి త్యాగం చేయవలసి వచ్చినపుడు —నాకు సందేహం లేదు— అందరికన్నా మిన్నగా కమ్యూనిస్టుపార్టీ దేశభద్రతను కాపాడుతుందని నేను హామీ ఇవ్వగలను; ఆ త్యాగం చేయగలగడానికి కమ్యూనిస్టుపార్టీకే సాధ్యమని కూడ నేను చెప్పగలను.

Mr. Speaker :— Anyway, that is not his present attitude.

Sri T. Nagi Reddy:— Even now, I can say it. But my present attitude is not to provoke people and bring them out and create difficulties and troubles.

ఆ కారణంచేత నేను యీనాడు ప్రభుత్వాన్ని రాజకీయ సంబంధాలు తెంచుకోమని చెప్పటంలోగాని లేకపోతే, ఏదో ఇక్కడ చైనావారు ఉన్నారు, వాళ్ళమీద కన్నుపెట్టి జాగ్రత్తగా కనిపెట్టి ఉండమని చెప్పినవారితోగాని నేను ఏకీభవించటానికి వీలులేదు. అలాంటి ప్రదర్శన మంచిదికాదని నేను చెప్పదలచుకొన్నాను.

Sri V. B. Raju :— I am objecting, Sir.

Mr. Speaker :— Are you supporting the resolution, or not?

Sri T. Nagi Reddy :— This resolution has not been consulted by anybody. I prefer to be neutral.

Mr. Speaker:–He has made his position very clear. Why go about asking him? Sri Ratnasabapathi's amendment reads like this: "This House also deplorest he continuing attitude of the Government of India in not reacting in a manner befitting our national honour to the oft-repeated insults and humiliation flung at us by the Chinese and calls upon the Government of India to immediately sever all connections with Peking.

శ్రీ బి. రత్నసభాపతి :— ఈ అమెండ్ మెంట్ చాలా సింపుల్ గా ఉంటుంది అన్న ఉద్దేశ్యంతో దీనిని పెట్టాను. దీనిపైన పెద్ద వర్ణన అవసరంలేదు. ఎవరిదగ్గరగాని నా జాతీయత గురించిగాని, నా దేశాభిమానం గురించిగాని సర్టిఫికేట్ కోరి నేను ఇట్లాంటిది తేలేదు. అలాంటిది నేమీ లేదు. ప్రతివారికి వాళ్ళవాళ్ళకు కావలసిన భావాలు ఉన్నాయి. పార్టీలకు ఉన్నాయి, వ్యక్తులకు ఉన్నాయి. ఆ భావాలు వ్యక్తం చేసుకోటానికి మాకు సంపూర్ణ అధికారం, హక్కు ఉన్నది. కాని అంతమాత్రాన ఒక విధమైనటువంటి పరిస్థితిగా మాట్లాడటం, అపనిందలు వేయటం అన్నది చాలా శోచనీయం. చరిత్ర గల నాయకులకు అది సబబుకాదని నేను మనవి చేస్తున్నాను. దానిపైన ప్రతివారికి అభిప్రాయాలు ఉన్నాయి. వాళ్ళ భావాలను సమర్థించుకోటానికి ఎంతో ఉత్సాహంగా, ఉద్రేకంగా ఉంటారో ప్రతివారికి అదే ఉంటుందని నేను వారికి మనవి చేస్తున్నాను. ఇప్పుడు నేను చేసినదాంట్లో— నేను స్వతంత్రంగా స్వయంగా చేసిందికాదని చెప్పాను. దేశంలో అన్యాధికులు చాలా మంది అట్లాంటి భావాలతోనే ఉన్నారు. పెద్ద పెద్ద నాయకులు ఉన్నారు. ఇది నామని రెప్యూష్ చేయండి. నాకు చరిత్రలేదు. నేను రాజకీయాలతో ఏదో వంటాలు పడుతున్నాను అనుకోండి. కాని రాజగోపాలచారి, జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ శ్యామ మనోహర్ లోహియాలాంటి వ్యక్తిల్ కూడ ఇట్లాంటి వారికి ఇటువంటి సలహాలు ఇచ్చారు. వారి చరిత్రను, వాళ్ల శీలతను కూడా సందేహించి శంకిస్తే ఇక ఈ దేశములో ఎవరికి శీలత ఉన్నది, ఎవరికి జాతీయత ఉన్నది అని అడుగుతున్నాను కాని జాతీయత, అభిమానము అనేవి ఒకరి గుత్త సొత్తు కాదు. కాకపోతే ఈదేశ సంరక్షణ ప్రతివారికి కావలసిన అవసరం ఉన్నది దాని దృష్ట్యా 1958 సంవత్సరం నుంచి రోజు పరపు జరిగినటువంటి పరిణామాలు, సంఘటనలు దృష్టిలో పెట్టుకొని, ఇప్పుడు ఇంకా అవసరమా అనేటటువంటి అభిప్రాయము వెలిబుచ్చడానికి ఈ సవరణలు నేను పెట్టినాను, గాని అంతకంటె మినహాలేదు. సభ్యులు కూడా చాలామంది నా అభిప్రాయంతో ఏకీభవిస్తున్నట్లు చెప్పారు, తమరు కూడా చెప్పారు. నేను చాలా సంతోషించాను. లచ్చన్నగారు కూడా చెప్పినారు. మీరందరు ఈ అభిప్రాయంతో ఉన్నారు. కాని ఈ సవరణను press చేసి మీ సంబంధాలు, Government of India యొక్క సంబంధాలు గాని, Government of India యొక్క పరిస్థితిని క్లిష్టతరం చేయాలని, ఇరుకిలో పెట్టాలని నాయొక్క అభిప్రాయం కాదు. కాని ఈరోజు దేశంలో

ఏలాంటి భావాలు ఉన్నాయి; ఏమనుకొంటున్నారు సామాన్య ప్రజలు. నేను చరిత్ర ఉన్న నాయకులు కాదు, వాళ్లు ఎట్లైనా చెప్పుకోవచ్చు. నేనుసామాన్య మనిషిని, నా భావం వెలిబుచ్చడానికి చెప్పినాను గనుక నాకు హక్కు, అధికారము ఉన్నది గనుక సభలో చాలా మంది నాతో ఏకీభవిస్తున్నారు గనుక నా amendment ను నేను press చేయడంలేదు.

Mr. Speaker:— With the leave of the House the amendment has been withdrawn.

Now I will put to vote the amendment given notice of by Sri Prabhakara Rao :

The question is :

Substitute the following for the last sentence of the Resolution.

"This House denounces the attitude of the Government of the People's Republic of China for perpetrating outrage on the Indian Diplomatic Mission in Peking which is iantamount to a flagrant violation of International Law and Practicc and even of civilised code of conduct."

I hope there is no dissenting voice about this. The amendmen was adopted.

Mr. Speaker :—Now I will put the resolution as amended.

The question is : "This House expresses its sense of shock and its deep resentment at the tnhuman treatment meted out to the Indian Diplomats Sri K. Raghunath, Sri Vijay and the savage siege of the Indian Embassy in Peking by the Chinese Red Guards. This House denounces the attitude of the Government of the People's Republic of China for perpetrating outrage on the Indian Diplomatic Mission in Peking which is tantamount to a flagrant violation of International Law and Practice and even of civilised code of conduct."

The motion was adopted.

Mr. Speaker :-The House is adjourned to 8.30 a. m. day after tomorrow morning.

The House then adjourned till Half past Eight of the clock on Thursday, the 22nd June, 1967.